
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
విజయనగరం
16
సోమవారం 1 జనవరి 2018





ఆదివారం గరిష్ఠ ఉష్ణోగ్రత 29.0 । కనిష్ఠం 19.0


రోదిస్తున్న కుటుంబ సభ్యులు

రోడ్డు ప్రమాదంలో యువకుల మృతి

» గుర్లలో ఘటన

3లో

పార్కుకు పర్యాటక కళ!

» తరలివస్తున్న ప్రకృతి ప్రేమికులు

16లో


హెచ్చరిస్తున్న ఎమ్మెల్యే నాయుడు, సమాధానం చెబుతున్న పీఆర్ ఈఈ

గరం.. గరం

» పంచాయతీ రాజ్ పనితీరుపై సభ్యుల ధ్వజం

» పార్వతీపురం పీఆర్ ఈఈపై ఎమ్మెల్యే కేపీ నాయుడు ఆగ్రహం

» వాడీవేడిగా జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం

10లో



పారదర్శక పాలనే లక్ష్యం

» కలెక్టరు వివేక్‌యాదవ్

14లో



నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం

» ఎస్పీ పాలరాజు

14లో





వార్తలు



కొఠియా గ్రూప్ గ్రామాల్లో ప్రత్యేక బృందం పరిశీలన

సాలూరు రూరల్ కొఠియా గ్రూప్ గ్రామాల్లో సాలూరు తహసీల్దార్ నియమించిన ప్రత్యేక బృందం ఆదివారం పరిశీలించింది. ఈ గ్రామాల్లో రేషన్‌కార్డులు, ఓటరు కార్డులు అందించేందుకు అర్హులను గుర్తించేందుకు అధికారులను నియమించారు. గంజాయిభద్ర వీఆర్వో కృష్ణమూర్తి, పట్టుచెన్నారు, పగులుచెన్నారు వీఆర్వో తిరుపతిరావు, సారిక వీఆర్వో శ్రీనివాసరావు, గంజాయిభద్ర పంచాయతీ కార్యదర్శి పి.జగన్నాథం, వీఆర్‌ఏలు జగన్నాథం, మల్లేశ్వరరావులతో కూడిన ప్రత్యేక బృందం ఏర్పాటు చేశారు. ఈ బృందం కొఠియా గ్రామాల్లో పర్యటించి జాబితాను రూపొందించి సాలూరు తహసీల్దార్ జనార్దనరావుకు అందించనున్నారు. ఆయన ఆ జాబితాను ఆర్డీవో, జిల్లా కలెక్టర్లుకు నివేదించనున్నారు.

అపూర్వ కలయిక



● **41ఏళ్ల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు**

సాలూరు: పట్టణంలోని ప్రభుత్వం జూనియర్ కళాశాలలో 1973-76ల మధ్య టెన్త్, ఇంటర్ చదివిన విద్యార్థులు ఆదివారం స్థానిక సీతారామ ధర్మశాలలో కలిశారు. 41 ఏళ్ల తర్వాత కలిసిన స్నేహితులు ఒకరినొకరు అప్యాయంగా పలకరించుకుని, కష్టసుఖాలను నెమరువేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను సత్కరించారు. పూర్వ విద్యార్థులలో చాలామంది ఉద్యోగాలు చేసి రిటైర్ కాగా మరి కొంత మంది ఉద్యోగ విరమణకు చేరువలో ఉన్నారు. జర్జాపు సూరిబాబు ఆధ్వర్యంలో పూర్వ విద్యార్థులంతా సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు నిధుల సమీకరణ చేపట్టారు.

నేను గిరిజనుడినే..

● **ఆదేశపత్రాలు చూపిన భంజదేవ్**



సాలూరు: సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆర్డీవో, డిస్ట్రిక్ లెవెల్ స్క్రూట్నింగ్ కమిటీ ఇచ్చిన ఇచ్చిన కులధ్రువీకరణ పత్రాన్ని గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కూడా సమర్ధిస్తూ లేఖ ఇచ్చారని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆర్‌పి భంజ్‌దేవ్ అన్నారు. తనకు జారీ చేసిన కులధ్రువీకరణ పత్రం తప్పుడు పద్ధతిలో జారీ అయిందని డీఎల్‌ఎస్‌సీ సభ్యులపై చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రిన్సిపల్ సెక్రటరీకి రిపబ్లికన్ పార్టీ నాయకుడు గొంప ప్రకాశరావు ఫిర్యాదు చేశారని చెప్పారు. ఈ మేరకు విచారణ జరిపిన ఆయన కుల ధ్రువీకరణ పత్రం జారీలో ఎటువంటి లోపాలు లేవని నిర్ధారిస్తూ ఫిర్యాదు దారునికి సమా .దానం పంపించారన్నారు.



పూచే వేళ.. కాపాడుకుందామిలా..

- వ్యవసాయాధికారుల సూచనలతో పురుగు, తెగుళ్లకు రక్షణ
- ముందస్తు యాజమాన్య పద్ధతులు చేపట్టకపోతే పంటకు నష్టమే



దత్తిరాజేరు

మామిడి తోటలో జూలై నుంచి అక్టోబర్ నెల వరకు పాటించిన సమగ్ర పద్ధతులను అనుసరించే ముదిరిన రెమ్మల్లో పూమొగ్గ ఏర్పడుతుంది. ఇది నవంబరు డిసెంబర్ మాసాల్లో కనబడుతుంది. జిల్లాలో ఆయా రకాల వాతావరణాన్ని బట్టి డిసెంబరు నెలాఖరు నుంచి జనవరిలో పూ మొగ్గలు వస్తాయి. వీటిని ఉత్తేజపరిచి త్వరగా పూత తెప్పించేందుకు డిసెంబర్ నెలలో పొటాషియం నైట్రేట్ (మాల్టి కె 13-0-45) 10 గ్రాములు, బోరాన్ రెండు గ్రాములు కలిపి ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలి. ఆడపూల శాతం పెంచడానికి ఫలదీకరణం బాగా జరగడానికి బోరాన్ బాగా దోహదపడుతుంది.

పురుగులు తెగుళ్ళు వాటి నివారణ

● **గూడు పురుగు:**

ఈ పురుగు సాధారణంగా పూత గుత్తులను గూడుగా చేసి నష్టపరుస్తాయి. ఈ పురుగు ఆశించిన పూల గుత్తులలో పిందెలు ఏర్పడవు. బాగా ఎదిగిన పురుగులు దారాలుగా నేల మీదకు దిగి మట్టిలోకి దిగి మట్టిలో పొదిగి రెక్కలు పురుగులుగా మారతాయి.

● **తేనె మంచు పరుగు:**

తేనె మంచు పురుగు మామిడిని తీవ్రంగా నష్టపరుస్తుంది. దీని ప్రభావంతో 50 శాతం వరకు దిగుబడి నష్టపోయే ప్రమాదం ఉంది. గుబురుగా నీడపడే చోట గాలిలో తేమ శాతం ఎక్కువ గా ఉన్నచోట సంతానోత్పత్తిని అధికం చేస్తుంది. ఈ పురుగు లేత ఆకులు, మొగ్గలు, పూతకాడలు మీద గుడ్లు పెడతాయి. వారం రోజుల్లో గుడ్ల నుంచి పిల్ల పురుగులు వస్తాయి. ఇవి లేత ఆకులు, పూతకాడలు, లేత పిందెలు మీదకు చేరి రసాన్ని పీల్చేస్తాయి. దీంతో ఆకులు, పూత మాడిపోయి పిందె రాలిపోతుంది. ఈ పురుగులు విసర్జించిన తేనె వంటి పదార్థంపై నల్లని మసి రంగు ఏర్పడుతుంది.

● **తామర పురుగు:**

ఈ పురగులు కోడి పేను లాగా చాలా చిన్నగా గోధుమ రంగులో ఉంటాయి. పెద్ద పురుగుల రెక్కలో స్పర్శతో ముదురు రంగులోకి మారుతాయి. ఈ పురుగులు చాలా పంటలు మీద బతుకుతాయి. శీతాకాలంలో వీటి ఉధృతి తక్కువగాను, వేడి వాతావరణం పెరిగే కొద్దీ ఉధృతి పెరుగుతుంది. వేడి వాతావరణంలో గుడ్ల నుంచి పెద్దవయ్యేందుకు 15 రోజులు సమయం పడుతుంది. ఈ పురుగులు కొత్త చిగురు, పిందెలు, పూత కాడల మీద గోకి రసాన్ని పీల్చేస్తా యి. ఫలితంగా ఆకులు కమిలిపోయి, పిందెలపై మంగు ఏర్పడుతుంది.

● **కాయ తొలుచు పురుగు:**

ఈ పురుగులు పిందె దశ నుంచి కాయలను నష్టపరుస్తాయి. పిందెలు, కాయలపై పెట్టిన గుడ్ల నుంచి పిల్ల పురుగులు బయటకువచ్చి కాయలోని జీడిలోని చేరి అక్కడ పెరుగుతాయి. కాయ కొన భాగంలోని రంధ్రం చుట్టూ కుళ్ళిపోయి కాయలు రాలిపోతాయి.

● **బూడిద తెగులు:**

ఈ తెగులు చల్లని రాత్రులు వెచ్చని పగటి వాతావరణం ఉన్నపుడు సోకుతుంది. పూత కాడలు, చిరుపిందెలు, తెల్లని పౌడర్ వంటి బూజు ఏర్పడుతుంది. పూత పిందె కాడలు రాలి పోతాయి. ఈ తెగులు ఎక్కువగా రసాలు, సువర్ణరేఖ, నాటు రకాలపై ఎక్కువగా ఆశిస్తుంది.

● **ఆకుమచ్చ, పూతమాడు, నల్లమచ్చ, తెగులు:**

ఈ తెగుళ్ళు సోకినపుడు ఆకులపై గోధుమరంగు మచ్చలు, లేత రెమ్మలపై పూత కాడలపై నల్లని మచ్చలు కాయలపై నల్లని నొక్కుకుపోయిన మచ్చలు ఏర్పడుతాయి. తెగుళ్ళు ఆశించి పూత మాడిపోతుంది. చిన్నపిందెలు పండుబారి రాలి పోతాయి. ఈ పురుగులు తెగుళ్ళకు నివారణ కొరకు కింది మందులను పిచికారి చేయాలి.

● **పూ మొగ్గ దశ**

అస్టేట్ 1.5 గ్రాములు లేదా క్లోరోపైరిపాస్ 2 మి.లీ, నువాన్ 0.5 మి.లీ, బావిస్టన్ ఒక గ్రాము, మాంకోజెట్ 2.5 గ్రాములు పిచికారి చేస్తే తేనే మంచు పురుగు, తామరపురుగు, ఆకుమచ్చ తెగులును నివారించవచ్చు.

● **పచ్చిపూత దశ :**

ఇమిడాక్లోప్రిడ్ లేదా థయోమిడికామ్స్ 0.5 మి.లీ సువాన్ 0.5 మి.లీ, కాంటాఫ్ 2 మి.లీ చొప్పున పిచికారి చేస్తే తేనె మంచు పురుగు, తామరపురుగు పూత చుట్టు పురుగు, ఆకుమచ్చ, బూడిద తెగుళ్లను నివారించవచ్చును.

● **తెల్లపూతదశ :**

ఈ దశలో ఏ మందులను పిచికారి చేయకూడదు, అవసరమైతే అక్బారా 0.25 మి.లీ, ఆంట్రకాల్ 2.5 గ్రాములు పిచికారి చేస్తే లేతమంచు పురుగు, తామరపురుగు, ఆచుమచ్చ పురుగు నివారించవచ్చు.

● **నల్లపూత , పిందెదశ**

ప్యాన్సోమిడాన్ 2 మి.లీ లేదా ఫిప్రోనిల్ 2 మి.లీ, సాఫ్ 2 గ్రా. తామరపురుగు ఉధృతంగా ఉంటే ట్రేసర్ 0.3 మి.లీ పిచికారి చేస్తే ఆచుమచ్చ పురుగును నివారించవచ్చు.

● **కాయపెరుగుదల దశ**

19:19:19 లేదా 13-0-45 మందులను 10 గ్రాములు పిచికారి చేస్తే పోషక లోపాలు సవరించబడి కాయసైజు పెరుగుతుంది. పురుగు మందులను పిచికారి చేసేటప్పుడు తప్పనిసరిగా శాండేవిట్ లేదా ఇంటిట్రాస్ వంటి గమ్ లేదా స్టిక్కర్స్ అనువాటిని 0.5 మి.లీ ఒక లీటరు నీటికి కలుపుకోవాలి.

● **పోషకాల యాజమాన్యం :**

మామిడి కాయలు అంగుళం సైజు నుంచి భుజాలు ఏర్పడే వరకు చాలా త్వరగా పెరుగుతాయి. ఈ సమయంలో నీటి వసతి గల తోటల్లో చెట్టుకు కిలో యూరియా, కిలో మ్యూరేట్ ఆఫ్ పొటాష్ వేసి నీరు పెట్టాలి. పిందె దశలో జింక్ సల్ఫేట్ 250 గ్రాములు నుంచి కిలో వరకు బోరాక్స్ 100 గ్రాములు నుంచి 200 గ్రాముల వరకు ఒక్కొక్క చెట్టుకు వేయవచ్చు. పై పద్ధతులు సమగ్రంగా పాటించడం వల్ల మామిడిలో దిగుబడితో పాటు నాణ్యతను పెంచి మంచి ఫలసాయాన్ని పొందవచ్చు.

వెంకటరత్నం, ఉద్యానవన శాఖాధికారాణి



మామిడి సస్య రక్షణపై రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారిణి (ఫైల్‌ఫోటో)

● **నీటి యాజమాన్యం**

మామిడి తోటలో కాయ ఎదిగే దశలో సరైన నీటి యాజమాన్యం చేపడితే కాయసైజు పెరిగి నాణ్యత చెడకుండా ఉంటుం ది. పిందెలు ఏర్పడి గచ్చకాయ సైజులు ఉన్నప్పుడు పొదల్లో నీరు పెట్టాలి. భూమి స్వభావం, వాతావరణ పరిస్థితులను బట్టి పొద ల్లో భూమి స్వభావం, వాతావరణం పరిస్థితులను బట్టి పొదల్లో నాలుగు అంగుళాలు లోతులో నేల సదునుండేలా తడులు ఇవ్వాలి. కాయ నాణ్యత పెంచేందుకు కాయకోతకు 20-30 రోజుల ముందు తడులు ఇవ్వకూడదు. దీని వల్ల కాయలు ముదిరి పక్వానికి వస్తాయి.

రామలింగేశ్వరా ఏమిటీ దుస్థితి?

- ధూప, దీప, నైవద్యాలకు నోచుకోని దుస్థితి
- కౌలు చెల్లించని రైతులు
- పస్తుల్లో అర్చకులు
- పట్టించుకోని దేవాదాయశాఖాధికారులు

ఆ దేవుడికి ఆస్తులున్నా.. ఆలనా పాలనా లేదు. కనీసం ధూప దీప నైవేద్యాలకు కూడా ఆ స్వామి నోచుకోవడం లేదు. నిత్య పూజలు చేసే అర్చకుడుదీ అదే పరిస్థితి. ఏడాదికి రెండుసార్లు కల్యాణోత్సవం, రథోత్సవాన్ని దేవాదాయ శాఖాధికారులు మొక్కుబడిగా నిర్వహించి చూతులు దులిపేసుకుంటున్నారు తప్పా మరే ఇతర వైభోగం స్వామివారికి నిర్వహించడం లేదు. ఇది నడుపూరు గ్రామంలోని రామలింగేశ్వరస్వామి ఆలయం దుస్థితి.

గుర్ల

ఇక్కడున్న రామలింగేశ్వరస్వామికి 42.50 ఎకరాలు భూమి ఉంది. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం ఏడాదికి ఎకరానికి మూడు వేల రూపాయలు చొప్పున శిస్తు రావాల్సి ఉంది. అయితే



నడుపూరు శ్రీ రామలింగ్వేరస్వామి ఆలయం

రైతులు కనీసం వంద రూపాయలు కూడా చెల్లించకుండా భూమిని పండించుకుంటున్నారు. దేవాలయానికి సంబంధించిన వ్యవసాయ భూములు నెల్లిమర్ల, బూరాడపేట, పారసాం రైతులతో పాటు గుర్ల మండలం నడుపూరు, పెరికపేట గ్రామాలకు చెందిన రైతులు వ్యవసాయం చేస్తున్నారు. ప్రభుత్వం దేవస్థానానికి కమిటీని నియమించినా అది కనిపించడం లేదు. దీంతో కౌలు అడిగే నాధుడే కరువయ్యారు. ఇక్కడ ఎకరా భూమి విలువ సుమారు పది లక్షలు దాటి ఉంటుంది. ఈ లెక్క ప్రకారం నాలుగు కోట్ల రూపాయల ఆస్తి స్వామివారికి ఉన్నా ధూప, దీప, నైవేద్యాలకు నోచుకోవడం లేదు. దేవాలయశాఖాధికారుల నిర్లక్ష్యం వల్ల స్వామివారి నిత్యారాధన కూడా కొరవడింది. ఇక ఆలయం కూడా దీనస్థితికి చేరుకుంది. ఆలయ అర్చకుడిగా జాడ రామలింగేశ్వరరావు ఉన్నారు. గ్రామస్థులు, దాతలు ఇచ్చే విరాళాలతో స్వామివారికి కైంకర్యం పెడుతున్నారు. నిత్య పూజలతో శోభా యమానంగా ఉన్న ఆలయం ప్రస్తుతం దీనావస్థకు చేరుకుందని గ్రామస్థులు చెబుతున్నారు. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి ఆలయంలోకి నిత్యం ధూప దీప నైవేద్యానికి నోచుకునేలా చూడాలని గ్రామస్థులు కోరుతున్నారు.


నూతన సంవత్సర శుభాకాంక్షలు
తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు, మిత్రులకు, బంధువులకు, శ్రేయోభిలాషులకు, అధికారులకు,అనధికారులకు, వెంకటరమణపేట గ్రామ ప్రజలకు హృదయ పూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసుకుంటూ...
కనిశెట్టి ఈశ్వరరావు
మాజీ ఎంపిటిసి,
వెంకటరమణపేట


నూతన సంవత్సర శుభాకాంక్షలు
మిత్రులకు,శ్రేయోభిలాషులకు, అధికారులకు, అనధికారులకు, బంధువులకు,లక్కవరపుకోట గ్రామ ప్రజానీకానికి నూతన సంవత్సర శుభాకాంక్షలు...
కొల్లి వెంకటరమణమూర్తి
ఎంపిపి, లక్కవరపుకోట


2018 నూతన సంవత్సర శుభాకాంక్షలు
మిత్రులకు, శ్రేయోభిలాషులకు విద్యార్థినీ విద్యార్థులకు, తోటి ఉద్యోగులకు బంధువులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు
జి.నాగమణి
DEO
విజయనగరం


నూతన సంవత్సర శుభాకాంక్షలు
SWAGATH
Family Restaurant A/c
North & South Indian Food
CHINESE TANDOORI
Mudidam, Near Lorvens School
Vizianagaram.
Cell: 9052953332, 8978194357
Special Pack,
Family Pack,
Party Pack,
Mini Function Hall
(Kidders,
Birthday &
New Year Parties)
సువిశాలమైన పార్కింగ్
ఆహ్లాదకరమైన వాతావరణం
రుచికరమైన, అతి శ్రేష్ఠమైన
భోజన సదుపాయం
బొగ్గం
బాల నాగేశ్వరరావు
గెదిముక్కల
సువర్ణరాజు


HAPPY NEW YEAR
2018
బొడ్డేపల్లి మౌనిక
కాళీఘాట్ కోలని
విజయనగరం


2018
నూతన సంవత్సర శుభాకాంక్షలు
మజ్జి అప్పారావు
PACS అధ్యక్షులు మరియు డైరెక్టర్లు,తొన్నవలస


నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు
BBC
BEST BIRYANI CENTER
బెస్ట్ బిర్యాని సెంటర్
New Year Offer
Special Family Pack
2 (1Dum + 1Fry) Chicken BIRYANI
CHICKEN CURRY
FISH FRY
FREE
1.25 Ltrs.
₹399
ఈ ఆఫర్ తేది
31-12-2017
ఆదివారం నుండి
10-01-2018
బుధవారం వరకు


PCR GROUP wishes you and your family a joyful, healthy and happiest
New Year and Makara Sankranti
PALLAPATI CHENNA RAO YADAV
Managing Director
PCR's
Harivillu
A Pleasant Valley
VUDA
L.P. No.
34/2017
APPROVED LAYOUT
@25 Acres
Housing Layout,
Near JNTU,
Vizianagaram
P.C.R. ESTATES & TOWNSHIPS PVT. LTD.
H.O : Plot No. 140, Sector-4, MVP Colony, Visakhapatnam - 530 017.
Tel : 0891-2591614, 82976 57333.
B.O : Sai Durga Complex, D.No. 8/11/1, 2nd Floor, Near Mayuri Junction,
Railway Station Road, Vizianagaram. Tel : 08922-226587, 8297837333, 8297957333.
www.pcrestates.com | info@pcrestates.com
PCR



























CH.VENU:8332979077

రెప్పపాటులో...

- ఆర్టీసీ బస్సు ఢీకొని ఇద్దరు యువకులు దుర్మరణం
- సరుకులు కొనుగోలు చేసుకుని వస్తుండగా ప్రమాదం
- గుర్ల, కోటగండ్రేడుల్లో విషాదం

విజయనగరంలో ఇంటి అవసరాలకు సరుకులు కొనుగోలు చేశారు.. ఎంతో ఉత్సాహంగా బైక్‌పై బయలుదేరాం. మధ్యలో కొంతసేపు మాట్లాడుకున్నారు. తర్వాత ప్రయాణమయ్యారు. మరో పది నిమిషాల్లో ఇంటికి చేరుకుంటామని భావించిన వారిని బస్సు ప్రమాద రూపంలో మృత్యువు కబళించింది. 2017 వెళ్తూ ఆ కుటుంబాల్లో పెనువిషాదాన్ని నింపింది.



రోదిస్తున్న కుటుంబ సభ్యులు,



శ్యాం, ప్రసాద్ మృతదేహాలు

గుర్ల డిసెంబరు 31 : స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. కోటగండ్రేడు, గుర్ల గ్రామాలకు చెందిన వంకర శ్యాం (18) పొట్నూరు ప్రసాద్ (26)లుగా గుర్తించారు. విజయనగరం నుంచి వీరిద్దరూ కలిసి వస్తుండగా, గుర్ల పోలీస్ స్టేషన్ సమీపంలో పాలకొండ నుంచి ఎదురుగా వస్తున్న ఆర్టీసీ బస్సు ఢీకొంది. దీంతో వీరు మృత్యువాత పడ్డారు. వీరు ఇద్దరు గుజ్జంగివలస గ్రామ సమీపంలో ఇ టుక బట్టీ వద్ద పనిచేస్తున్నారు. కూలీ పనులు చేస్తూ బతుకుతున్న ఈయువకులు విజయనగరంలో సరుకులు కొనుక్కుని సరదాగా వస్తుండగా ఈ ప్రమాదం సంభవించింది. స్థానిక ఎస్ఐ రవి సిబ్బందితో సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



ప్రమాదానికి కారణమైన ఆర్టీసీ బస్సు

మృతులిద్దరూ బావా మరుదులు

మృతులిద్దరూ కోటగండ్రేడు గుర్ల గ్రామానికి చెందిన వారు కాడడంతో ప్రమాద స్థలానికి బంధువులు వచ్చారు. కన్నీరుమున్నీరుగా విలపించారు. వీరందరూ కుటుంబాలు గుజ్జంగివలస సమీపంలో ఇటుకబట్టీలు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాయి. ఎంతో సరదాగా అరగంట ముందు గుర్లలో మాట్లాడుకున్నారు. తర్వాత బయలుదేరిన క్షణాల్లో ఘోర ప్రమాదం జరిగి మృతి చెందడంతో విషాదఛాయలు అలుముకున్నాయి. వంకర శ్యాం విజయనగరం ఎజీఎల్ కాలేజీలో డిగ్రీ రెండో సంవత్సరం చదువుతున్నాడు. శ్యాంకు అన్నయ్య, తల్లితండ్రులు ఉన్నారు. వీరంతా కూలీ పనితోనే జీవనంసాగిస్తున్నారు. మృతుడు ప్రసాద్‌కు ఏడాది కిందట కోటగండ్రేడు గ్రామానికి చెందిన నాగమణితో వివాహమైంది. వీరికి ఆరు నెలల పాప ఉంది. ప్రసాద్ ఆ కుటుంబానికి ఒక్క సంతానం కావడంతో తల్లి అచ్చియమ్మ కన్నీరుమున్నీరుగా విలపిస్తోంది. మరో పదినిమిషాలలో ఇంటికి చేరుకుంటారు. ఇంతలో బస్సు రూపంలో వీరిద్దరూ మృత్యువు మింగేసింది.



మృతుడు శ్యాం (ఫైల్)

[redacted] వార్తలు

ఆమె నేత్రాలు సజీవం



మృతురాలు అనసూయ(ఫైల్)

గరివిడి: డిసెంబరు 31: గరివిడికి చెందిన బొర్ర అనసూయ (67) మహిళ శనివారం రాత్రి మృతిచెందారు. ఆమె నేత్రాలను దానం చేయడానికి కుమారుడు నాగేశ్వరరావు నిర్ధారించుకున్నారు. విషయం తెలుసుకున్న గరివిడి కంటి ఆసుపత్రి వైద్యాధికారులకు తెలిపారు. వారువచ్చి అనసూయ నేత్రాలను సేకరించారు. త్వరలో అంధులకు ఈ నేత్రాలను అమరుస్తామన్నారు.

196 మద్యం సీసాలు స్వాధీనం

తెర్లాం, డిసెంబర్ 31: మండల పరిధిలోని వి.చిన్నయ్యపేట రోడ్డు సెంటర్‌లో లోచర్ల గ్రామానికి చెందిన గుల్ల పైడిరాజు, తెర్లి శంకరరావులనుంచి 196 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ పి.చంద్రశేఖర్ తెలిపారు. కూనాయవలస గ్రామానికి చెందిన కర్రి తిరుపతిరావును 72 మద్యం సీసాలతో పట్టుకుని అరెస్టు చేశామన్నారు. అయితే వ్యక్తిగత పూచీల ఈ నిందులను విడుదల చేసినట్లు ఆయన చెప్పారు.

గుడిలోకి దూసుకెళ్లిన క్వారీ లారీ

పార్వతీపురం టౌన్ డిసెంబరు 31: త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. శనివారం రాత్రి పట్టణంలోని బెలగాం గూడ్స్‌షెడ్ రోడ్డు మలుపు వద్ద క్వారీ లారీ అదుపు తప్పి దుర్గగుడిని ఢీకొని బోల్తా పడింది. అయితే ఆ సమయంలో ప్రయాణికులెవరూ రాకపోకలు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. రాత్రి 8 గంటల వరకు గూడ్స్‌షెడ్ రోడ్డు గుండా బెలగాం రైల్వే స్టేషన్‌తో పాటు ఆర్టీసీ కాంప్లెక్స్, పరిసరాల్లోని పాఠశాలలు, కళాశాలలకు వందలాది మంది తిరుగుతుంటారు. ప్రమాదం అర్ధరాత్రి కావడంతో ప్రాణ హానీ జరగలేదు. గొట్టివలస క్వారీ నుంచి విశాఖకు క్వారీ రాయితో వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది. లారీ డ్రైవర్ నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని స్థానికులు అంటున్నారు.

భయభ్రాంతులకు లోనైన నివాసితులు

అర్ధరాత్రి 12 గంటలు దాటిన తర్వాత పెద్ద శబ్దం వాడంతో గూడ్స్‌షెడ్ రోడ్డువీధిలోని నివాసితులు భయభ్రాంతులకు గురయ్యారు. సంఘటనా స్థలానికి వెళ్లి చూడగా, క్వారీ దుర్గగుడిని ఢీకొట్టడం జరిగింది. ఏం జరిగిందో తెలుసుకొనేలోగా ఆలయం పూర్తిగా ధ్వంసం అయిపోయింది.



శిథిలమైన దుర్గ ఆలయం, బోల్తా పడిన లారీ

ఆలయం లేకపోతే..

దుర్గాదేవి ఆలయం లేకపోతే పక్కనే ఉన్న నాలుగైదు ఇళ్లల్లోకి లారీ చొచ్చుకు పోయి ఎన్నో ప్రాణాలు గాలిలో కలిసిపోయేవి. దుర్గమ్మ వల్లే మా ప్రాణాలు నిలబడ్డాయని స్థానికులు అంటున్నారు.

రైల్వే గేటును ఢీకొన్న ఆర్టీసీ బస్సు

- స్తంభించిన ట్రాఫిక్

పార్వతీపురం టౌన్, డిసెంబర్ 31 : పట్టణంలోని కొత్తవలస రైల్వేగేటును ఆర్టీసీ బస్సు ఢీ కొంది. ఆదివారం పాలకొండ నుంచి పార్వతీపురం వస్తున్న గేటు వేస్తున్న సమయంలో బస్సు ఢీకొంది. దీంతో గేటు విరిగిపోవడంతో ఎక్కడ వాహనాలు అక్కడే ఆగిపోయాయి. దీంతో స్థానికులు, రై ల్వే అధికారులు, సిబ్బంది, పోలీసులు వెంటనే అప్రమత్తమయ్యారు. సుమారు గంట సేపు రైల్వేగేటు మరమ్మతు పనులు రాకపోకలు పునరుద్ధరించారు. ఫ్లైఓవర్ నిర్మాణంతో నరరత్న థియేటర్ కూడలి నుంచి కొత్తవలస రామమందిరం వరకు రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల రద్దీతో ట్రాఫిక్ సమస్య తలెత్తుతోంది. 20 నిమిషాల కోసారి రైళ్ల రాకపోకలు వల్ల గేటుకు ఇరువైపులా వాహనాలు ఆగిపోతున్నాయి.దీంతో వాహనాచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. తొందరపాటువల్ల ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.



విరిగిపోయిన రైల్వే గేటు

పాత నేరస్థుల అరెస్టు

- సీసీఎస్ డీఎస్పీ చక్రవర్తి



పట్టుబడిన పాత నేరస్థులతో డీఎస్పీ

విజయనగరం క్రైం, డిసెంబరు31: జిల్లాలో ఇటీవల పలుచోరీలకు పాల్పడిన పాత నేరస్థులను ఆదివారం అరెస్టు చేశారు. సీసీ ఎస్ డీఎస్పీ ఎ.ఎస్. చక్రవర్తి తెలిపిన వివరాలివి.. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం అడపాకకు చెందిన కుప్పిలి వెంకటరమణ అలియాస్ నామాలు అదే గ్రామానికి గ్రామానికి చెందిన సమలాపురపు నాగరాజు జిల్లాలో దొంగతనాలకు పాల్పడుతున్నారు. వీరిపై నిఘా ఉంచిన నెల్లిమర్ల, గుర్ల, గంట్యాడ, డెంకాడ, పోలీసుస్టేషన్ల చెందిన సిబ్బంది , సీసీఎస్ సిబ్బంది దర్యాప్తు చేపట్టారు. ఆదివారం నెల్లిమర్ల సమీపంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న వీరిని ఎస్ఐ ఉపేంద్ర అదుపులోకి తీసుకుని విచారించగా పలు నేరాలకు పాల్పడినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి రూ 3లక్షలు విలువైన 12 తులాల బంగారు ఆభరణాలు, అరకిలో వెండి వస్తువులుతో పాటు రూ. 5వేలు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కేసును చేధించిన రూరల్ సీ లక్ష్మణరావు, సిసిఎస్ ఎస్ఐలు సన్యాశిరావు, ఎస్. ఎస్. నాయుడు, నెల్లిమర్ల ఎస్ఐ ఉపేంద్ర, సిసిఎస్ పిసిలు నాగేంద్రకుమార్, శ్రీనివాసరావులను డిఎస్పీ అభినందించారు.

దుర్గాదేవి ఆలయ ప్రాంగణాన్ని పరిశీలించిన ఛైర్‌పర్సన్

పార్వతీపురం టౌన్, డిసెంబరు 31 : పట్టణంలోని బెలగాం గూడ్స్‌షెడ్ రోడ్డులో గల దుర్గాదేవి ఆలయాన్ని లారీ ఢీకొన్న ప్రాంతాన్ని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి ఆదివారం పరిశీలించారు. లారీ ఢీకొన్న ఆలయ పరిసరాలను ఛైర్‌పర్సన్ పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అతి వేగంగా వెళ్లే లారీల వాహన చోదకులకు సంబంధించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. కూడళ్లు, మలుపుల వద్ద భారీ వాహనాలు, చోదకులు వేగ నియంత్రణ పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు బార్నాల సీతారాం, తదితరులు పాల్గొన్నారు.

కష్టాల కొలిమిలో స్వర్ణకారులు

▸▸ పనులు లేక ఆర్థిక ఇబ్బందులు ▸▸ వలసబాట పడుతున్న స్వర్ణకార కుటుంబాలు


పనులు లేక ఖాళీగా కూర్చున్న స్వర్ణకార వృత్తిదారులు

పార్వతీపురం టౌన్, డిసెంబరు 31 : ఒకప్పుడు స్వర్ణకారులు బంగారంతో చేసిన నగలు వివిధ పురుషుల, స్త్రీల అలంకరణ వస్తువులకు చాలా డిమాండ్ ఉండేది. కానీ నేడు బంగారంతో తయారు చేసిన రెడీమేడ్ వస్తువులకు డిమాండ్ పెరగడంతో స్వర్ణకారులు నానా ఇబ్బందులు పడుతున్నారు. గోరుచుట్టుపై రోకలి పోటు అన్న చందంగా రడీమేడ్ నగలు, వివిధ బంగార ఆభరణాలు మార్కెట్‌లోకి రావడంతో స్వర్ణకారుల కష్టాల కొలిమిలో పడినట్లు అయ్యింది. పెద్దనోట్ల రద్దుతో వీరి జీవితాల్లో మరిన్ని చీకట్లు అలముకున్నాయి. పాతనోట్లు రద్దు వల్ల బంగారంతో వస్తువులను తయారు చేయించే వారు తగ్గిపోవడంతో స్వర్ణకారులకు కష్టాలు మొదలయ్యాయి. పట్టణంలో 150 నుంచి 200 స్వర్ణకార కుటుం బాలు నగలు, వివిధ అలంకరణ వస్తువుల త యారీపై ఆధారపడి జీవిస్తున్నాయి. గత కొన్ని రోజులగా రోజంతా కష్టపడినా రూ. 200లు రావడం లేదని స్వర్ణకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాగే కొనసాగితే మా కుటుంబాలు రోడ్డున పడాల్సిందేనని వారు వాపోతున్నారు. నెల రోజులుగా కొంతమంది స్వర్ణకారులకు పనులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అంతే కాకుండా బంగారంతో తయారు చేసే వస్తు వులకు డిమాండ్ తగ్గ డం వల్ల ఆర్థికంగా చితికిపోతున్నారు.

● తలరాతలు మారేనా?

తరతరాలుగా బంగారం వృత్తినే నమ్ముకొని జీవిస్తున్న మా తలరాతలు మారడం లేదని స్వర్ణకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రడీమేడ్ బంగారం, నగలు మార్కెట్‌లోకి రావడంతో తమకు పనులు ఇచ్చేవారు కనబడడం లేదని వాపోతున్నారు. ఇదిలా ఉండగా వృత్తిపనిపై స్వర్ణకార కుటుంబాలకు చెందిన యువతకు ఆసక్తి తగ్గడంతోపాటు వేరే వృత్తులపై ఆసక్తి పెంచు కోవడం ఈ మధ్యకాలంలో కనిపిస్తుంది. స్వర్ణకార కుటుంబాలకు చెందిన వృత్తిదారులు కూడ తమ పిల్లలకు తాము చేస్తున్న వృత్తి పనిని నేర్పించకపోవడం విచారకరం. వచ్చే నూతన సంవత్సరమైనా స్వర్ణకారులకు శుభం కలగాలని కోరుకుందాం.

బతుకులు ఛిద్రమవుతున్నాయి



రడీమేడ్ బంగారం వస్తువులు మార్కెట్‌లోకి రావడంతో మా స్వర్ణకారుల బతుకులు ఛిద్రమవుతున్నాయి. ఉదయం లేచిన దగ్గర నుంచి నిద్రపోయే దాక తయారు చేసిన వస్తువులకు డిమాండ్ తగ్గడం వల్ల స్వర్ణకారుల కుటుంబాల జీవనం ప్రశ్నార్థకమవుతుంది.

- బూరగాన రంగారావు, పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు, పార్వతీపురం

ఆర్థికంగా ఇబ్బందులు



బంగారంతో చేసిన వస్తువులకు డిమాండ్ తగ్గింది. కష్టానికి తగ్గ రాబడి రాకపోవడంతో ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం. గత కొన్ని రోజులుగా పనులు లేక కుటుంబ పోషణ కష్టంగా ఉంది. ఇలా కొన్ని రోజులు కొనసాగితే వలస బాట పట్టక తప్పదు.

- ముగడ శ్రీనివాసరావు, స్వర్ణకారుడు, పార్వతీపురం

ఏం చేయాలో అర్థం కావడం లేదు



పనులు లేకపోవడంతో కుటుంబ పోషణకు ఇబ్బం దిగా ఉందని, ఏం చేయాలో అర్థం కావడం లేదు. రోజంతా పనిచేసినా కనీసం రూ.100లు కూడా రావడం లేదు. ఇలాగే సాగితే తమ కుటుంబాలు రోడ్డున పడతాయి.

- మానేపల్లి గోపి, వృత్తిదారుడు, పార్వతీపురం

మానవ సేవే.. మాధవ సేవ


విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

పార్వతీపురం టౌన్, డిసెంబరు 31 : మానవ సేవే.. మాధవ సేవ అని స్మరిస్తూ ప్రతి ఒక్కరూ సమాజ సేవలో తరించాలని స్వామి సేవా సమితి అధ్యక్షుడు దేవకోటి వెంకటినాయుడు అన్నారు. ఆదివారం రాత్రి పట్టణంలోని స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో ఆ సంఘ భవనంలో సత్సంగమ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేవుడు అనేవాడు ఎక్కడా లేరని, మన దయగల హృదయంలోనే ఉన్నాడని గుర్తించుకోవాలన్నారు. దయ, జాలి, కరుణ అనే మంచి గుణాలు ఉన్నవారు సమాజంలో గొప్ప వ్యక్తులుగా గుర్తించబడతారన్నారు. మదర్ థెరిసా, స్వామి వివేకానంద వంటి మహానుభావుల అడుగుజాడల్లో పయనించాలని కోరారు. స్వామి సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు దివంగత మానాపురం ఈశ్వరరావు ఆశయాల మేరకు సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పేద విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు పంపిణీతో పాటు సమాజంలో దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న పేదలకు సేవా సమితి తరుపున సేవలు అందిస్తున్నామన్నారు. అనంతరం పేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో స్వామి సేవా సమితి కార్యదర్శి కంచుమోజు రామ్మోహనరావు, తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించని జన్మభూమి


మాట్లాడుతున్న సీపీఎం డివిజన్ కార్యదర్శి అప్పారావు

గజపతినగరం రూరల్ డిసెంబరు31: ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన నాలుగు విడతల జన్మభూమి కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయక పోవడం శోచనీయమని సీపీఎం డివిజన్ కార్యదర్శి పురం అప్పారావు అన్నారు. ఆదివారం స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు అవినీతి మయమైపోతున్నాయన్నారు. ఉపాధి పథకంలో కూలీలతో చేయించాల్సిన పనులు యంత్రాలతో చేపట్టడం దారుణమన్నారు. అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు రాజకీయ వేధింపులకు గురవుతున్నారన్నారు. ఆరు మాసాలు గా మధ్యాహ్న భోజన నిర్వహకులకు వేతనాలు మంజూరుకాలేదని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేదిశగా ఈనెల పార్వతీపురంలో 9,10 వతేదీల్లో జరిగే జిల్లా మహసభల్లో ప్రణాళికలను రూ పొందిస్తామన్నారు. ఈమహసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

చెత్త బుట్టల పంపిణీ

బొబ్బిలి, డిసెంబరు 31: పట్టణంలో వివిధ అంశాలపై చేపడుతున్న స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రజలు భాగస్వాములు కావాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి కోరారు. ఆదివారం పట్టణంలోని 15వ వార్డులో ప్రజలకు చెత్త సేకరణకు ఉచితంగా బుట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ, రాష్ట్రస్థాయిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణలో బొబ్బిలి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు, కమిషనర్ శంకరరావు తదితరులున్నారు.

'ప్రజలకు ఏం సమాధానం చెబుతారు'

బొబ్బిలి రూరల్, డిసెంబరు 31: గత జన్మభూమిలో వచ్చిన పరిష్కారం కాని వినతులపై ప్రజలకు ఏమి సమాధానం చెబుతారని లోక్‌సత్తా స్టీరింగ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆకుల దామోదరరావు ప్రశ్నించారు. ఆదివారం పార్టీ పట్టణ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. పట్టణ ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న రహదారి విస్తరణ ఇప్పటి వరకు పూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా నాటికి పెట్రోల్ బంకు జంక్షన్ నుంచి వేణుగోపాలస్వామి గుడి వరకు రహదారి పూర్తిచేస్తామని పాలకులు చెప్పారని, కనీసం 10 శాతం వరకు పూర్తికాలేదన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు బెవర గణేష్, పాటూరి లక్ష్మి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ముమ్మరంగా ధాన్యం సేకరణ

రామభద్రపురం, డిసెంబరు 31: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం సేకరిస్తున్నట్టు ఆరికతోట పీఏసీఎస్ అధ్యక్షుడు పూసర్ల పెదబాబు తెలిపారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. మండలంలో ఆరికతోటతో పాటు రామభద్రపురం, కొట్టక్కి పీఏసీఎస్‌ల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, ధాన్యం సేకరణ పారదర్శ కంగా చేపడుతున్నారు. నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి, ప్రభుత్వం నిర్దేశించిన ధర క్వింటాళ్లకు ఏ-గ్రే డ్ రూ.1590, బి-గ్రేడ్ రూ.1550 పొందాలని రైతులకు సూచించారు. సంచుల కొరత లేదని, రైతుల నుంచి ధాన్యం సేకరించిన వెంటనే మిల్లర్లకు పంపిస్తున్నామని, మిల్లర్ల నుంచి అనుమతులు పొందిన వెంటనే బిల్లుకు సిఫార్సు చేస్తున్నట్టు తెలిపారు.

రచయితలు, కవులే సమాజానికి దిక్సూచిలు

▸▸ వయోలిన్ విధ్వాంసులు దుర్గాప్రసాదరావు


ఉమామహేశ్వరరావును సన్మానిస్తున్న దృశ్యం

పార్వతీపురం టౌన్, డిసెంబరు 31 : నేటి సమాజానికి రచయితలు, కవులే ఈ సమాజానికి దిక్సూచిలు అని ప్రముఖ వాయిలిన్ విధ్వాంసులు ద్వారం దుర్గాప్రసాదరావు అన్నారు. శనివారం పట్టణంలోని బెలగాం రైతు బజార్ సమీపంలోని ఏపీ విశ్రాంతి ఉద్యోగుల సంఘ భవనంలో సహజ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో పట్టణానికి చెందిన జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహిత, బాలసాహితీ వేత్త బెహరా ఉమామహేశ్వరరావుకు కవులు, రచయితలు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన దుర్గాప్రసాదరావు మాట్లాడుతూ సమ సమాజ స్థాపనలో కవులు, రచయితల పాత్ర గొప్పదన్నారు. రవీంద్రనాథ్ ఠాగూర్ నుంచి సి.నారాయణరెడ్డిలు తమ కవితలు, రచనల ద్వారా సమాజాన్ని చైతన్య పరిచారన్నారు. ఉపాధ్యాయ వృత్తిలో ఉంటూ బాల కథారచయితగా గత 40 సంవత్సరాలుగా తనకంటూ ఒక ప్రత్యేకతను ఉమామహేశ్వరరావు ఏర్పరుచుకున్నారన్నారు. పిల్లలకు అను గుణంగా అర్థమయ్యే రీతిలో బెహరా రచనలు ఉండడం గొప్ప విషయమన్నారు. రచయితగా, జాతీయ ఉత్తమ ఉపాధ్యాయునిగా పలువురికి ఉమామహేశ్వరరావు ఆదర్శప్రాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో సాహితీ లహరి, స్నేహ కళా సాహితి సభ్యులు గంటేడ గౌరునాయుడు, డాక్టర్ మంచి పల్లి శ్రీరాములు, పక్కి రవీంద్ర, చింతాడ అప్పలనాయుడు, సిరికి స్వామినాయుడు, స్వామి సేవా సమితి అధ్యక్ష, కార్య దర్శులు దేవకోటి వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు.

గీతకార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి


మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె. సత్యం

గజపతినగరం రూరల్ డిసెంబరు 31: కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొలుసు సత్యం డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సంతతోట ఆవరణలో కల్లు గీత కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గీత కార్మికులకు ఉన్న గుర్తింపు కార్డు ఆధారంగా రుణాలు మంజూరు చేయాలన్నారు. ఒక్కో కార్మికుడికి 4లక్షల చొప్పున 50శాతం రాయితీతో రుణం అందించాలని కోరారు. రుణ పరిమితి వయస్సు 60 ఏళ్లొకు పెంచాలన్నారు. రుణాలు పేరుతో గీత కార్మికులను దోపిడీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 2014లో హుదూద్ తుపాన్‌తో నష్ట పోయిన గీత కార్మికులకు ఇస్తామని అందించలేదన్నారు. విశాఖ జిల్లాలో నష్ట పరిహారం చెల్లించిన ప్రభుత్వం విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో కార్మికులను విస్మరించిందన్నారు. సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో గీత కార్మికులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

పార్వతీపురం పెంటపాటి కామ రాజు గ్యాస్ ఏజెన్సీ పరిధిలో ఆదివారం వరకు బుక్ చేసుకున్న కొమరాడ మండలం, పార్వతీపు రం మండలం, పట్టణ వినియోగదారులకు సోమవారం గ్యాస్ సరఫరా అవుతుంది. ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేయదలచినవారు 9666023 456 నెంబర్‌కు ఫోన్ చేయాలి. ఫిర్యాదులు, సల హాలకు గ్యాస్ ల్యాండ్‌లైన్ 08963-22 1425, 221345 నెంబర్లను సంప్రదించాలి.

సినిమా గైడ్

వెంకటేశ్వర కళామందిర్	ఎంసీఏ
పద్మశ్రీ	2 కంట్రీస్
సౌందర్య	హలో

మదర్ థెరిసా సేవా సంఘం పనితీరు భేష్

పార్వతీపురం, డిసెంబర్ 31 : మదర్ థెరిసా సేవా సంఘం పనితీరు ఎంతో బాగుందని, ఇదే స్ఫూర్తితో ప్రజలకు సేవలందించాలని ఎమ్మెల్యే బొబ్బిలి చిరంజీవులు కోరారు. మదర్ థెరిసా సేవా సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలందిస్తూ వారి మన్ననలు పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజా హిందీ కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ మంచిపల్లి శ్రీరాములు, మదర్ థెరిసా సేవా సంఘం ప్రతినిధి నాని, తదితరులు పాల్గొన్నారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అను కుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 9492022469 కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివ రాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

కాలువలు ఏర్పాటు చేయరూ!

సీతానగరం, డిసెంబరు 31 : మండలంలో 34 పంచాయతీలు ఉన్నాయి. చాలా గ్రామాల్లో మురుగునీటి కాలువలు లేవు. మరి కొన్ని గ్రామాల్లో వీధుల మధ్య, ఇళ్ళ ముందు రోడ్లపైనే మురుగునీరు ప్రవహిస్తోంది. రామవరం పంచాయతీ రెడ్డివానివలస వీధుల్లో కాలువలు లేకపోవడంతో రోడ్డుపైనే మురుగునీరు ప్రవహించడంతో ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఎంతో కాలంగా కాలువలు నిర్మించాలని కోరుతున్నా అధికారులు పట్టించుకోవడంలేదని వాపోతున్నారు. అలాగే రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభం ఉండడంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. అలాగే అప్పయ్యపేట, బుడ్డిపేట, కాశాపేట, ఆర్.వెంకంపేట, సూరంపేట వంటి పలు గ్రామాల్లో సీసీ రోడ్లు వేసినప్పటికీ మురుగు కాలువలు ఏర్పాటు చేయకపోవడంతో వీధుల్లో మురుగునీరు పారుతోంది. దీంతో ఈగలు, దోమలు స్వైర్యవిహారం చేస్తున్నాయి. గ్రామాల్లో కాలువలు నిర్మించి గ్రామాల అభివృద్ధికి పనులు చేపట్టాల్సిన అధికారులు పట్టించుకోవడలేదని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకుని కాలువలు ఏర్పాటు చేసేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్‌స్తంభం


కాలువలు లేని రెడ్డివానివలస

సేవా దృక్పథం పెంపొందించుకోవాలి

▸▸ క్యాలెండర్ ఆవిష్కరణలో చైర్‌పర్సన్ శ్రీదేవి


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న చైర్‌పర్సన్ శ్రీదేవి, తదితరులు

పార్వతీపురం, డిసెంబర్ 31 : స్వచ్ఛంద సేవా సంస్థలు ప్రజలకు సేవలందిస్తూ సేవా దృక్పథాన్ని పెంపొందించుకుని మరింత మంచి పేరును భవిష్యత్తులో తెచ్చుకోవాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ద్వారపురెడ్డి శ్రీదేవి అన్నారు. అమ్మఒడి స్వచ్ఛంద సేవా సంస్థ గత పదేళ్లలో చేపట్టిన సే వా కార్యక్రమాలపై రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆమె ఆదివారం పార్వతీపురం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మఒడి స్వచ్ఛంద సేవా సంస్థ సేవా దృక్పథంతో ప్రజలకు చేస్తున్న సేవలను ఆమె కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దొగ్గ మోహన్, బార్నాల సీతారాం, జాగాన రవిశంకర్, గౌరీశంకర్, ఆ సంస్థ వ్యవస్థాపకుడు తీళ్ల గౌరీ శంకర్, తదితరులు పాల్గొన్నారు.

మూకుమ్మడి సెలవు యోచనలో పీఆర్ ఇంజినీరింగ్ అధికారులు

పార్వతీపురం, డిసెంబర్ 31 : పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు మూకుమ్మడి సెలవు పెట్టే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఆదివారం జరిగిన జిల్లా పరిషత్ సమావేశంలో అడ్వాన్సుల చెల్లింపులపై ప్రజాప్రతినిధులకు, అధికారుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. అడ్వాన్సుల చెల్లింపులకు సంబంధించి చేపట్టవలసిన ప్రక్రియ జరుగుతుందని, సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నప్పటికీ అడ్వాన్సుల చెల్లింపులకు చేపట్టవలసిన చర్యలను చేపడుతున్నప్పటికీ ప్రజాప్రతినిధులు తమపై ఆగ్రహం వ్యక్తం చేయడంపై పీఆర్ ఇంజినీరింగ్ అధికారులతో పాటు పలువురు ఇంజినీర్లు తీవ్ర మనస్థాపానికి గురై మూకుమ్మడిగా సెలవు పెట్టేందుకు ఆలోచనలో ఉన్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. తాము కూడా మనుషులమేనని, యంత్రాలం కాదని, ప్రభుత్వ లక్ష్యాలను సాధించేందుకు కష్టపడుతున్నప్పటికీ అధికార పార్టీకి చెందిన వారే తమను కించపరిచే విధంగా మాట్లాడుతున్నారని ఒక ఇంజినీరింగ్ అధికారి వ్యాఖ్యానిస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు చంద్రన్న బాటతో పాటు వివిధ అభివృద్ధి పనుల్లో ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చేందుకు తామంతా కృషి చేస్తున్నామని, అటువంటి సందర్భాల్లో తమ అధికారులను దూషించే విధంగా వ్యవహరించడం దారుణమని పలువురు మండల ఇంజినీరింగ్ అధికారులు వ్యాఖ్యానిస్తూ దీనికి మార్గం సెలవు పెట్టడమేనని ఆలోచనతో ఉన్నట్లు సమాచారం.

చెత్తలు తొలగించరూ!


బూర్జ, పెదంకలాం గ్రామాల వద్ద పేరుకుపోయిన చెత్తకుప్ప

సీతానగరం, డిసెంబరు 31: మండలంలోని బూర్జ, పెదంకలాం గ్రామాల్లో ప్రధాన రహదారి పక్కన చెత్తాచెదారం పేరుకుపోయింది. దీంతో రోడ్డు ప్రక్కన నడవాలంటేనే దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో గ్రామస్థులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇదే మార్గం గుండా బలిజిపేట, గరుగుబిల్లి మండలాల ప్రజలు రాకపోకలు సాగిస్తున్నారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామాల్లో చెత్త సేకరణ కేంద్రాల ఏర్పాటుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్నా పథకాలు అమలు కానరావడంలేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చెత్తకుప్పలను తొలగించాలని కోరుతున్నారు.

జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

▸▸ ఎంపీపీ హరిప్రియ థాట్రాజ్

పార్వతీపురం, డిసెంబర్ 31 : ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 2 నుంచి నిర్వహిస్తున్న జన్మభూమి- మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీపీ హరిప్రియ థాట్రాజ్ అధికార యంత్రాంగాన్ని కోరారు. ఆది వారం సాయంత్రం ఎంపీడీవో కార్యాల యంలో అధికారులతో ప్రత్యేక సమావేశం ఎంపీడీవో కె.కృష్ణారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ ఈ నెల 2న అడ్డాపుశీల, గోపాలపురం గ్రామాల్లో జన్మభూమి-మాఊరు కార్యక్రమం ప్రారంభమవుతుందని అన్నారు. ప్రతీ ఒక్క అధికారితో పాటు క్షేత్రస్థాయి సిబ్బంది అంకితభావంతో పనిచేస్తూ ప్రభుత్వ లక్ష్యాలను నెరవేర్చే విధంగా కృషి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్‌డీ రాధాకృష్ణ, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంపీపీ హరిప్రియ థాట్రాజ్

మద్యం తాగి వాహనాలు నడపవద్దు



మద్యం సేవించవద్దని ఫ్లకార్డులు ప్రదర్శిస్తున్న దృశ్యం

పార్వతీపురం టౌన్, డిసెంబరు 31 : మద్యం తాగి వాహనాలను నడపవద్దని, పోలీసుశాఖ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిగ్నల్ పాయింట్ వద్ద ఫ్లకార్డుల ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ ఎం.రాజేష్ మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించి ప్రాణాలు కోల్పోవడమే కాకుండా వారి కుటుంబాలు రోడ్డున పడతాయన్నారు. ముఖ్యంగా యువత మద్యానికి దూరంగా ఉండాలన్నారు. తమ పిల్లల బంగారు భవిష్యత్‌ను కోరుకొనే తల్లిదండ్రులకు దుఃఖాన్ని మిగల్చకుండా సమాజం హర్షించే విధంగా తయారు కావాలన్నారు. నూతన సంవత్సర సంబరాలను శ్రుతి మించకుండా యువత జరుపుకోవాలని కోరారు. అంతే కాకుండా దేశ భవిష్యత్ మీ చేతుల్లో ఉందనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలన్నారు. పోలీసుశాఖ విధించిన గడువులోగా నూతన సంవత్సర సంబరాలను జరుపుకొని వెళ్లాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపలకు యువత దూరంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ముఖేష్, నాయకులు పాల్గొన్నారు.

రహదారి నిర్మాణాలకు చొరవ చూపాలి

▸▸ బీసీ సంక్షేమ సంఘం నేతల ఆందోళన

గజపతినగరం రూరల్ డిసెంబరు 31: మండలంలో పలుగ్రామాలకు వెళ్లే రహదారుల నిర్మాణాలకు ప్రభుత్వం చొరవ చూపాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దేవర ఈశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక తన స్వగృహంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లే రహదారి, మరుపల్లి పీహెచ్‌సీకి వెళ్లే రోడ్డు , లింగాలవలస, కెంగువ, దావాలపేట, బంగారమ్మపేట గ్రామాల రహదారులు అధ్వాన స్థితిలో ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి డి. దేముడు, పట్టణ శాఖ అధ్యక్షుడు బి. అప్పలనాయుడు తదితరులుపాల్గొన్నారు.

నూతన సంవత్సర శుభాకాంక్షలు-2018 HAPPY NEW YEAR- 2018

జనవరి JANUARY						
ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31			

ఫిబ్రవరి FEBRUARY						
ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28			

మార్చి MARCH						
ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	31

ఏప్రిల్ APRIL						
ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30					

మే MAY						
ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
		1	2	3	4	5
6	7	8	9	10	11	12
13	14	15	16	17	18	19
20	21	22	23	24	25	26
27	28	29	30	31		

జూన్ JUNE						
ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
					1	2
3	4	5	6	7	8	9
10	11	12	13	14	15	16
17	18	19	20	21	22	23
24	25	26	27	28	29	30

జూలై JULY						
ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
1	2	3	4	5	6	7
8	9	10	11	12	13	14
15	16	17	18	19	20	21
22	23	24	25	26	27	28
29	30	31				

ఆగస్టు AUGUST						
ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
			1	2	3	4
5	6	7	8	9	10	11
12	13	14	15	16	17	18
19	20	21	22	23	24	25
26	27	28	29	30	31	

సెప్టెంబరు SEPTEMBER						
ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
30						1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

అక్టోబరు OCTOBER						
ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
	1	2	3	4	5	6
7	8	9	10	11	12	13
14	15	16	17	18	19	20
21	22	23	24	25	26	27
28	29	30	31			

నవంబరు NOVEMBER						
ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
				1	2	3
4	5	6	7	8	9	10
11	12	13	14	15	16	17
18	19	20	21	22	23	24
25	26	27	28	29	30	

డిసెంబర్ DECEMBER						
ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
30	31					1
2	3	4	5	6	7	8
9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22
23	24	25	26	27	28	29

నిబంధనలు పాటించండి

▸▸ ఫైర్‌సేఫ్టీలేని బార్ అండ్ రెస్టారెంట్లపై చర్యలు
▸▸ నోటీసులు జారీ చేసిన అగ్నిమాపక శాఖ

విజయనగరం క్రైం, డిసెంబరు 31: జిల్లాలో బార్ అండ్ రెస్టారెంట్ల యాజమాన్యాలు ప్రతి ఒక్కరూ అగ్నిమాపక నిబంధనలు పాటించి, అనుమతులు తీసుకోవాలని జిల్లా ఇన్‌చార్జి అగ్నిమాపక శాఖాధికారి సి.మాధవనాయుడు సూచించారు. అగ్నిమాపక శాఖ డీజీ, కలెక్టర్ ఆదేశాల మేరకు ఆదివారం పట్టణంలోని బార్‌అండ్ రెస్టారెంట్లలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. ఫైర్ సేఫ్టీ అనుమతులు లేని బార్ అండ్ రెస్టారెంట్లకు నోటీసులు జారీ చేశారు. ఈసందర్భంగా సి.మాధవనాయుడు మాట్లాడుతూ జిల్లాలో ప్రతి పెద్ద వ్యాపార కేంద్రాలు, బార్ అండ్ రెస్టారెంట్లు, షాపింగ్ కాంప్లెక్సులు, ఆస్పత్రులు, కళాశాలలు, అగ్నిమాపక శాఖ నుంచి అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. అనుమతులు తీసుకోకుండా నిబంధనలు పాటించనివారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటీవల ముంబయిలో జరిగిన సంఘటనను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుని అనుమతులు లేని బార్ అండ్ రెస్టారెంట్లు, షాపింగ్ కాంప్లెక్సులు, ఆస్పత్రులు తదితర వాటిపై చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేసిందని చెప్పారు. అగ్నిమాపక శాఖద్వారా అనుమతులు తీసుకుంటే యాజమాన్యానికే ఎటువంటి ఇబ్బందులు ఉండవన్నారు. తమ కార్యాలయానికి వచ్చి అనుమతులు దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి వాటికి కావాలసిన నియమ నిబంధనలు తెలియజేసి అనుమతులు ఇస్తామని తెలిపారు. ఇప్పటికైనా జిల్లాలో అగ్నిమాపక శాఖ నుంచి ముందస్తు అనుమతులు తీసుకోవాలని, తీసుకోని వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ తనిఖీల్లో విజయనగరం అగ్నిమాపక శాఖాధికారి దిలీప్ కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.


బార్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న దృశ్యం

ఆ రెండు గ్రామాల్లో
డిసెంబరు 31న సందడే

కొత్తవలస, డిసెంబరు 31: డిసెంబరు నెల వచ్చిందంటే ఆ గ్రామాల్లో సందడి వాతావరణం నెలకొంటుంది. మండలంలోని చీడివలస పంచాయతీ శివారు సుందరయ్య పేట, రామలింగపురం గ్రామాల్లో ప్రతి సంవత్సరం డిసెంబరు 31 వతేదీ వచ్చిందంటే సందడి మొదలవుతుంది. ఎందుకంటే ఈ రెండు గ్రామాల్లో తమ అవసరాలకు కావలసిన డబ్బులు చేతికి అందేందుకు రుణాలను ఇస్తారు. గ్రామమంతా ఒక యూనిట్‌గా ఏర్పాటు చేసుకుని ప్రతి సంవత్సరం కొంత మొత్తాన్ని పొదుపు చేసి, పొదుపు చేసిన మొత్తాన్ని రుణాలుగా ఇస్తారు. సుందరయ్యపేట గ్రామంలో శ్రీరామా యువజన సంఘం ఆధ్వర్యంలో సుమారు రూ.10 లక్షలు వరకు పొదుపు చేశారు. ఈ పొదుపు చేసిన సొమ్మును గ్రామస్థులకు అవసరాలను సభ్యులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు స్వల్పకాలిక వడ్డీపై అందజేస్తారు. తీసుకున్న రుణాన్ని డిసెంబర్ 31వతేదీన జమ చేయాలి. మళ్లీ అవసరం అనుకుంటే జమ చేసిన సొమ్మును తిరిగి వడ్డీగా అందజేస్తారు. రామలింగపురం గ్రామంలో కూడా ఇదే విధంగా ఉంటుంది. ముందుగా ప్రతి సభ్యుడినుంచి రూ.500, వేయి రూపాయల వరకు సభ్యత్వ రుసుం కింద తీసుకుంటారు. ఇలా


రామలింగపురం గ్రామం

సభ్యత్వం కింద తీసుకున్న సొమ్మును సభ్యుల్లో అవసరమైన వారికి రుణాలు కింద ఇవ్వడానికి వేలంపాట నిర్వహిస్తారు. ఎక్కువ వడ్డీకి పాట పాడుకునే వ్యక్తికి రూ.10 వేల రుణాన్ని అందజేస్తారు. పాటపాడుకున్న సభ్యుడు అసలు వడ్డీ కలిపి డిసెంబర్ 31 వతేదీ రాత్రికి నిర్వాహకులకు ఇచ్చేయాలి. మళ్లీ కొత్తగా అదే రోజు పాటను నిర్వహిస్తారు.

రామలింగపురం గ్రామంలో.. ప్రతి సామాజికవర్గం ఒక యూనిట్‌గాను, అలాగే గ్రామంలో ఉన్న రెండు పార్టీలకు చెందిన నాయకులు తమ మద్దతుదారులు సభ్యులుగాను పాటలను నిర్వహించుకుంటారు. కొన్ని సామాజిక వర్గాలు సంక్రాంతి రోజున, మరికొన్ని సామాజిక వర్గాలు కనుము పండగ రోజున ఈ పాటలను నిర్వహించుకుని తమ అవసరాలకు సొమ్మును వాడుకుంటున్నారు.

ముగిసిన చౌయితి ఉత్సవాలు



సత్యసాయి సేవా సమితి సభ్యుడు సత్యనారాయణను సత్కరిస్తున్న దృశ్యం, వివిధ నృత్య ప్రదర్శనలు చేస్తున్న దృశ్యం



రాయగడ, డిసెంబరు 31: ఐదురోజులపాటు జిల్లా వాసులను అలరించిన చౌయితి ఉత్సవాలు శనివారం అర్ధరాత్రితో ముగిశాయి. దేశంలోని వివిధ ప్రాంతాల కళాకారులతోపాటు, పొరుగుదేశం నేపాల్‌నుంచి వచ్చిన కళాకారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ముగింపు వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ సంక్షేమశాఖ మంత్రి రమేష్ మఝి మాట్లాడుతూ చౌయితి వేడుకల ద్వారా స్థానిక కళాకారులతోపాటు దేశం నలుమూలనుంచి వచ్చిన కళాకారులతో ప్రాంత కళలను ప్రదర్శించడం చాలా సంతోషమన్నారు. అనంతరం మంత్రిని ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అనంతరం సత్యసాయి సేవా సమితి సభ్యుడు దావాల సత్యనారాయణకు జ్ఞాపికను అందించి సత్కరించారు. అనంతరం జరిగిన వివిధ నృత్య ప్రదర్శనలు అలరించాయి. ఈ సందర్భంగా జిల్లా పాలనాధికారిణి పూనంగుహ మాట్లాడుతూ అందరి సహకారంతో చౌయితి ఉత్సవాలు ఘనంగా నిర్వహించగలిగామని, ఇందుకు సహకరించిన ప్రతిఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. ముగింపు కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విదేశీ పర్యాటకులు, అశేషసంఖ్యలో ప్రజలు హాజరయ్యారు.

వార్తలు



ఏపీఎన్జీవో జిల్లా సహాధ్యక్షునిగా మురళి

శృంగవరపుకోట, డిసెంబరు 31: ఏపీఎన్జీవో జిల్లా సహాధ్యక్షునిగా శృంగవరపుకోటకు చెందిన జెర్రిపోతుల మురళిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆయనను తాలూకా అధ్యక్షుడు ఎస్‌వీ సుధాకర్, సెక్రటరీ మూర్తి, సహాధ్యక్షుడు పి.శ్రీనివాసరావు తదితరులు అభినందించారు. ప్రస్తుతం ఏపీఎన్జీవో జిల్లా ఉపాధ్యక్షునిగా మురళి బాధ్యతలు నిర్వహిస్తున్నారు.



ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యవర్గ సభ్యుడిగా పాత్రుడు

కొత్తవలస, డిసెంబరు 31: శృంగవరపుకోట ఎస్ఎఫ్ఐ అధ్యక్షుడు కర్రి సన్యాసిపాత్రుడును జిల్లా ఎస్ఎఫ్ఐ కార్యవర్గ సభ్యుడిగా నియమించారు. విజయనగరంలో రెండు రోజులు పాటు నిర్వహించిన ఎస్ఎఫ్ఐ మహాసభల్లో సన్యాసిపాత్రుడుకు పదోన్నతి కల్పించారు. ఈ సందర్భంగా సన్యాసిపాత్రుడు మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఉంచి అప్పగించిన బాధ్యతను మరింత సమర్థవంతంగా నిర్వర్తిస్తానన్నారు. కష్టించి పని చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని తెలిపారు.



గంట్యాడలో డ్యాన్స్‌లు చేస్తున్న చిన్నారులు

చిన్నారుల సందడి

(గంట్యాడ)

కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా గంట్యాడ గ్రామంలోని ఆదివారం రాత్రి చిన్నారులు సందడి చేశారు. అలరించే డ్యాన్సులతో పసి పిల్లలు గంతులు వేశారు. పాత సంవత్సరానికి గుడ్ బై చెబుతూ నూతన సంవత్సరానికి స్వాగతం పలికారు.

వేడుకలకు వేళాయె..!

- సిద్ధమైన విజయనగరం
- బొకేలు, స్వీట్లు, పండ్లు, కేక్‌లు కొనుగోలు చేసిన ప్రజలు

(విజయనగరం టౌన్)

పాత సంవత్సరానికి వీడ్కోలు..కొత్త ఏడాదికి సాదర స్వాగతం పలికేందుకు పట్టణ ప్రజలు సమాయత్తమయ్యారు. వీడ్కోలు వేడుకలను ఆదివారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే పలు ప్రాంతాల్లో డీజే సౌండ్స్‌తో యువత హడావిడి చేసింది.. ఇక న్యూ ఇయర్‌లో భాగంగా వస్త్రషాపులు, స్వీట్ షాపులు, కేక్ షాపులు భారీగా డిస్కౌంట్ ఇచ్చాయి. ఈ డిస్కౌంట్‌లు ఇవ్వడంలో హోటల్స్ ముందున్నాయి. కొన్ని హోటల్స్‌లో సాంస్కృతిక కార్యక్రమాలను కూడా నిర్వహించారు. రైల్వేస్టేషన్ రోడ్డులో ఒక సంస్థ రెయిన్ డాన్స్‌ను ఏర్పాటు చేసి యువతను ఉర్రూతలూగించింది. రియల్ ఎస్టేట్ సంస్థలతో పాటు, పలు వ్యాపార వాణిజ్య సంస్థలు కూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాయి. విజయనగరంలోని వస్త్ర షాపులను క్రిస్‌మస్ నుంచే విద్యుత్ దీపాలతో అలంకరించిన నేపథ్యంలో ప్రస్తుతం ఇది కొనసాగుతోంది. సినిమా థియేటర్లు కూడా ప్రత్యేకంగా లైటింగ్ ఏర్పాటు చేశారు.



వివిధ రకాల కేక్‌లు



బొకే షాపు

సిద్ధంగా బొకేలు

నూతన సంవత్సరం వచ్చిందంటే.. ఎక్కువ మంది బొకేలను ఇచ్చి శుభాకాంక్షలు చెబుతుంటారు. ఈ సంప్రదాయం ఎప్పటి నుంచో కొనసాగుతూ వస్తున్నది. ఈ నేపథ్యంలో ఆదివారం బొకేల విక్రయాలు అధికంగా జరిగాయి. మామూలు రోజుల్లో కేవలం రూ.75 ఉండే బొకే రూ.50కు అధికంగా విక్రయించారు.. ఎంతైనా తప్పదు కదా అనుకుని ఎక్కువ మంది బొకేలను కొనుగోలు చేశారు. ఆర్టీసీ కాంప్లెక్స్, కోట, మూడు లాంతర్లు, గంట స్తంభం, అర్‌అండ్‌బీ, కలెక్టరేట్ తదితర ప్రాంతాల్లో పూల బొకేలు విక్రయాలు జరిగాయి..

స్వీట్లు, పండ్లు, కేక్‌లకు డిమాండ్

నూతన సంవత్సరం వచ్చిందంటే పూల బొకేలతో పాటు, స్వీట్లు, పండ్లు, కేక్‌లను కూడా చాలామంది ఇచ్చి పుచ్చుకుంటారు. ఈ నేపథ్యంలో పట్టణంలోని కేక్‌లు, స్వీట్లు, పండ్ల విక్రయించే షాపులు ఆదివారం బిజీగా మారాయి.. ఆదివారం సెలవు దినం కావడంతో ఎక్కువ మంది ఉదయాన్నే వచ్చి తమకు కావల్సిన పూల బొకేలు, స్వీట్లు, పండ్లు, కేక్‌లను కొనుగోలు చేశారు. కేక్‌లపై భారీ గా డిస్కౌంట్లు ఇచ్చారు.. న్యూ ఈయర్ అని రాసిన కేక్‌లను ఆయా షాపు యాజమానులు ముందే సిద్ధం చేసుకున్నారు. వీటి ని అధికంగా విక్రయించారు. స్వీట్ షాపులు కూడా బిజీగా కనిపించాయి. పండ్ల ధరలు భారీగా పెరిగాయి. ముఖ్యంగా ఆపిల్, కమలా పండ్ల ధరలు ఆకాశాన్నంటాయి. వీటి విక్రయాలు కూడా అధికంగా జరిగాయి.



పండ్లు కొంటున్న ప్రజలు

సృజనాత్మకత వెలికితీసే గణిత శాస్త్ర ప్రదర్శన

బొబ్బిలి, డిసెంబరు 31: విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు గణితశాస్త్ర ప్రదర్శన ప్రతి ఏడాది నిర్వహిస్తున్నట్లు శ్వేతాచలపతి సంస్థానం ఇంగ్లీషు మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ ఫ్రాన్సిస్ జార్జ్ తెలిపారు. ఆదివారం పాఠశాలలో విద్యార్థులతో ఏర్పాటు చేసిన గణిత ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. వివిధ పాఠశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు వందలాదిగా పాల్గొని ఈ ప్రదర్శనను ఆసక్తిగా తిలకించారు. విద్యార్థులు మొత్తం 780 ప్రాజెక్టులు తయారు చేసి 20 గదుల్లో ప్రదర్శించారు. ఈ ప్రదర్శనలో అన్ని తరగతులకు చెందిన విద్యార్థులు, ఇతర పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. ముఖ్యంగా గణితశాస్త్రం నుంచి నేపియర్ బోన్స్ పద్ధతి, కూడిక యంత్రం, పెంటాగ్రాఫ్, భారతదేశ కరెన్సీ, జ్యామితీయ నగరం, త్రికోణమితి, బాక్ మాస్ పద్ధతులు, వాస్తవ సంఖ్యలు, పైథాగరస్ సిద్ధాంతం, వృత్తాకార దారంతో గుణకార పట్టికలు, వృత్త స్పర్శ రేఖలు, రేఖీయ, త్రిమితీయ వస్తువులు, ఫ్యూచర్ బ్యాంకు మొదలగునవి విద్యార్థులు తయారు చేసి ప్రదర్శించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ షిజోమన్ జోసెఫ్, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



ప్రదర్శనను తిలకిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు

బ్యాడ్మింటన్ పోటీల్లో ఎస్.కోట క్రీడాకారుల హవా



విజేతలైన క్రీడాకారులతో క్లబ్ సభ్యులు

శృంగవరపుకోట, డిసెంబరు 31: బొబ్బిలిలో డిసెంబరు 27 నుంచి 29 వరకు జరిగిన ఉత్తరాంధ్ర స్థాయి షటిల్ బ్యాడ్మింటన్ పోటీల్లో శృంగవరపుకోట ఫ్రెండ్స్ రిక్రియేషన్ క్లబ్ క్రీడా కారులు విజయకేతనం ఎగరవేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలన్నింటినీ కైవసం చేసుకున్నారు. ఈ రిక్రియేషన్ క్లబ్‌కు చెందిన క్రీడాకారులు ఆర్.శివకుమార్, గోవింద జంట (ప్రథమ), దినేష్, మోహన్‌రాజు జంట (ద్వితీయ), కనకరావు, వాసుల జంట (తృతీయ) స్థానాలు సాధించినట్లు క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్‌వీ సత్యశేఖర్ తెలిపారు. వీరందరినీ క్లబ్ గౌరవాధ్యక్షుడు ఇందుకూరి రఘురాజు, సెక్రటరీ డీవీ సూర్యనారాయణ, ఆవాల రమేష్ తదితరులు అభినందించారు.

మంచు కురిసే వేళలో

- మరో లంబసింగిగా తోట ప్రాంతం

తోట (గుమ్మలక్ష్మీపురం), డిసెంబర్ 31 : తీవ్రమైన చలి.. దీనికి తోడుగా ఉదయం పూట జోరుగా కురుస్తున్న మంచుతో ప్రకృతి అందాలు పర్యాటకులను మైమరపిస్తున్నాయి. గుమ్మలక్ష్మీపురం మండలం కొండలపై ఎత్తైన ప్రాంతమైన తోట, గోరటి శీతాకాలంలో మరో లంబసింగిగా కనబడుతుంది. గతంలో ఈ ప్రాంతాన్ని ఆ గ్రామ గిరిజన ప్రజలు తప్ప ఎవరూ వెళ్లేవారు కాదు. ఇటీవల ఈ గ్రామానికి రహదారి నిర్మించారు. దీంతో ఈ ప్రాంత ప్రకృతి అందాలు చూడటానికి యువత వాహనాల్లో వెళ్తున్నారు. దట్టమైన అడవులు, పొగ మంచు కురుస్తుండటం, చల్లదనంతో ప్రకృతి అందాలు చూపరులను ఆకట్టుకుంటున్నాయి. ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దితే బాగుంటుందని ఈ ప్రాంత గిరిజన ప్రజలు కోరుతున్నారు. గుమ్మలక్ష్మీపురంనకు 15 కిలోమీటర్ల దూరంలో తోట పర్యాటక ప్రాంతం ఉంది. మూడు కిలో మీటర్ల ఘాట్ రోడ్డు ఎక్కిన తరువాత తోట ప్రకృతి అందాలు తనివితీరా ఆస్వాదించవచ్చు.



మంచు దుప్పట్లో తోట పరిసర ప్రాంతాలు

గరం గరం

- పంచాయతీరాజ్ శాఖ పనితీరుపై సభ్యుల ధ్వజం
- పీసీలొచ్చే పనులపైనే ఇంజనీర్ల దృష్టి
- పార్వతీపురం పీఆర్ ఈఈపై ఎమ్మెల్యే కేపే నాయుడు ఆగ్రహం
- ప్రోటోకాల్‌పైనా రభస
- వాడీవేడిగా జడ్పీ సమావేశం



మాట్లాడుతున్న మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు, చిత్రంలో జడ్పీ చైర్‌పర్సన్, కలెక్టర్‌లు



జడ్పీ సర్వసభ్య సమావేశలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం తీరు సరిగా లేకనే అభివృద్ధి కుంటుపడుతోందని జిల్లా పరిషత్ సభ్యులు ధ్వజమెత్తారు. 10శాతం విత్‌హెల్డ్(బకాయి) బిల్లులు చెల్లించేందుకు ఇంజినీర్లు తాత్సారం చేస్తున్నారని, దీంతో ఎవరూ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ముందుకు రావడం లేదని ఆరోపించారు. జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆదివారం చైర్‌పర్సన్ స్వాతీరాణి అధ్యక్షతన సర్వ సభ్య సమావేశం జరిగింది. గతేడాది డిసెంబరులో జరిగిన జడ్పీ సమావేశంలో నెల రోజుల్లో విత్ హెల్డ్ బిల్లుల చెల్లింపు పూర్తి చేస్తామని ఎస్ఈ ప్రకటించినా ఇంతవరకు చెల్లించకపోవటం సరికాదని జడ్పీ వైస్ చైర్మన్ బలగ కృష్ణమూర్తి తొలుత ప్రశ్నించారు. బొండపల్లి జడ్పీటీసీ మాట్లాడుతూ కావాలనే అట్టిపెడుతున్నారని అన్నారు. విజయనగరం జెడ్పీటీసీ సభ్యుడు మాట్లాడుతూ పీసీలు వచ్చే పనులపైనే దృష్టి పెడుతున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే కేపే నాయుడు కూడా ఎస్ఈని ప్రశ్నించారు. ఎప్పటిలోగా చెల్లిస్తారో చెప్పాలని కోరారు. విజయనగరం ఎమ్మెల్యే మీసాల గీత మాట్లాడుతూ అనుకున్న సమయానికి బిల్లులు చెల్లించని అధికారులపై చర్యలు ఎందుకు తీసుకోవడం లేదో చెప్పాలని నిలదీశారు. ఈ సందర్భంలో పార్వతీపురం పీఆర్ ఈఈ కలుగజేసుకుని జీవోల గురించి చెబుతుండగా విజయనగరం డివిజన్ గురించి మాట్లాడితే మీరెందుకు కలుగ జేసుకుంటున్నారంటూ ఎమ్మెల్యే కేపే నాయుడు ప్రశ్నించారు. దీనిపై మంత్రి రంగారావు మాట్లాడుతూ జనవరి 20లోగా సంబంధిత విత్‌హెల్డ్ బిల్లులు చెల్లించని పక్షంలో శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు సూచించారు. కలెక్టర్ వివేక్ యాదవ్ మాట్లాడుతూ ఎప్పటిలోగా బిల్లులు చెల్లించగలరో చెప్పాలని ప్రశ్నించారు. 20లోగా చెల్లిస్తామనీ చెప్పటంతో గడువులోగా చెల్లించని పక్షంలో చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరువాత విభిన్న ప్రతిభావంతుల శాఖపై చర్చ సాగింది. జడ్పీ సమావేశంలో ఈసారి రెండు శాఖలకు సంబంధించి మాత్రమే చర్చసాగింది. ఎమ్మెల్యేలు మీసాల గీత, బొబ్బిలి చిరంజీవులు, పతివాడ నారాయణస్వామి నాయుడు, కేపే నాయుడు, పీడిక రాజన్నదొర, ఎమ్మెల్సీలు కోలగట్ల వీరభద్రస్వామి, ద్వారపురెడ్డి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

అధికారులపై చర్యలు తీసుకుంటాం: మంత్రి

ప్రజలకు సంబంధించిన పనుల్లో అధికారులు అవినీతికి పాల్పడితే చర్యలు తీసుకుంటామని మంత్రి రంగారావు హెచ్చరించారు. పీఆర్ ఇంజినీర్లపై జెడ్పీ సమావేశంలో వచ్చిన ఆరోపణలపై మంత్రి స్పందించారు. వారే కాకుండా జిల్లాలోని ఏ శాఖ అధికారి అవినీతికి పాల్పడినా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రూ.375 కోట్ల అంచనా బడ్జెట్‌కు ఆమోదం

ఈ ఏడాది జిల్లా పరిషత్‌కు వచ్చే ఆదాయం.. అభివృద్ధి కోసం చేయాల్సిన ఖర్చును జడ్పీ సీఈవో టి.వెంకటేశ్వరరావు వివరించారు. చైర్‌పర్సన్ స్వాతీరాణి మాట్లాడుతూ 2017-18 సవరణ బడ్జెట్, 2018-19 అంచనా బడ్జెట్‌కు సభ్యులు ఆమోదం తెలపాలని కోరారు. రూ.375,47,,82,159 కోట్ల అంచనాతో బడ్జెట్ ప్రతిపాదనలు చేశామని చెప్పారు. అందరూ ఆమోదం తెలిపారు.

కేక్ కట్ చేసిన మంత్రి రంగారావు

సమావేశం మందిరంలో తొలుత నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. మంత్రి సుజయ్ కృష్ణరంగారావు కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖ శాంతులు కలగాలని ఆకాంక్షించారు.

పీఆర్ ఈఈపై ఎమ్మెల్యే ఫైర్

- బయటకు రా తేల్చుకుందామంటూ హెచ్చరిక

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌పై గజపతినగరం ఎమ్మెల్యే కొండపల్లి అప్పలనాయుడు ఫైర్ అయ్యారు. ఆదివారం జరిగిన జడ్పీ సర్వసభ్య సమావేశంలో కాంట్రాక్టర్లకు చెల్లించాల్సిన బిల్లు బకాయిల గురించి విజయనగరం పీఆర్ ఈఈ మాట్లాడుతుండగా పార్వతీపురం డివిజన్ పీఆర్ ఈఈ కలుగ జేసుకుని జీవోల గురించి ప్రస్తావించారు. దీనిపై కేపే నాయుడు మాట్లాడుతూ విజయనగరం డివిజన్ గురించి చర్చ జరుగుతుండగా 'నీవెందుకు కలుగ జేసుకుంటున్నావు. నీవెవరు' అని ప్రశ్నించారు. ఓ సందర్భంలో ఈఈ మాట్లాడుతూ తాను చెప్పేది వినండి అంటూ ఎమ్మెల్యేతో అనడంతో ఆగ్రహించిన ఎమ్మెల్యే మాట్లాడటం ముందు నేర్చుకో అంటూ తీవ్రంగా కోపగించారు. ఒకానొక సందర్భంలో నువ్వు సమావేశం నుంచి బయటకు రా తేల్చుకుందాం అంటూ హెచ్చరించారు. ఇదే పదజాలాన్ని మూడు పర్యాయాలు ప్రస్తావించారు. దీనిపై మంత్రి రంగారావు మాట్లాడుతూ ఈనెల 20లోగా బిల్లులు చెయకుంటే శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌కు ఆదేశించారు. ఇంతలో మళ్లీ ఎమ్మెల్యే కేపే నాయుడు కలుగ జేసుకుని 13లోగా విత్‌హెల్డ్ నిధుల బిల్లులు చెల్లించాలని కోరుతుంటే మళ్లీ 20వతేదీ గడువుగా చెపుతున్నారేంటని మంత్రిని ఉద్దేశించి అన్నారు. ఇలా పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ విభాగం చర్చలో పరుష పదజాలాలు చోటు చేసుకున్నాయి.

ప్రజాప్రతినిధుల తీరుపై అధికారుల గుర్రు

- కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు నిర్ణయం

(విజయనగరం-ఆంధ్రజ్యోతి)

జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశంలో చోటు చేసుకున్న పరిణామాల నేపథ్యంలో జిల్లా అధికార యంత్రాంగం కలెక్టర్‌కు ఫిర్యాదు చేసేందుకు నిర్ణయించింది. ఆదివారం సాయంత్రం జేసీ-2 కార్యాలయంలో సమావేశమైన జిల్లా అధికారులు ప్రజాప్రతినిధుల తీరుపై నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కేపే నాయుడు తీరుపై ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి పని చేస్తున్నా విలువలు లేకుండా పోతున్నాయని, ప్రజాప్రతినిధుల నుంచి తిట్లు కాయాల్సివస్తోందని వాపోయారు. జిల్లాలో పనిచేయలేక పోతున్నామంటూ తమ ఆవేదనను కలెక్టర్‌కు తెలియజేయాలని తీర్మానించారు. ప్రభుత్వ అధికారుల సంఘ గౌరవ అధ్యక్షుడు, జెసీ-2 నాగేశ్వరరావు, అధ్యక్షుడు డీఆర్ఓ ఆర్ఎస్ రాజ్‌కుమార్, డ్వామా పీడీ, డీఆర్‌డీఏ పీడీ, గృహనిర్మాణ పీడీ, విభిన్న ప్రతిభావంతుల ఏడీ ఇలా మొత్తం జిల్లా అధికారులంతా సోమవారం కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు అందించాలని తీర్మానించారు.

పథకాల అమలులో ప్రభుత్వం విఫలం

- జిల్లాభివృద్ధికి మంత్రులు చేసిందేమీ లేదు
- వైసీపీ జిల్లా సమన్వయకర్త చిన్నశ్రీను

దాసన్నపేట, డిసెంబరు31: రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలులో టీడీపీ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని వైసీపీ జిల్లా వ్యవహారాల సమన్వయకర్త చిన్నశ్రీను విమర్శించారు. ఆదివారం సత్యాకార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు 2014కు ముందు డ్వాక్రా మహిళలు, రైతులు, నిరుద్యోగులు, తదితర వర్గాలకు ఇచ్చిన హామీలు నెరవేర్చలేదని అన్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించినందుకు రైతులు ప్రైవేటు వ్యక్తులకు ధాన్యం అమ్ముకుంటూ తీవ్రంగా నష్టపోతుందన్నారు. శాసనసభలో జిల్లాకు ప్రకటించిన వరాలు నాలుగేళ్లు కావస్తున్నా అమలు జరగలేదన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల జిల్లాకు రాకుండా కేంద్రమంత్రి అశోక్ అడ్డుకుంటే గిరిజన యూనివర్సిటీ, రైల్వేజోన్, ప్రత్యేక హోదాలు ప్రజలకు చేదు జ్ఞాపకాలుగా మిగిల్చారన్నారు. కాంగ్రెస్ పాలనలో జరిగిన అభివృద్ధి పనులు మినహా టిడిపి జిల్లాకు చేసిందేమి లేదని, తోటపల్లి, తారకరామతీర్థ సాగర్ పనులు కాంగ్రెస్ పాలనలో జరిగాయని గుర్తు చేశారు. సమావేశంలో విజయనగరం, అరుకు పార్లమెంటు నియోజకవర్గ అధ్యక్షులు బెల్లాన చంద్రశేఖర్ , ఎస్.పరీక్షిత్‌రాజులు, డీసీఎంఎస్ చైర్మన్ వెంకటరమణరాజు, నాయకులు విజయ్ కుమార్, యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అవనాపు విజయ్, శ్రీరాములు నాయుడు, అప్పారావు పాల్గొన్నారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న వైసీపీ నేత చిన్న శ్రీను, తదితరులు

బీసీలను ఎస్టీల్లో చేర్చడం అన్యాయం

ఆదివాసీ హక్కుల ఐక్యకార్యాచరణ కమిటీ ఉపాధ్యక్షుడు అలుగు

రింగురోడ్డు, డిసెంబరు31: ప్రభుత్వం బీసీలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి తీసుకున్న నిర్ణయం వల్ల ఎస్టీలకు తీరని అన్యాయం కలుగుతుందని ఆదివాసి హక్కుల సాధన ఐక్య కార్యచరణ కమిటీ ఉపాధ్యక్షుడు అలుగు వెంకటరావు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బోయలను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ముఖ్యమంత్రి అంగీకరించడం తగదన్నారు. బోయలు ఎస్టీ జాబితాలో చేర్చేందుకు అర్హులు కారంటూ లాకోర్ కమిటీ సిఫార్సులను ప్రభుత్వం బుట్ట దాఖలు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇప్పటికే ఎస్టీలకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కార్యదర్శి నిమ్మక జయరాజ్,గిరిజన ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

వార్తలు



జాతీయ స్థాయి క్యారమ్స్ పోటీలకు గాయత్రీ విద్యార్థులు

విజయనగరం స్పోర్ట్సు, డిసెంబరు 31: ముంబైలో ఈనెల 2 నుంచి 7 వరకు నిర్వహించే జాతీయ స్థాయి క్యారమ్స్ పోటీలకు విజయనగరం పట్టణంలోని గాయత్రీ పాఠశాల విద్యార్థులు పాల్గొంటున్నారని విద్యాసంస్థల చైర్మన్ నరేంద్ర తెలిపారు. ఆదివారం అండర్-14 విభాగానికి ఎంపికైన వై.హరిత, జి.రమ్య మౌనికలను ఆయన అభినందించారు. క్రీడాకారులను జిల్లా క్యారమ్స్ క్రీడా సంఘం అధ్యక్షుడు అవనాపు విజయ్, జిల్లా ఒలింపిక్ అసోషియేషన్ కార్యదర్శి వేణుగోపాల్, అల్లు ఆదినారాయణ, కోచ్ అమర్‌నాధ్‌లు అభినందించారు.



మున్సిపాలిటీల్లో మెప్మా బజార్లు

సాలూరు రూరల్: జిల్లాలో మున్సిపాలిటీల్లో మెప్మా బజార్లు ఏర్పాటు చేయనున్నామని మెప్మా పీడీ ఎం.లక్ష్మునాయుడు ఆదివారం తెలిపారు. విజయనగరంలో ఈనెల 10 పది నుంచి 12 వరకు మున్సిపల్ కార్యాలయం ఎదుట మెప్మా బజారు ఏర్పాటు చేస్తున్నట్టు ఆయన తెలిపారు. ఈ బజారుకు సాలూరు, పార్వతీపురం, బొబ్బిలి, విజయనగరం మున్సిపాలిటీల నుంచి, నెలిమర్ల నగర పంచాయతీ నుంచి ఎస్‌హెచ్‌జీ మహిళా వచ్చి తమ వస్తువులను విక్రయించుకోవచ్చునన్నారు. ప్రతి నెల13న మెప్మాబజార్లు నిర్వహిస్తామన్నాని పీడీ చెప్పారు.



ఆంధ్రా, ఒడిశా సరిహద్దుల్లో ప్రత్యేక గస్తీ

పాచిపెంట, డిసెంబర్ 31: ఆంధ్రా, ఒడిశా సరిహద్దుల్లోని చెక్‌పోస్టుల వద్ద ప్రత్యేక గస్తీ ఏర్పాటు చేస్తున్నామని ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ శంభుప్రసాధ్ తెలిపారు. ఆదివారం పి.కోనవలస, ఎక్సైజ్ చెక్‌పోస్టును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లా శివలింగ పురం వద్ద చెక్‌పోస్టును నూతనంగా ఏర్పాటు చేస్తామన్నారు. చెక్‌పోస్టులకు పక్కా భవనాలు నిర్మిస్తామని చెప్పారు. 34మందిపై కేసులు నమోదు చేసి 1750 కేజీల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

రక్త సంబంధాలు



Panditi Meenakshi pavan
Senior Faculty

ప్రస్తుత పోటీ పరీక్షల్లో రక్తసంబంధాలపై మూడు లేదా నాలుగు ప్రశ్నలు తప్పనిసరిగా ఉంటున్నాయి. వివిధ ప్రశ్నల తీరును అభ్యర్థి సులువుగా అర్థంచేసుకొని స్పష్టమైన అవగాహన ఏర్పరచుకోవాలనే ఉద్దేశంతో ఈ టాపిక్‌కు సంబంధించి ఐదు విధాల ప్రశ్నలను, వివరణలను అందిస్తున్నాం. ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో అభ్యర్థి నూరు శాతం మార్కులు సాధించడానికి రక్త సంబంధాలపై (fundamentals) పూర్తి అవగాహన అవసరం. కొన్ని ముఖ్య ఫండమెంటల్స్‌ను ఈ దిగువ తెలియజేస్తున్నాం. అభ్యర్థి జాగ్రత్తగా అవగాహన చేసుకొని సమాధానాన్ని గుర్తించాలి.

ఫండమెంటల్స్

1. తల్లి సోదరుడు - మేనమామ
2. మేనమామ భార్య - అత్తయ్య
3. తండ్రి సోదరి - మేనత్త
4. మేనత్త భర్త - మామయ్య
5. భార్య లేక భర్త తండ్రి - మామగారు
6. భార్య లేదా భర్త తల్లి - అత్తగారు

ఈ ఆరు సంబంధాలు చాల జాగ్రత్తగా గుర్తుపెట్టుకోవాలి.

తండ్రి సోదరుడు - పెదనాన్న లేదా చిన్నాన్న
తల్లి లేదా తండ్రి కుమారుడు - సోదరుడు
తల్లి లేదా తండ్రి కుమార్తె - సోదరి
తల్లి లేదా తండ్రి ఏకైక కుమారుడు - అతనే (Himself)
తల్లి లేదా తండ్రి ఏకైక కుమార్తె - ఆమెనే (Herself)
తల్లి తల్లి - అమ్మమ్మ
తండ్రి తల్లి - నాయనమ్మ
తల్లి సోదరి - పెద్దమ్మ లేదా చిన్నమ్మ లేదా పినతల్లి
కుమారుని భార్య - కోడలు
కుమార్తె భర్త - అల్లుడు
మేనత్త లేదా మేనమామ కుమారుడు - కజిన్
మేనత్త లేదా మేనమామ కుమార్తె - కజిన్
భర్త లేదా భార్య సోదరి - వదిన లేదా మరదలు
భర్త సోదరుడు - బావ లేదా మరిది
భార్య సోదరుడు - బావమరిది
అన్న భార్య - వదిన
తమ్ముని భార్య - మరదలు
సోదరి భర్త - బావ
మా తాతగారి ఏకైక కుమారుడు - తండ్రి
చెపుతున్న వ్యక్తి పురుషుడు అయినప్పుడు సోదరి కొడుకు - మేనల్లుడు; సోదరి కూతురు - మేనకోడలు
చెపుతున్న వ్యక్తి స్త్రీ అయినప్పుడు సోదరుడి కుమారుడు - మేనల్లుడు; సోదరుడి కుమార్తె - మేనకోడలు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమారుడు - మనవడు
మేనల్లుడు లేదా మేనకోడలి కుమార్తె - మనుమరాలు

మోడల్ - 1

ఈ మోడల్‌కు సంబంధించిన ప్రశ్నలు డైరెక్ట్‌గా గాని అంటే ఫొటోలో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, పార్కులో ఉన్న వ్యక్తిని చూపిస్తూ, రోడ్డుపై వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ రేడియో వింటున్న వ్యక్తిని చూపిస్తూ అని ఈ విధంగా ఇన్ డైరెక్ట్‌గా గాని ఉంటాయి. కాబట్టి అభ్యర్థి చాల నిశితంగా పరిశీలిస్తూ అవగాహన చేసుకొని పూర్తిగా జాగ్రత్తగా సమాధానం గుర్తించాల్సి వుంటుంది.

1. ఫొటోలో గల ఒక వ్యక్తిని చూపిస్తూ అజయ్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు" అయిన అజయ్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) తండ్రి బి) కుమారుడు
సి) సోదరుడు డి) ఎవరూకాదు

సమాధానం : (బి)

వివరణ : ప్రశ్నలో అతను అంటే ఫొటోలోని వ్యక్తిగాను, నా అంటే చెపుతున్న వ్యక్తి అజయ్‌గాను భావించాలి.
అతను నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు
నా తల్లి భర్త అంటే అజయ్ తల్లికి భర్త అంటే అజయ్ తండ్రి.
నాతల్లి భర్త కుమార్తె అంటే అజయ్ తండ్రికి కుమార్తె అంటే అజయ్‌కు సోదరి
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుడు అంటే అజయ్ సోదరికి ఏకైక సోదరుడు అజయ్‌యే.
నా తల్లి భర్త కుమార్తెకు ఏకైక సోదరుని కుమారుడు అంటే అజయ్‌కు కుమారుడు
కాబట్టి ఫొటోలోని వ్యక్తి అజయ్‌కు కుమారుడు అవుతాడు.

2. అనిల్‌ను పరిచయం చేస్తూ సునీల్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు" అయితే సునీల్‌కు అనిల్ ఏమవుతాడు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) కజిన్

సమాధానం : (డి)

వివరణ : అతను అంటే పరిచయం అవుతున్న వ్యక్తి అనిల్
నా అంటే పరిచయం చేస్తున్న వ్యక్తి సునీల్.
నా తండ్రి తల్లి అంటే సునీల్ తండ్రికి తల్లి అంటే సునీల్‌కు నాయనమ్మ
నా తండ్రి తల్లి ఏకైన కుమార్తె అంటే సునీల్ నాయనమ్మకు కుమార్తె అంటే సునీల్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి ఏకైక కుమార్తెకు కుమారుడు అంటే సునీల్‌కు మేనత్త కుమారుడు అంటే కజిన్.
కాబట్టి సునీల్‌కు అనిల్ కజిన్ అవుతాడు.

3. రేడియో వింటున్న ఒక బాలుని చూపిస్తూ అవినాష్ ఇలా అంటున్నాడు, "అతను నా తల్లికి తల్లి కుమారునికి ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు" అయిన అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనల్లుడు బి) మనవడు
సి) సోదరుడు డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే రేడియో వింటున్న బాలుడు. నా అంటే చెపుతున్న వ్యక్తి అవినాష్.
నా తల్లి తల్లి అంటే అవినాష్ తల్లికి తల్లి అంటే అవినాష్ అమ్మమ్మ.
నా తల్లి తల్లి కుమారుడు అంటే అవినాష్ అమ్మమ్మకు కుమారుడు అంటే అవినాష్‌కు మేనమామ.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త అంటే అవినాష్ మేనమామకు ఏకైకసోదరి అనగా అవినాష్ తల్లికి భర్త అనగా అవినాష్‌కు తండ్రి.
నా తల్లికి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు అనగా అవినాష్ తండ్రికి కుమార్తె అనగా అవినాష్‌కు సోదరి.
నా తల్లి తల్లి కుమారుని ఏకైక సోదరి భర్త కుమార్తెకు కుమారుడు అంటే అవినాష్‌కు సోదరి కుమారుడు అంటే అవినాష్‌కు మేనల్లుడు.
అవినాష్‌కు రేడియో వింటున్న వ్యక్తి మేనల్లుడు అవుతాడు.

4. ఫొటోలో ఉన్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిశాంత్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త" అయితే నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) మామయ్య
సి) మేనల్లుడు డి) బావ

సమాధానం : (బి)

వివరణ : అతను అంటే ఫొటోలోని వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిశాంత్.
నా తండ్రి తల్లి అంటే నిశాంత్ తండ్రికి తల్లి అంటే నిశాంత్‌కు నాయనమ్మ.
నా తండ్రి తల్లి భర్త అంటే నిశాంత్ నాయనమ్మకు భర్త అంటే నిశాంత్‌కు తాతగారు.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుడు అంటే నిశాంత్ తాతగారికి ఏకైక కుమారుడు అంటే నిశాంత్‌కు తండ్రి.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి అంటే నిశాంత్ తండ్రికి సోదరి అంటే నిశాంత్‌కు మేనత్త.
నా తండ్రి తల్లి భర్తకు ఏకైక కుమారుని సోదరి భర్త అంటే నిశాంత్ మేనత్తకు భర్త అంటే నిశాంత్‌కు మామయ్య.
కాబట్టి నిశాంత్‌కు ఫొటోలోని వ్యక్తి మామయ్య అవుతాడు.

5. పార్కుకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ నిరంజన్ ఇలా అంటున్నాడు, "అతను నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త" అయిన పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) కుమారుడు డి) అల్లుడు

సమాధానం : (సి)

వివరణ: అతను అంటే పార్కుకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి నిరంజన్.
నా తండ్రి అత్త అంటే నిరంజన్ తండ్రికి అత్త అంటే నిరంజన్‌కు అమ్మమ్మ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్ అమ్మమ్మ భర్తకు ఏకైక కుమారుడు" అంటే నిరంజన్ తాతయ్యకు ఏకైక కుమారుడు అంటే నిరంజన్‌కు మేనమామ.
నా తండ్రి అత్త భర్తకు ఏకైక కుమారుని ఏకైక సోదరి భర్త అంటే నిరంజన్ మేనమామకు ఏకైక సోదరి భర్త" అంటే నిరంజన్ తల్లికి భర్త అంటే నిరంజన్‌కు తండ్రి.
అంటే నిరంజన్‌కు పార్కుకు వెళుతున్న వ్యక్తి తండ్రి ప్రశ్నలో పార్కుకు వెళుతున్న వ్యక్తికి నిరంజన్ ఏమవుతారు అని ఉంది. పార్కుకి వెళుతున్న వ్యక్తి నిరంజన్‌కు తండ్రి కాబట్టి అతనికి నిరంజన్ 'కుమారుడు' అవుతాడు.

రీజనింగ్

6. సినిమాకు వెళుతున్న ఒక వ్యక్తిని చూపిస్తూ సుష్మ ఇలా అంటున్నది. "అతను నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు". అయితే సుష్మకు సినిమాకు వెళుతున్న వ్యక్తి ఏమవుతారు?

ఎ) సోదరుడు బి) మేనల్లుడు
సి) బావ డి) కుమారుడు

సమాధానం : (ఎ)

వివరణ : అతను అంటే సినిమాకు వెళుతున్న వ్యక్తి నా అంటే చెపుతున్న వ్యక్తి సుష్మ.
నా తండ్రి అత్త అంటే సుష్మ తండ్రికి అత్త అంటే సుష్మకు అమ్మమ్మ.
నా తండ్రి అత్త ఏకైన కుమార్తె అంటే సుష్మ అమ్మమ్మకు ఏకైక కుమార్తె అంటే సుష్మకు తల్లి.
నా తండ్రి అత్త ఏకైక కుమార్తెకు భర్త అంటే సుష్మ తల్లికి భర్త అంటే సుష్మకు తండ్రి.
నా తండ్రి అత్త యొక్క ఏకైక కుమార్తెకు భర్త కుమారుడు అంటే సుష్మ తండ్రికి కుమారుడు అంటే సుష్మకు సోదరుడు అవుతాడు.

7. వేదికపై ఉన్న మహిళను పరిచయం చేస్తూ అనుపమ్ ఇలా అంటున్నాడు, "ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైన కుమారుడు" అయితే అనుపమ్‌కు వేదికపై ఉన్న మహిళ ఏమవుతారు?

ఎ) మేనకోడలు బి) సోదరి
సి) భార్య డి) కుమార్తె

సమాధానం : (సి)

వివరణ : ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ
నా అంటే చెపుతున్న వ్యక్తి అనుపమ్.
ఆమె కుమారునికి తండ్రి అంటే ఆమెకు భర్త.
ఆమె కుమారునికి తండ్రి నా తండ్రికి ఏకైక కుమారుడు.
ఆమెకు భర్త అనుపమ్ తండ్రికి ఏకైక కుమారుడు అంటే అనుపమే
ఆమెకు భర్త అనుపమే.
కాబట్టి అనుపమ్‌కు ఆమె అంటే వేదికపై ఉన్న మహిళ భార్య అవుతుంది.

8. ఒక మహిళను పరిచయం చేస్తూ మోహన్ ఇలా అంటున్నాడు, "ఆమె నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య" అయితే ఆ మహిళకు మోహన్ ఏమవుతాడు?

ఎ) మేనమామ బి) తాతగారు
సి) భర్త డి) మామగారు

సమాధానం : (డి)

వివరణ: ఆమె అంటే మహిళ. నా అంటే చెపుతున్న వ్యక్తి మోహన్.
నా తండ్రి భార్య అంటే మోహన్ తండ్రికి భార్య అంటూ మోహన్‌కు తల్లి.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుడు అంటే మోహన్ తల్లికి ఏకైక కుమారుడు అంటే మోహనే.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య అంటే మోహన్‌కు భార్య.
నా తండ్రి భార్యకు ఏకైన కుమారుని భార్య కుమారుడు అంటే మోహన్ భార్యకు కుమారుడు అంటే మోహన్ కుమారుడు.
నా తండ్రి భార్యకు ఏకైక కుమారుని భార్య కుమారునికి భార్య అంటే మోహన్ కుమారునికి భార్య అంటే మోహన్‌కి కోడలు. మోహన్‌కు ఆమె కోడలు అవుతుంది. ప్రశ్నలో ఆ మహిళకు మోహన్ ఏమవుతారు అని ఉంది. కాబట్టి ఆమెకు మోహన్ మామగారు అవుతారు.

9. విక్రమ్‌ను పరిచయం చేస్తూ ఉష ఇలా అంటున్నది, " అతను నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు" అయితే ఉషకు విక్రమ్ ఏమవుతాడు?

ఎ) కుమారుడు (బి) మేనల్లుడు
సి) అల్లుడు డి) మనుమడు

సమాధానం : (బి)

వివరణ: అతను అంటే విక్రమ్
నా అంటే చెబుతున్న వ్యక్తి
నా సోదరులలో ఒక సోదరుడు అంటే ఉష సోదరులలో ఒక సోదరుడు అంటే ఉషకు సోదరుడే
నా సోదరులలో ఒక సోదరునికి ఏకైక కుమారుడు అంటే ఉషకు సోదరుని కుమారుడు అంటే ఉషకు మేనల్లుడు.

అడ్మిషన్స్

ఎన్‌టిఆర్ హెల్త్ వర్సిటీ

విజయవాడలోని డాక్టర్ ఎన్‌టిఆర్ హెల్త్ యూనివర్సిటీ పిహెచ్‌డి కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.
విభాగాలు: మోడ్రన్ మెడిసిన్, డెంటల్ సైన్సెస్, ఆయుష్, ఫిజియోథెరపీ, నర్సింగ్, నేచురోపతి, అలైడ్ సైన్సెస్.
అర్హత: సంబంధిత విభాగంలో మాస్టర్స్ డిగ్రీ.
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్
చివరి తేదీ: 2018 జనవరి 20
చిరునామా: Convener, Ph.D. Admissions - 2017-18, Dr. NTR University of Health Sciences, Vijayawada.
వెబ్‌సైట్:http://ntruhs.ap.nic.in/Admissions/2017/phd/PhDNotification2017.htm

ఎఫ్‌టిఐఐ & ఎస్‌ఆర్‌ఎఫ్‌టిఐ జెఇటి-2018

కోల్‌కతాలోని ఫిల్మ్ & టెలివిజన్ ఆఫ్ ఇండియా(పుణె), సత్యజిత్‌రే ఫిల్మ్ & టెలివిజన్ ఇన్‌స్టిట్యూట్(కోల్‌కతా) సంయుక్త ఆధ్వర్యంలో వివిధ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతున్నాయి.

జాయింట్ ఎంట్రెన్స్ టెస్ట్(జెఇటి)-2018
ఫిల్మ్ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ & స్క్రీన్‌ప్లే రైటింగ్, సినిమాటోగ్రఫీ, ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & సౌండ్ డిజైన్, ఆర్ట్ డైరెక్షన్ & ప్రొడక్షన్ డిజైన్, యాక్టింగ్, ఫీచర్ ఫిల్మ్ స్క్రీన్‌ప్లే రైటింగ్, ప్రొడక్షన్ - ఫిల్మ్ &టెలివిజన్, యానిమేషన్ సినిమా.
టీవీ కోర్సులు
విభాగాలు: డైరెక్షన్ - ప్రొడక్షన్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా, ఎలక్ట్రానిక్ సినిమాటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, సౌండ్ రికార్డింగ్ & టెలివిజన్ ఇంజనీరింగ్, ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా మేనేజ్‌మెంట్, రైటింగ్ ఫర్ ఎలక్ట్రానిక్ & డిజిటల్ మీడియా.
దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 25
వెబ్‌సైట్: http://www.ftiindia.com/admission.html

Define population and community

Jr. Inter Botany



Y.Somaprasad Reddy
Senior Faculty

CHAPTER-13

ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. **Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?**

Ans. Some soil or sediment is present in secondary succession.

2. **Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?**

Ans. Lichens are pioneer species.

3. **Give any two examples of xerarch succession.**

Ans. Newly cooled larva, bare rock, desert.

4. **Name the type of land plants that can tolerate the salinities of the sea.**

Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. **Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.**

Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. **Define population and community.**

Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.
Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. **Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?**

Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.
2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. **Hydrophytes show reduced xylem. Why ?**

Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. **What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?**

Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.
Hydrophytes are 5 types based on the way of developing in water.
1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.
2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.
3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia
4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria
5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. **Enumerate the morphological adaptations of hydrophytes.**

Ans. Morphological adaptations in hydrophytes :
1) Roots may be absent or poorty developed.
2) In some plants submerged leaves compensate for roots.
3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots are well developed with distinct root caps.
4) In some plants, root caps are replaced by root pockets.
5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.
6) Stem is long, slender and flexible.
7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.
8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. **List out the anatomical adaptations of hydrophytes.**

Ans. Anatomical Adaptations :
1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.
2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.
3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.
4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).
5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.
6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.
7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.

4. **Write a brief account on classification of xerophytes.**

Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes. Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.
1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus
2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and store in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.
Eg : (a) Root succulents - Asparagus;
(b) Stem succulents - Opuntia;
(c) Leaf succulents - Bryophyllum, Aloe
3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. **Enumerate the morphological adaptations of xerophytes.**

Ans. Morphological adaptations in xerophytes :
1) Roots are long with extensive branching spread over wide areas.
2) Root hairs and root caps are very well developed.
3) Stems are usually covered by hairs and or waxy coatings.
4) Stems are stunted, woody, hard and covered with thick bark.
5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. **Give in detail the anatomical adaptations shown by xerophytes.**

Ans. Anatomical adaptations :
1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.
2) Epidermal cells are thick walled and may have silica crystals.
3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.
4) Leaves and stem of Calotropis consists of waxy coating.
5) Stomata are generaly confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.
6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.
7) Mechanical tissues are very well developed.
8) Vascular tissues are very well developed.

Scholarship Alert

Lok Sabha Research Fellowships 2018-19

Category: National
Description: To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.
Eligibility: The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.
Prizes & Rewards: INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.
Last Date to Apply: January 10, 2018
Application: Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.
Short Source URL: http://www.b4s.in/AJ/LSR3

Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

Category: National
Description: Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.
Eligibility: Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.
Prizes & Rewards: Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.
Last Date to Apply: January 15, 2018
Application: Application can be submitted online.
Short Source URL: http://www.b4s.in/AJ/VTM1

Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



Category: National
Description: Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.
Eligibility: Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.
Prizes & Rewards: Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.
Last Date to Apply: January 15, 2018
Application: Applications can be made online only.
Short Source URL: http://www.b4s.in/AJ/HAS3

Courtesy: www.buddy4study.com

ముగిసిన పోలీస్ క్రికెట్ టోర్నమెంట్

కురుపాం రూరల్, డిసెంబర్ 31 : గత కొన్ని రోజులుగా కురుపాం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్ ఆదివారంతో ముగిసింది. సోషల్ రెస్పాన్సిబిలిటీలో భాగంగా ఎస్‌ఐ వి.బాలాజీరావు నిర్వహించిన టోర్నమెంట్‌లో కురుపాం జట్టు విన్నర్‌గా చెరువుకొమ్మవలస జట్టు రన్నర్‌గా నిలిచారు. గెలిచిన జట్లలకు ఆదివారం బహుమతి ప్రదానం చేశారు. కార్యక్రమంలో పలువురు కురుపాం ప్రముఖులు పాల్గొన్నారు.


బహుమతితో విజేతలు

దుమ్ము రేగుతోంది..!

▸▸ భారీ వాహనాల రాకపోకలు ▸▸ ప్రయాణికులకు తప్పని ఇక్కట్లు

గరుగుబిల్లి, డిసెంబర్ 31 : మండల ప్రధాన రహదారి మార్గంలో ప్రయాణిస్తున్న భారీ వాహనాలు దుమ్ము రేపుతున్నాయి. ఉల్లిభద్ర ప్రధాన రహదారి నుంచి రావుపల్లి వరకు రహదారి విస్తరణ పనులు నిర్వహిస్తున్నారు. రహదారికి అవసరమైన సామగ్రిని వేరే ప్రాంతం నుంచి నిర్మాణాలకు అధిక వాహనాలతో నిత్యం తరలింపు జరుగుతున్నాయి. ఈ వాహనాల రాకపోకలతో రహదారులపై ఉన్న దుమ్ము, ధూళి రేగడంతో ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యం నెలకొంది. వీటితో పాటు అధికంగా భారీ క్వారీ వాహనాలు మితి మీరిన వేగంతో ప్రయాణించడంతో ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ఒకవైపు దుమ్ము, ధూళి, మరోవైపు భారీ వాహనాలు నిత్యం వేగంగా వెళ్లడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నా రు. రాత్రి, పగలు అన్న తేడా లేకుండా ప్ర యాణించడంతో ఏ సమయంలో ప్రమాదం సంభవిస్తుందోనన్న ఆందోళనలో ఉన్నారు. వాహనాలను అదుపు చేయాల్సిన అధికా రులు తమకు ఏమీ పట్టనట్టుగా వ్యవహరించడంతో అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలను అతిక్రమించి భారీగా క్వారీ సామగ్రిని తరలిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. ప్రస్తుతం ఈ మార్గం గుండా ప్రయాణించాలంటే ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని భారీ వాహ నాల రాకపోకలను నియంత్రించాలని పలువురు కోరు తున్నారు.


ప్రధాన రహదారి మార్గంలో రేగుతున్న దుమ్ము, ధూళి

ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలి

▸▸ కొండ శిఖర గిరిజనులకు రగ్గులు పంపిణీ


గిరిజనులకు రగ్గులు అందజేస్తున్న దృశ్యం

వనకాబడి (కొమరాడ), డిసెంబర్ 31 : ప్రతి ఒక్కరూ సేవాభావం అలవర్చుకోవాలని సత్యసాయి జిల్లా సంఘం అధ్యక్షుడు మోహనరావు పిలుపునిచ్చారు. ఆదివారం కొండశిఖర గిరిజన గ్రామం వనకాబడిలో సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గిరిజనులకు రగ్గులు పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎదుటవారి పట్ల ప్రేమ, దయ, కరుణ కలిగి ఉండాలన్నారు. ఈకార్యక్రమానికి హాజరైన ఎంపీటీసీ సభ్యురాలు వప్పంగి లావణ్యలత మాట్లాడుతూ సత్యసాయి సేవాసమితి వారు రెండు కిలో మీటర్లు కాలినడకన కొండపై ఉన్న గ్రామానికి చేరుకుని పేద గిరిజనులకు చలి కాలంలో రగ్గులు అందించడం హర్షణీయమన్నారు. సేవా సమితి వారు చూపిస్తున్న ప్రేమ, అభిమానం మరింత మందికి ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో మండలశాఖ నిర్వాహకులు నంగిరెడ్డి ఉమామహేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణ పనులు వేగవంతం చేయండి


మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ఎంపీడీవో పార్వతి

గరుగుబిల్లి, డిసెంబర్ 31 : స్వచ్ఛభారత్‌లో భాగంగా గ్రామాల్లో చేపడుతున్న వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని ఎంపీడీవో జి.పార్వతి కోరారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలను ఆమె పరిశీలించారు. మండలంలోని 21 పంచాయతీల్లో 8 వేల నిర్మాణాలకు ప్రతిపాదనలు చేశామని, ఇప్పటికే తొలి విడతగా 6286, రెండవ విడతగా 2896 మరుగుదొడ్లకు చెల్లింపులు చేశామని తెలిపారు. నిర్మించిన వాటికి విధిగా ఎప్పటికప్పుడు జియోట్యాగింగ్ చేయాలన్నారు. లబ్ధిదారులకు అసౌకర్యం కలగకుండా ప్రత్యేక దృష్టి సారించాల న్నారు. ఫిబ్రవరి 15 నాటికి అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్ల ఆవశ్యకతను తెలుసుకోవాలన్నారు. పరిశీలనలో ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ కె.రాహుల్, గ్రామ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

పసర వైద్యులకు శిక్షణ


శిక్షణ పొందుతున్న పసర వైద్యులు

బొడ్డమానుగూడ (కురుపాం రూరల్), డిసెంబర్ 31 : బొడ్డమానుగూడ గ్రామంలోని వనమూలికా ఔషధ కేంద్రంలో 30 మంది పసర వైద్యులకు ఆదివారం శిక్షణ కార్యక్రమం జరిగింది. పసర వైద్యుల సంఘం అధ్యక్షుడు బిడ్డిక భాస్కరరావు లయ అనే స్వచ్ఛంద సంస్థ వద్ద శిక్షణ పొందిన అనంతరం తాను మిగిలిన వైద్యులకు శిక్షణ ఇచ్చారు. వనమూలిలకను గుర్తించడం, ఔషధ గుణాలు గల భాగాలను సేకరించడం, భద్రపరచడం, లేహ్యం, పౌడరు, టానిక్‌ల తయారీ, నిల్వ, మందుల వినియోగంపై శిక్షణ నిర్వహించారు. ఆయుర్వేద వైద్యంకు అవసరమైన అన్ని రకాల వనమూలికలు కురుపాం ఏజెన్సీలో ఉన్నాయని, సీజనల్‌గా వాటిని భద్రపరుచుకుని ఏడాది పొడవునా వినియోగించుకోవాలని సూచించారు.

నేడు చిరుధాన్యాల అమ్మక కేంద్రం ప్రారంభం

తోటపల్లి (గరుగుబిల్లి), డిసెంబర్ 31 : పార్వతీపురం శ్రీవెంకటేశ్వర కళామందిర ప్రాంగణంలో సోమవారం చిరుధాన్యాల అమ్మక కేంద్రం ప్రారంభించనున్నట్లు జట్టు సంస్థ వ్యవస్థాపకుడు డాక్టర్ డి.పారినాయుడు తెలిపారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో ఇప్పటికే చిరుధాన్యాలతో తయారు చేసిన ఉత్పత్తి కేంద్రాలను ప్రారంభించామని తెలిపారు. ఈ కార్యక్ర మానికి పార్వతీపురం ఐటీడీఏ పీవో డాక్టర్ జి.లక్ష్మీశ, ఆర్డీవో బి.సుదర్శనదొరలు హాజరవుతున్నారన్నారు.

స్వచ్ఛతపై కళారూపాల సీడీ ఆవిష్కరణ

గజపతినగరం రూరల్ డిసెంబరు 31: తెలుగువారి ఆత్మ గౌరవం కాపాడాల్సిన అవసరం మన కర్తవ్యమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత బొంతలకోటి శంకరరావు రూపొందించిన ఆరుబయటవద్దు - మరుగుదొడ్డి ముద్దు వీడియో సీడీని విశాఖలో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమంలో ఆదివారం ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పాటి అశ్రద్ధతో జీవితాలు నరక ప్రాయంగా మారుతున్నాయన్నారు. పాటలు, కళారూపాలు ద్వారా ప్రజలను మరింత చైతన్యవంతానికి ఈసీడీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇటువంటి ప్రయత్నం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న శంకరరావును ప్రభుత్వం తరపున సత్కరించారు. బొంతల కోటి శంకరరావు మాట్లాడుతు ఈసీడిలో స్వచ్ఛభారత్, ఓడీఎఫ్ ప్రాదాన్యత, పర్యావరణం, పరిశుభ్రతలో ప్రజలను భాగస్వాములను చేయాలని రూపొందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.


సీడీని ఆవిష్కరిస్తున్న విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తదితరులు

పిల్లలతో తల్లిదండ్రులు స్నేహంగా మెలగాలి


హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు


నృత్యం చేస్తున్న చిన్నారులు

పెదమేరంగి (జియ్యమ్మవలస), డిసెంబర్ 31 : పిల్లల విషయంలో తల్లిదండ్రులే కీలకమని తిరుమలసాయి విద్యా నికేతన్ ప్రధానోపాధ్యాయులు బీవీఎన్ వరప్రసాద్ అన్నారు. ఆదివారం పాఠశాల గౌరవ సలహాదారు రౌతు వెంకటరమణ ఆధ్వర్యంలో పిల్లల వికాసంలో తల్లిదండ్రుల పాత్ర అనే అంశంపై విద్యార్థుల తల్లిదండ్రులతో అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పిల్లల వికాశంలో తల్లిదండ్రుల భాగస్వామ్యం గూర్చి వక్తలు ప్రసంగించారు. పిల్లలు ఇంటికి వచ్చాక చదువుపై ఒత్తిడి చేయక వారితో స్నేహంగా, ఆప్యాయతతో మెలగాలన్నారు. వారి ఇష్టాలను గౌరవించి వారి ప్రతిభను గుర్తించాలన్నారు. పిల్లల భవిష్యత్తుకు ప్రోత్సహించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో అకడమిక్ అడ్వైజర్ పి.సంతోష్ కుమార్, జి.ఉమామహేశ్వరరావు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

జన్మభూమిని విజయవంతం చేయండి

గుమ్మలక్ష్మీపురం, డిసెంబర్ 31 : జనవరి 2వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరగనున్న జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని మండల ప్రత్యేకాధికారి, పార్వతీపురం ఆర్డీవో బి.సుదర్శనదొర కోరారు. ఆదివారం గుమ్మలక్ష్మీపురంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులతో సమావేశం ఏర్పాటుచేశారు. ఎంపీడీవో, తహసీల్దార్ నాయకత్వంలో రెండు బృందాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ బృందాలు తమకు కేటాయించిన గ్రామ పంచాయతీల్లో గ్రామసభలు నిర్వహించాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యతలపై వివరించడం, పెన్షన్లు, రేషన్‌కార్డులు మంజూరుకు వినతులు స్వీకరించడం, ప్రజల సమస్యలు తెలుసుకోవడం, వాటి పరిష్కారంపై దృష్టి పెట్టాలన్నారు. ఈ సమావేశంలో ఎంపీడీవో ఉమామహేశ్వరి, తహసీల్దార్ రమణ, తదితర శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గరుగుబిల్లి, డిసెంబర్ 31 : ఈనెల 2 నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జి.పార్వతి తెలిపారు. ఆదివారం ఆమె విలేఖరులతో మాట్లాడుతూ మండలంలోని 26 పంచాయతీలకు సంబంధించి జన్మభూమి నిర్వహణకు రెండు టీములుగా విభజించామని తెలిపారు. ఎంపీడీవో, మండల తహసీల్దార్ పర్యవేక్షణలో నిర్వహించే గ్రామసభలకు సంబంధిత అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలన్నారు. 2న లఖనాపురం, రావివలస, 3న నాగూరు, చిలకాం, సుంకి, సంతోషపురం, 4న ఉద్దవోలు, మరుపెంట, 5న గిజబ, తోటపల్లి, కొత్తూరు, కొత్తపల్లి, 6న గొట్టివలస, శివ్వాం, చినగుడబ, వల్లరిగుడబ, 8న రాయిందొరవలస, పెదగుడబ, గరుగుబిల్లి, 9న పెద్దూరు, ఉల్లిభద్ర, 11న మార్కొండపుట్టి, బీవీ పురం పంచాయతీల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. సంబంధిత గ్రామ ప్రజలు తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అర్హత గల వారు పింఛన్లు, గృహాలకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

యూటీఎఫ్ కేలండర్ ఆవిష్కరణ

గజపతినగరం రూరల్, డిసెంబరు 31: ఐక్య ఉపాధ్యాయ సంఘం (యూటీఎఫ్) ఆంధ్రప్రదేశ్ నూతన కాలెండర్‌తో పాటు డైరీని ఎంఈవో ఎస్. విమలమ్మ ఆదివారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై యూటీఎఫ్ నిరంతర పోరాటాలు చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తోందన్నారు. అటువంటి సంఘం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు జి.వి.నారాయణ, అల్లు.శంకరరావు, వి.బంగార్రాజు, , ఎ.వి.రవికుమార్, ఆర్. మురళీ తదితరులు పాల్గొన్నారు.



కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో విమలమ్మ

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 2, 3



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.



మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.



సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.



మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

పారదర్శక పాలనే లక్ష్యం

ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్తా

సోలార్ వినియోగంలో దేశంలోనే మూడో స్థానం

పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

'ఆంధ్రజ్యోతి'తో కలెక్టరు వివేక్‌యాదవ్



కలెక్టర్ వివేక్‌యాదవ్

(విజయనగరం-ఆంధ్రజ్యోతి/కలెక్టరేట్)

పారదర్శక పాలనే తన లక్ష్యమని, అవినీతి లేని పాలన అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నానని, కొత్త ఏడాదిలో కూడా ఇదే లక్ష్యంతో పనిచేస్తానని కలెక్టర్ వివేక్‌యాదవ్ చెప్పారు. జిల్లాకు వచ్చినప్పటి నుంచి విభిన్న కార్యక్రమాలు చేపడుతూ ముందుకెళ్తున్న ఆయన మరుగుదొడ్ల నిర్మాణాన్ని ఉద్యమ స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లారు. కేంద్రం చేత శభాష్ అనిపించుకున్నారు. ఉపాధి పనుల్లోనూ ప్రగతి చూపి ఉత్తమ ప్రశంస పొందారు. ఎక్కడ పనిచేసినా తనకంటూ ఓ గుర్తింపును తెచ్చుకుంటున్న కలెక్టర్ కొత్త ఏడాదిలో జిల్లా అభివృద్ధికి పెట్టుకున్న లక్ష్యాలను 'ఆంధ్రజ్యోతి' ముఖాముఖిలో చెప్పారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

● అవినీతి లేకుండా చేయగలిగితే అభివృద్ధి వేగవంతం అవుతుంది. అవినీతి లేని పాలన అందించడమే నా లక్ష్యం. ఇప్పటికే ప్రభుత్వం టోల్‌ఫ్రీ నెంబరు 1100 ఏర్పాటు చేసింది. ఎక్కడైనా, ఎవరైనా లంచం అడిగితే, నేరుగా ఫిర్యాదు చేయవచ్చు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయికి చేర్చేందుకు ఆయా శాఖాధికారులు అంకితభావంతో పనిచేయాలి. శాఖల పనితీరుకు గ్రేడింగ్ ఇస్తాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలను సమర్థంగా ప్రజలకు చేర వేసేందుకు తీవ్రస్థాయిలో కృషి చేస్తున్నాం. ప్రధానంగా విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమ రంగాల అభివృద్ధికి వచ్చే ఏడాదిలో చర్యలు చేపడతాం.

● గత ఏడాదిలో భోగాపురం ఎయిర్‌పోర్టు భూసేకరణ దాదాపు పూర్తి చేశాం. ఓడీఎఫ్ కింద మరుగుదొడ్ల నిర్మాణం, గిరిజన విశ్వవిద్యాలయం, పతంజలి సంస్థ ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. పాఠశాలల్లో డ్రాపౌట్స్ నిర్మూలన, గిరిజన గ్రామాల్లో సైతం మలేరియా మరణాలు పూర్తిగా తగ్గేలా కృషి చేశాం. జిల్లా కేంద్రంతో పాటు ఏజెన్సీ ప్రాంత ప్రజలకు సేవలు అందించాలని భావించి పార్వతీపురం ఐటీడీఏలో గ్రీవెన్స్ నిర్వహిస్తున్నాం.

● జిల్లాలో చంద్రన్న బాటలో భాగంగా 340 కిలోమీటర్ల పరిధిలో సీసీ రోడ్లు నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఈ లక్ష్యాన్ని మించి 400 కిలోమీటర్లు చేశాం. రెండో దశలో ఇప్పటి వరకూ 150 కిలోమీటర్లు పూర్తి చేశాం. రానున్న కొద్ది నెలల్లో శతశాతం సీసీరోడ్ల నిర్మాణం పూర్తిచేస్తాం. లింక్ రోడ్లుపై ప్రత్యేక దృష్టి పెట్టి ఈ దిశగా చర్యలు తీసుకున్నాం.

● ఖరీఫ్ రుణాలు లాగే రబీలో కూడా రుణాలు ఇచ్చి సాగు విస్తీర్ణం పెంచేందుకు దృష్టి కేంద్రీకరించాం. తోటపల్లి ప్రాజెక్టు పూర్తి చేయడంతో పాటు, ఎన్టీఆర్ జలసిరి కింద జిల్లాకు 2,500 బోర్లు మంజూరయ్యాయి. వీటి ద్వారా సాగునీటి వనరులు పెంచేందుకు చర్యలు తీసుకుంటాం. ఉద్యాన పంటలు కూడా అధికంగా సాగు చేయించేందుకు ప్రయత్నిస్తాం.

> స్వచ్ఛభారత్‌లో గుర్తింపు.. ఆదర్శ గ్రామాల అభివృద్ధిలో జాతీయ గుర్తింపు.. గ్రామ పంచాయతీల అభివృద్ధిలో జాతీయ గుర్తింపు. పౌర సరఫరాల్లో పారదర్శకతకు గుర్తింపు... ఇలా అన్నింటా ముందున్నాం. మరిన్ని రంగాల్లో గుర్తింపునకు కృషి చేస్తాం. అలాగే 2018లో అవినీతి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేకంగా కృషి చేస్తాం. సంప్రదాయ ఇంధన వనరుల వినియోగానికి పెద్దపీట వేయాలి. ముఖ్యంగా సోలార్ విద్యుత్ రంగాన్ని మరింతగా అభివృద్ధి పర్చాలి. ఇప్పటికే దేశంలో మూడో స్థానంలో ఉన్నాం. దీనిని మొదటి స్థానానికి తీసుకు వెళ్లేందుకుప్రయత్నం చేస్తాం.

● ప్రధాని మోదీ పిలుపుమేరకు న్యూ ఇండియాలో దేశంలోని 115 జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా గుర్తించారు. ఇందులో విజయనగరం జిల్లాకు చోటు దక్కింది. దీనివల్ల కేంద్రం ద్వారా వచ్చే నిధులు పెరుగుతాయి. అభివృద్ధి వేగవంతం అవుతుంది. ప్రధానంగా పాఠశాలల్లో విద్యార్థుల డ్రాపౌట్ సంఖ్య తగ్గించడం, పిల్లలకు పౌష్టికాహారం అందించడంపై దృష్టిపెడతాం. రహదారుల విస్తరణ, సాగునీటి వనరుల పెంపు, ఉపాధి ద్వారా జీవన ప్రమాణాల అభివృద్ధి అంశాలపై దృష్టి పెట్టాం.

● వచ్చే ఏడాదిలో పర్యటక రంగంపై దృష్టి పెడతాను. జిల్లాలో ప్రత్యేక ప్యాకేజీ నిధులతో పర్యాటక రంగ అభివృద్ధికి చొరవ తీసుకుంటాం. ప్రధానంగా తాటిపూడి, విజయనగరం కోటతో పాటు వివిధ పర్యాటక ప్రాంతాల అభివృద్ధికి కూడా చర్యలు తీసుకుంటున్నాం. తాటిపూడిలో కాటేజీకి పక్కా రహదారి నిర్మిస్తాం. విజయనగరం పెద్దచెరువు చుట్టూ పచ్చదనం పెంచేందుకు ప్రహరీ నిర్మిస్తున్నాం. అలాగే చింతపల్లి వద్ద కూడా అభివృద్ధి చేస్తాం.

● రహదారులు, మంచినీటి పథకాల పనులకు కేటాయించిన నిధులు పూర్తి చేశారు. పెద్దప్రాజెక్టుల పనులు నెమ్మదిగా జరుగుతున్నాయి. వేగవంతం చేసేందుకు 2018లో కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశాం.

● పిల్లలు చక్కగా చదువుకోవాలి. అలాగే మంచి పౌష్టికాహారం అందజేయాల్సిన బాధ్యత వుంది. పిల్లలు బాగా చదివితే, సమాజం అభివృద్ధి చెందుతుంది. ఈ దిశగా అందరిలోనూ చైతన్యం రావాలి. పౌష్టికాహారం విషయంలో కూడా కీలకంగా దృష్టి కేంద్రీకరిస్తాం.

● గ్రామాల నుంచి అధిక స్థాయిలో వలసలు వెళుతున్నారు. అరికట్టేందుకు నూతన సంవత్సరంలో చర్యలు తీసుకుంటాం. గ్రామాల అభివృద్ధికి ప్రణాళికాయుతంగా ముందుకెళ్తాం. ఇటీవల కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మిషన్ అంత్యోదయలో భాగంగా ఉత్తమ పంచాయతీలను ప్రకటించింది. ఇందులో 9, 10, 13, 15వ స్థానాల్లో మన జిల్లా పంచాయతీలున్నాయి. ఈ విధంగా రాష్ట్ర స్థాయిలోనే కాకుండా కేంద్ర స్థాయిలో గుర్తింపుపొందాం. జీవనోపాధి కల్పనపై మరింత దృష్టి సారిస్తాం. ప్రతి గ్రామ పంచాయతీ ఉత్తమ పంచాయతీగా తీర్చిదిద్దాలన్నదే సంకల్పం. ఉపాధి హామీలో జాతీయ గుర్తింపు.

నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం

రోడ్డు ప్రమాదాల అదుపునకు చర్యలు: ఎస్పీ పాలరాజు



ఎస్పీ పాలరాజు

విజయనగరం (ఆంధ్రజ్యోతి): విజయనగరాన్ని వచ్చే ఏడాదిలో నేర రహిత జిల్లాగా తీర్చిదిద్దుతావని, మహిళాలపై అఘాయిత్యాలు జరగకుండా పకడ్బందీ చర్యలు తీసుకుంటానని, రోడ్డుప్రమాదాలను అదుపు చేస్తానని ఎస్పీ జి.పాలరాజు చెప్పారు. జిల్లాలో బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి తనదైన శైలిలో శాఖలో ప్రక్షాళన చేస్తూ ముందుకెళ్తున్న ఆయన నేరాల అదుపునకు విశేషమైన చర్యలు తీసుకున్నారు. తీవ్రమైన నేరాలు చేసిన వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తూ బాధితులకు బాసటగా నిలుస్తున్నారు. కొత్త ఏడాదిలో జిల్లా ప్రజల భద్రతకు ఎలాంటి చర్యలు తీసుకోబోతున్నారో 'ఆంధ్రజ్యోతి' ముఖాముఖిలో చెప్పారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే..

● నేరాల అదుపుచేసేందుకు ఇతర శాఖల అధికారులు, ప్రజల సహకారంతో కృషి చేస్తాం. కేసుకన్నా.. కౌన్సిలింగే మిన్న... అన్న విషయాన్ని అందరూ తెలుసుకోవాలి. నేరస్తులను నేర ప్రవృత్తికి దూరం చేసేందుకు ప్రయత్నిస్తున్నాం. 2018లో నేరాలు తగ్గించేందుకు సహచర అధికారులతో కలసి పలు మార్గదర్శకాలు, ప్రణాళికలు రూపొందించాం.

● రాష్ట్రంలో ఈ ఏడాదిలో జరిగిన రోడ్డుప్రమాదాల్లో జిల్లా రెండో స్థానంలో నిలిచింది. దీనికి కారణం రేష్ డ్రైవింగ్, మద్యం తాగి వాహనం నడపటం, మైనర్లు వాహనాలు నడపడమే. వీటిపై దృష్టిసారించి డ్రంక్ అండ్ డ్రైవ్‌ను విస్తృతంగా చేపడుతున్నాం. జిల్లాలో ఎప్పుడూ లేని విధంగా 2017లో 1384 కేసులు నమెదుచేసి కొంతమందిని జైలు కూడా పంపించాం. దీంతో కొంతవరకు తాగి వాహనం నడిపే వారిసంఖ్య తగ్గింది. లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపినవారు, అవగాహన లేకుండా వాహనాలు నడిపే మైనర్లను గుర్తించి వారి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తున్నాం. రోడ్లు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి మహిళలను, పాదచారులను ఇబ్బందులకు గురిచేస్తున్న వారిపై గణనీయంగా కేసులు నమోదు చేశాం.


> 2018లో స్టూడెంట్స్‌తో మమేకమై వారికి నేరాలపై అవగాహన కల్పిస్తాం. యువత పెడదోవ పట్టకుండా ఉండటానికి మా వంతుగా కృషి చేస్తాం. కాలేజీలు, బస్‌స్టాండ్‌లు, రైల్వే స్టేషన్, సినిమాహాళ్లు, ఇతర జన సందోహం ఉన్న చోట మఫ్టీలో 'షీ' టీమ్స్ ఏర్పాటు చేస్తాం.

● క్రైం రేటు తగ్గాలంటే మార్పు మన ఇంటినుంచే మొదలవ్వాలి. మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడినా, ఈవ్‌టీజింగ్‌లకు పాల్పడిన తల్లిదండ్రుల పెంపకంలో లోపం అయినా ఉండాలి లేదా, సామాజిక మాధ్యమాల ప్రభావం అయినా ఉండాలి. ప్రస్తుతం ఈరెండే నేరాలకు ప్రధానాంశాల అవుతున్నాయి. కౌన్సిలింగ్ ఇచ్చి వారిలో సత్‌ప్రవర్తన తీసుకురావటానికి ప్రయత్నిస్తున్నాం. తల్లి, చెల్లిని ప్రేమించిన వారు మహిళలపై అఘయిత్యాలకు, వేధింపులకు పాల్పడరు. ఈ విషయాన్ని యువతకు గుర్తు చేయాలి.

● జిల్లాలో క్రైం రేటు తగ్గించేందుకు 2018లో పూర్తిస్థాయి ఆధునిక టెక్నాలజీతో నేరాలను అదుపుచేస్తాం. ఇందులో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఏపి ఫైబర్‌నెట్ ద్వారా 722 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం. ప్రజలు, వ్యాపార, వర్తక, వాణిజ్య వేత్తల సహాయ సహకారాలతో మరో 1500 సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ప్రణాళికలు రూపొం దిస్తున్నాం. వీటి వల్ల నేరస్తుల కదలికలు ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు వీలుగా ఉంటుంది.

● లారీలు, కార్లు దొంగతనాలకు గురికాకుండా ఉండేందుకు వాటికి జీపీఎస్ సిస్టం ఏర్పాటు చేస్తున్నాం. 2018 చివరి నాటికి రోడ్డుప్రమాదాలు, మహిళలపై దాడులు తగ్గిస్తాం. జిల్లా ప్రజలకు కొత్త ఏడాది శుభాకాంక్షలు తెలిపారు.

చికెన్ ధరలు



	బాయిలర్	వెన్‌కాబ్
రిటైల్‌ధర	98	87
స్కిన్	166	143
స్కిన్‌లెస్	176	168



365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మనకిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్ధకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసినవారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం


2.horse

3. घोड़ा



సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ



పొడుపు కథలు


పళ్లున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ

పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.



జంబ్లింగ్‌వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....


జవాబులు


1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS

సూక్తి

జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

\- సర్వేపల్లి రాధాకృష్ణన్





పార్కుకు పర్యాటక కళ!

తరలివస్తున్న ప్రకృతి ప్రేమికులు

తోటపల్లి (గరుగుబిల్లి), డిసెంబరు 31: తోటపల్లి సాగునీటి ప్రాజెక్టు కుడిమట్టి కట్ట ప్రాంతంలో పార్వతీపురం ఐటీడీఏ నిర్మించిన పార్కుకు పర్యాటక కళ సంతరించుకుంది. పార్కు ఆకర్షణీయంగా ఉండటంతో నలుమూలల నుంచి ప్రకృతి ప్రేమికులు తరలివస్తున్నారు. ఆదివారం సెలవు దినం కావడంతో పలు పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులు రావడంతో పార్కు కళకళలాడింది. ఈ ప్రాంతానికి తగిన గుర్తింపు లభించేలా ఐటీడీఏ పీవో డాక్టర్ లక్ష్మీశ ప్రత్యేక దృష్టిసారించి, అవసరమైన నిర్మాణాలు చేపట్టడంతో పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ప్రధాన రహదారికి ఆనుకుని పార్కు ఉండటంతో మరింత కలిసొచ్చే అంశంగా చెప్పవచ్చు. కొద్ది రోజుల్లో మిగిలిన పనులతో పాటు బోటు షికారు పనులు పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్టు అధికారులు చెబుతున్నారు. అలాగే తినుబండారాలు తయారు చేసిన దుకాణం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని అన్నారు.




పార్కులో సందడి చేస్తున్న విద్యార్థినీ, విద్యార్థులు

జిల్లావాసులకు 'నూతన' శుభాకాంక్షలు

విజయనగరం (ఆంధ్రజ్యోతి), డిసెంబరు 31: కాల గర్భంలో 2017వ సంవత్సరం కలిసిపోతుంది. 2018వ సంవత్సరానికి స్వాగతం పలికేందుకు జిల్లా వ్యాప్తంగా ఏర్పాట్లు చేస్తున్నారు. మిత్రులను, రాజకీయ నాయకులను, అధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు సిద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లావాసులకు నూతన సంవత్సరంలో మేలు చేకూరాలని ప్రజాప్రతినిధులు, అధికారులు కోరుతున్నారు.

● కేంద్ర మంత్రి అశోక్ గజపతిరాజు




జిల్లా ప్రజలకు కేంద్ర రాష్ట్ర పౌర విమానయాన శాఖ మంత్రి పూసపాటి అశోక్ గజపతి రాజు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్టు తెలిపారు.

● మంత్రి గంటా శ్రీనివాసరావు

ప్రజలంతా 2018లో సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి గంటా శ్రీనివాసరావు ఆకాంక్షించారు. జిల్లా ప్రజలు అనుకున్న ఆశయాలు, లక్ష్యాలు సాధించేలా అన్ని విధాలా ఈ ఏడాది శుభం చేకూరాలని కోరారు.

● మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు



రాష్ట్ర మంత్రి సుజయ్‌కృష్ణ రంగారావు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం, జిల్లా ప్రజలకు ఈ ఏడాది అన్ని విధాలా శుభం చేకూరేలా చూడాలని భగవంతుడిని కోరారు.

● జడ్పీ చైర్‌పర్సన్ స్వాతీరాణి



జిల్లా ప్రజలకు సకల శుభాలు చేకూర్చి, ఐశ్వర్యాభివృద్ధి చేకూరాలని భగంవతుడిని ప్రార్థిస్తున్నట్టు జడ్పీ చైర్‌పర్సన్ శోభా స్వాతీరాణి తెలిపారు. జిల్లా అభివృద్ధిలో మరింత ముందుకు సాగాలని కోరుకుంటున్నట్లు చెప్పారు.

● కలెక్టర్ వివేక్ యాదవ్



ప్రజల సహకారంతో 2017 సంవత్సరం అభివృద్ధిలో దూసుకుపోయింది. ఈ ఏడాది కూడా జిల్లా అభివృద్ధి పథంలో నడిచేందుకు కృషి చేస్తాం. 2018 సంవత్సరం జిల్లా ప్రజలకు శుభం కలిగేలా చూడాలని భగవంతుడిని కోరుకుంటున్నట్టు కలెక్టర్ వివేక్ యాదవ్ తెలిపారు.

● ఎస్పీ పాలరాజు



జిల్లా ప్రజలు శాంతి కాముకులు. 2018 సంవత్సరంలో ఎవరికి ఎటువంటి ఆపద, ప్రమాదాలు సంభవించకూడదని దేవుడిని కోరుకుంటున్నాను. నూతన సంవత్సరం జిల్లా ప్రజల అందరికీ మంచి చేకూర్చేలా అనుగ్రహించాలని ప్రార్థిస్తున్నట్టు ఎస్పీ పాలరాజు తెలిపారు.



ఆరికతోటలో పారిశుధ్య పనులు

ఆరికతోట (రామభద్రపురం), డిసెంబరు 31: ఆరికతోట పంచాయతీలో ఆదివారం సర్పంచ్ మీసాల కమలాప్రసాద్ ఆధ్వర్యంలో పారిశుధ్యం పనులు చేపట్టారు. ఈ సందర్భంగా మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. చెత్తను ఇంటింటా సేకరించి, డంపింగ్ యార్డుకు తరలించారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ ప్రసాదరావు మాట్లాడుతూ, సంక్రాంతి పురస్కరించుకుని గ్రామాన్ని పారిశుధ్య బాటలో ఉంచాలని కోరారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 83280 46369కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

'జన్మభూమి'ని విజయవంతం చేయండి

తెర్లాం, డిసెంబరు 31: మండలంలో జనవరి 2 నుంచి 11 వరకు నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో ఎ.భానుమూర్తి కోరారు. ఆదివారం ఆయన మండల పరిషత్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. అలాగే అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కమిటీ ఏర్పాటు చేస్తామని, కమిటీలు అదే గ్రామంలో రోజుకొక అంశంపై ప్రజలకు అవగాహన కల్పించాల్సి ఉందన్నారు. ఈ సమావేశంలో ఈవోపీఆర్డీ ఎం.గణేష్, తహసీల్దార్ బి.రామస్వామి, అధికారులు పాల్గొన్నారు. అలాగే తెర్లాం పీహెచ్‌సీ వైద్యాధికారి రవికుమార్ వైద్య సిబ్బందితో సమావేశం నిర్వహించి, మాట్లాడారు. సభలు నిర్వహించే సమయంలో గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సీహెచ్‌వో మనోరమ, హెల్త్ సూపరువైజర్ గంగునాయుడు, హెల్త్ విజిటర్స్ చినతల్లి, శారదారాణి, నాగమణి, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్‌లు పాల్గొన్నారు.

బాడంగి, డిసెంబర్ 31: మండలంలో ఈనెల 2 నుంచి 10 వరకు జన్మభూమి కార్యక్రమం నిర్వహించనున్నట్టు ఎంపీడీవో చంద్రమ్మ తెలిపారు. 2న బాడంగి, ఆకులకట్ట, 3న రేజేరు, పినపెంకి, వీరసాగరం, కోడూరు, 4న ముగడ, పెదపల్లి, తెంటువలస, 5న పూడివలస, పిన్నవలస, గొల్లాది, 6న ఆనవరం, సీతయ్యపేట, పెద్దింపురం, మిర్తివలస, 8న వాడాడ, కోటిపల్లి, మల్లంపేట, 9న బొత్స వానివలస, భీమవరం, 10న పాల్తేరు, గూడెపువలస, పిండ్రంగివలస, గజరాయనివలస గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్టు ఆమె తెలిపారు.

బొబ్బిలి రూరల్, డిసెంబరు 31: మండలంలో నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంపీడీవో ఆర్‌వీ పద్మజ కోరారు. గ్రామసభలు ఏర్పాటు చేసి, ప్రజల నుంచి వినతులు స్వీకరించాలని ఆదేశించారు.


తెర్లాంలో మాట్లాడుతున్న వైద్యాధికారి రవికుమార్


బుట్టలు పంపిణీ చేస్తున్న అచ్యుతవల్లి

చెత్త బుట్టల పంపిణీ

బొబ్బిలి, డిసెంబరు 31: పట్టణంలో వివిధ అంశాలపై చేపడుతున్న స్వచ్ఛ సర్వేక్షన్‌లో ప్రజలు భాగస్వాములు కావాలని మున్సిపల్ చైర్‌పర్సన్ తూముల అచ్యుతవల్లి కోరారు. ఆదివారం పట్టణంలోని 15వ వార్డులో ప్రజలకు చెత్త సేకరణకు ఉచితంగా బుట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాతీయ, రాష్ట్రస్థాయిలో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణలో బొబ్బిలి ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ చోడిగంజి రమేష్‌నాయుడు, కమిషనర్ శంకరరావు, టీడీపీ పట్టణ అధ్యక్షుడు కౌన్సిలర్ రాంబార్కి శరత్, కౌన్సిలర్ పార్వతి పాల్గొన్నారు.

ప్రజలకు ఏం సమాధానం చెబుతారు

బొబ్బిలి రూరల్, డిసెంబరు 31: గత జన్మభూమిలో వచ్చిన పరిష్కారం కాని వినతులపై ప్రజలకు ఏమి సమాధానం చెబుతారని లోక్‌సత్తా స్టీరింగ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఆకుల దామోదరరావు ప్రశ్నించారు. ఆదివారం పార్టీ పట్టణ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడారు. పట్టణ ప్రజలు ప్రధానంగా ఎదుర్కొంటున్న రహదారి విస్తరణ ఇప్పటి వరకు పూర్తి చేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దసరా నాటికి పెట్రోల్ బంకు జంక్షన్ నుంచి వేణుగోపాలస్వామి గుడి వరకు రహదారి పూర్తిచేస్తామని పాలకులు చెప్పారని, కనీసం 10 శాతం వరకు పూర్తికాలేదన్నారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు బెవర గణేష్, పాటూరి లక్ష్మి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఐఈఆర్‌టీలను రెగ్యులర్ చేయాలి

రామభద్రపురం, డిసెంబరు 31: మండల భవిత కేంద్రాల్లో దివ్యాంగులకు విద్యాబోధన చేస్తున్న ఐఈఆర్‌టీలను రెగ్యులర్ చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం రామభద్రపురం భవిత కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సర్వశిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు పద్ధతిలో 15 ఏళ్లగా దివ్యాంగ విద్యార్థులకు అన్ని విధాలా చేయూతనిస్తున్నామని అన్నారు. దివ్యాంగుల కోసం మంజూరు చేసిన 860 పాఠశాల సహాయ పోస్టులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు పంచాయతీ కార్యదర్శులను 379 జీవో ద్వారా కాంట్రాక్టు పద్ధతిలో రెగ్యులర్ చేశారని తెలిపారు. ఎన్నికలో ఇచ్చిన వాగ్దానాన్ని నిలబెట్టుకోవాలని కోరారు. ఐదు రాష్ట్రాల్లో ఐఈఆర్‌టీలను క్రమబద్ధీకరించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు పైడిరాజు, అచ్యుతరావు, తదితరులు పాల్గొన్నారు.


విలేఖరులతో మాట్లాడుతున్న ఈశ్వరరావు

27 నుంచి సీపీఐ సభలు

బాడంగి, డిసెంబరు 31: గజపతినగరంలో జనవరి 27, 28 తేదీల్లో నిర్వహించనున్న సీపీఐ మహాసభలను విజయవంతం చేయాలని పార్టీ నాయకుడు ఎ.ఆనందరావు అన్నారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ, జిల్లాలో నిరుపేదలు సాగు చేస్తున్న భూమికి సాగుహక్కు పత్రాలు మంజూరు చేయలేదన్నారు. నియోజకవర్గంలోని 1500 ఎకరాల భూమిని పేదలు సాగుచేస్తున్నట్టు తెలిపారు.

గ్యాస్ సమాచారం

ఈనెల 28న బుక్ చేసుకున్న బొబ్బిలి శ్రీవెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీ పరిధిలో బొబ్బిలి రూరల్, బాడంగి, మక్కువ, తెర్లాం, సీతానగరం, రామభద్రపురం, బలిజిపేట మండలాల వినియోగదారులకు, ఈనెల 29న బుక్ చేసిన బొబ్బిలి పట్టణ వినియోగదారులకు సోమవారం గ్యాస్ సరఫరా చేస్తారు.

ముమ్మరంగా ధాన్యం సేకరణ

రామభద్రపురం, డిసెంబరు 31: ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యం సేకరిస్తున్నట్టు ఆరికతోట పీఏసీఎస్ అధ్యక్షుడు పూసర్ల పెదబాబు తెలిపారు. ఆదివారం ఆయన విలేఖరులతో మాట్లాడారు. మండలంలో ఆరికతోటతో పాటు రామభద్రపురం, కొట్టక్కి పీఏసీఎస్‌ల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశారని, ధాన్యం సేకరణ పారదర్శకంగా చేపడుతున్నారు. నాణ్యమైన ధాన్యాన్ని కేంద్రాలకు తరలించి, ప్రభుత్వం నిర్దేశించిన ధర క్వింటాళ్లకు ఏ-గ్రేడ్ రూ.1590, బి-గ్రేడ్ రూ.1550 పొందాలని రైతులకు సూచించారు. సంచుల కొరత లేదని, రైతుల నుంచి ధాన్యం సేకరించిన వెంటనే మిల్లర్లకు పంపిస్తున్నామని, మిల్లర్ల నుంచి అనుమతులు పొందిన వెంటనే బిల్లుకు సిఫార్సు చేస్తున్నట్టు తెలిపారు.

బొబ్బిలిలో సినిమాలు

సాయిగణపతి	- 2 కంట్రీస్
శ్రీవాసవి	- ప్రాజెక్టు-2
వెంకటకృష్ణ	- ఎంసీఏ
వెంకటేష్	- మరో దృశ్యం
శ్రీలక్ష్మి	- ఒక్క క్షణం
టీబీఆర్	- హలో

కోఆపరేటివ్ స్టోర్స్‌కు షాపింగ్‌మాల్ ఇవ్వండి

శృంగవరపుకోట, డిసెంబరు 31: ప్రభుత్వం రేషన్ దుకాణాలను షాపింగ్ మాల్స్‌గా ఆధునికీకరిస్తున్నందున శృంగవరపుకోట కోఆపరేటివ్ స్టోర్స్‌కు ఈ అవకాశం కల్పించాలని పాలకవర్గం తీర్మానం చేసింది. ఆది వారం ఎస్.కోట కోఆపరేటివ్ స్టోర్స్ భవనంలో పాలకవర్గ సమావేశం ని ర్వహించారు. ఈ మేరకు కోపరేటివ్ స్టోర్స్ పాలకవర్గ డైరెక్టర్ అడారి అ ప్పారావు ప్రతిపాదించారు. ఈ తీర్మానాన్ని కలెక్టర్ వివేక్‌యాదవ్, జా యింట్ కలెక్టర్ శ్రీకేష్ లఠ్కర్‌కు పంపుతామని స్టోర్స్ అధ్యక్షుడు మోపాడ మరి యదాసు తెలిపారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9440111559 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

నూతన సంవత్సర సందడి



●జోరుగా పూలు, పండ్లు, స్వీట్స్ విక్రయాలు

సాలూరు రూరల్ డిసెంబర్ 31: నూతన సంవత్సర స్వాగత సన్నాహాలతో సందడి నెలకొంది.

పలు గ్రామాల్లో యువత, చిన్నారులు శనివారం గ్రీటింగ్స్, పండ్లు, రంగుల కొనుగోలుకు ఆసక్తి చూపారు. నూతన సంవత్సర శుభాకాంక్షలను తమ ఆప్తులు, అధికారులు, నేతలు, ప్రజాప్రతినిధులకు తెలపడానికి ప్రధానంగా పుష్పగుచ్ఛాలు (బొకె)లు కొనుకోలు చేశారు. శుభాకాంక్షలు స్వీకరించే వ్యక్తి, హోదాను బట్టి వాటిని వివిధ ధరలకు కొనుగోలు



స్వీట్ కొనుగోలు చేస్తున్న దృశ్యం





రంగులు, పూల విక్రయాలు

చేస్తున్నారు. స్వీట్‌స్టాల్స్ కొనుగోలుదారులతో రద్దీగా వున్నాయి. నూతన సంవత్సరం ఆహ్వానం పలుకుతూ యువత కేక్ కొనుగోలు చేశారు. 2018 డైరీల విక్రయాలు ముమ్మరంగా సాగాయి.

హోటల్స్ ఆఫర్స్

డిసెంబర్ 31 ఆదివారం కావడంతో మాంసాహార హోటల్స్‌కు డిమాండ్ పెరిగింది. నూత సంవత్సర ఆహ్వాన వేడుకలు సందర్భంగా పలు హోటల్స్ బిర్యానీ తదితర వాటికి ఆఫర్స్ ప్రకటించాయి. కంబో తదితర ప్యాక్‌గా ధరలు నిర్ణయిం చి మరీ విక్రయిస్తున్నారు.

మద్యం షాపుల రద్దీ

డిసెంబర్ 31 కావడంతో మద్యం దుకాణాలు వినియోగదారులతో రద్దీగా ఉన్నాయి. నూతన సంవత్సరం సందర్భంగా జరుపుకునే క్రమంలో మద్యం కొనుగోలు చేసుకున్నారు. ఈ విక్రయాలు జోరుగా సాగాయి. గ్రామాల్లో అర్థరాత్రి నూతన సంవత్సరానికి ఆనందోత్సవాలు మధ్య స్వాగతం పలికారు.

తరగతి భవనాలకు రూ.75లక్షలు మంజూరు

●ఎమ్మెల్సీ సంధ్యారాణి



సంధ్యారాణి

సాలూరు: పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీకి అదనపు తరగతి గదుల నిర్మాణానికి ప్రభుత్వం రూ.75లక్షలు నిధులు మంజూరు చేసిందని ఎమ్మెల్సీ గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు. ఆదివారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. గతంలో ప్రతిపాదనలు తయారు చేసి విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అందించామన్నారు. కాలేజీ సమస్యలను గతంలో మంత్రి రంగారావు, సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లానన్నారు. ఈమేరకు ఆయన నాలుగు తరగతి గదుల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తూ ఆదేశాలు జారీచేశారన్నారు. పాచిపెంట మండలం పి. కోనవలస గిరిజన గురుకుల కళాశాలకు ప్రహరీ మంజూరు చేయాలని గిరిజన సంక్షేమశాఖ మంత్రి నక్కా ఆనందబాబును కోరానన్నారు. బాలురు, బాలికల హాస్టల్, కాలేజీలకు మధ్య ప్రహరీ అవసరమని గుర్తించి రూ.20లక్షలు నిధులు మంజూరు చేశారన్నారు. నియోజకవర్గ సమస్యలను సీఎం, మంత్రుల దృష్టికి తీసుకెళ్లిన వెంటనే నిధులు మంజూరు చేస్తూ, నియోజవర్గ అభివృద్ధికి సాయమందిస్తున్నారన్నారు. ప్రజల తరపున సీఎం, మంత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

గీత కార్మికుల సమస్యలు పరిష్కరించండి



మాట్లాడుతున్న రాష్ట్ర ఉపాధ్యక్షుడు సత్యం

గజపతినగరం రూరల్ డిసెంబరు 31: కల్లు గీత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొలుసు సత్యం డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సంతతోట ఆవరణలో కల్లు గీత కార్మికులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గీత కార్మికులకు ఒక్కొక్కరికి 4లక్షల చొప్పున 50శాతం రాయితీతో రుణం అందించాలని కోరారు. రుణ పరిమితి వయస్సు 60 ఏళ్లకు పెంచాల న్నారు. రుణాల పేరుతో కొంతమంది దళారులు గీత కార్మికులను దోపిడీ చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. 2014లో వచ్చిన హుదూద్ తుపాన్‌తో నష్ట పోయిన గీత కార్మికులకు నష్టపరిహారం ప్రకటించి ఇవ్వలేదన్నారు. విశాఖ జిల్లాలో మాత్రం ఈ నష్ట పరిహారం చెల్లించిన ప్రభుత్వం విజయనగరం, శ్రీకాకుళం జిల్లాలో కార్మికులను విస్మరించడం దారుణమన్నారు. ప్రభుత్వం తక్షణం స్పందించి సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో గీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల అభివృద్ధికి రూ. 34 కోట్లతో ప్రతిపాదనలు

● టీడీపీ నియోజక వర్గ ఇన్‌చార్జి భంజ్‌దేవ్

సాలూరు: నియోజకవర్గంలోని పలు పాఠశాలలో మౌలిక వసతులు కల్పనకు అధికారులు రూ. 34కోట్ల 54 లక్షలతో ప్రతిపాదనలు చేసినట్లు టీడీపీ ఇన్‌చార్జి ఆర్‌పి భంజ్‌దేవ్ తెలిపారు. ఆదివారం ఆయన నివాసంలో టీడీపీ నేతలతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. సర్వశిక్షా అభియాన్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని పాఠశాలను కమిటీ సందర్శించిందన్నారు. సమస్యలను గుర్తించారన్నారు. 213 తరగతి గదులు అవసరం కాగా ఒక్కో గది నిర్మాణానికి ప్రభుత్వం రూ.10.20 లక్షలు మంజూరు చేయనుందన్నారు. 45 స్కూల్స్ రన్నింగ్ వాటర్ సదుపాయం, 55 పాఠశాలలకు మరుగుదొడ్లు, 18 హెచ్‌ఎం రూమ్‌లు, 12 ఆఫీస్ రూమ్‌లు, 13 లైబ్రరీ, 15ల్యాబ్స్, 15 కంప్యూటర్ గదులు అవసరమని అధికారులు ప్రతిపాదనలు చేశారన్నారు. వీటన్నింటికీ రూ.34.54 కోట్లు అవసరమని ప్రతిపాదనలు పంపించారన్నారు. నియోజకవర్గానికి స్పెషల్ డవలెప్‌మెంట్ నిధులు రూ.2కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. వీటితో రోడ్డు, కాలువ పనులు చేపడతామన్నారు. ఏఎంసీ చైర్మన్ పి. ఈశ్వరరావు, వైస్‌చైర్మన్ సీహెచ్ త్రినాధరావు, నిమ్మాది చిట్టి, గొర్లె మాధవరావు, జె. సీతారాం, గాడి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భంజ్‌దేవ్

ఆకట్టుకున్న హాస్యావధానం



హాస్యబ్రహ్మ శంకరనారాయణ దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

కొత్తవలస రూరల్, డిసెంబరు 31: మంగళపాలెంలోని శ్రీగురుదేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో హాస్యబ్రహ్మ శంకర్‌నారాయణ ఆదివారం నిర్వహించిన హాస్యావధాన కార్యక్రమం పలువుర్ని ఆకట్టుకుంది. ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌బాబు ఆధ్వర్యంలో శంకరనారాయణ, భారతి దంపతులకు షష్టిపూర్తి వేడుకలు దివ్యాంగుల మధ్య ఘనంగా జరిపారు. అనంతరం ముఖ్య అతిథులు బీఎస్ భాస్కర్, సీహెచ్ రామకోటయ్య, భువన, ఎ.శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం 20మంది దివ్యాంగులకు కృత్రిమ పరికరాలను అందజేశారు. 100మంది నిరుపేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు ట్రస్టు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

మురుగు కాలువలులేక ఇబ్బందులు

ఖరాసవలస,సాలూరు రూరల్ డిసెంబర్ 31: ఖరాసవలస ఎస్సీ వీ ధిలో మురుగుకాలువ లేక స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. ప్రధాన రహదారికి పక్కన కాలువ నిర్మించకపోవడంపై ఎస్సీ వీధివాసులు అ సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. వర్షం కురిస్తే మురుగునీటితో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వారు వాపోతున్నారు. కాలువ నిర్మాణానికి పలుమార్లు త వ్వకాలు జరిపి అనంతరం వదిలేశారన్నారు. గ్రామంలో పలుచోట్ల కాలువలను నిర్మించి తమ విధి విషయంలో నిర్లక్ష్యం వహించడం తగదని స్థానికురాలు సత్తెమ్మ అన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరారు.



ఖరాసవలసలో మురుగు

సినిమాలు

సాలూరు

లక్ష్మి..	2 కంట్రీస్
శ్రీలక్ష్మి..	ఒక్క క్షణం
శ్రీరామ..	ఎంసిఏ
వెంకటేశ్వర..	హలో

చేసిన సేవలే గుర్తింపునిస్తాయి



విజయనగరం క్రైం, డిసెంబరు31: పోలీసుశాఖలో అంకిత భావంతో పనిచేసిన వారు మంచి గుర్తింపు పొందుతారని ఎస్పీ జి. పాలరాజు అన్నారు. ఉద్యోగ విరమణ చేసిన డీటీసీ ఎస్‌ఐ బగ్గం సాంబశివరావు, సీసీఎస్ ఎస్‌ఐ బొత్స పైడియ్య, డీపీవో హోంగార్డు కోరాడ అప్పారావులకు ఆదివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆత్మీయవీడ్కోలు నిర్వహించి ఘనంగా సత్కరించారు.

సిటిజన్ C.I.T.I.Z.E.N. వాయిస్ 9985495666

సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9985495666 నెంబర్ కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

రెడ్‌జోన్ అమలుకు సన్నాహాలు

రంగంలోని మున్సిపల్, పోలీసు అధికారులు

పండగకు ముందే వ్యాపారులను తరలించేయత్నం

విజయనగరం టౌన్, డిసెంబరు 31: విజయనగరం పట్టణంలో రెడ్‌జోన్ అమలుకు శరవేగంగా సన్నాహాలు జరుగుతున్నాయి. గత మూడు, నాలుగు రోజుల నుంచి పోలీసులు తోపుడుబళ్ల వ్యాపారులు, ఇతర చిరువ్యాపారులకు నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. పెద్దచెరువు ఒడ్డున వున్న ఫ్లాట్‌ఫాంపైకి వెళ్లాలని ఆదేశాలు జారీ చేశారు. తోపుడుబళ్ల వ్యాపారులు, చిరు వ్యాపారులు, పోలీసుల మధ్య గత రెండు రోజులు నుంచి ఇదే విషయమ్మై వాగ్వాదం చోటుచేసుకుంది. శనివారం తోపుడు బళ్ల వ్యాపారులైతే రోడ్డు పైనే టమాటాలు వేసి నిరసన వ్యక్తం చేశారు. పోలీసు అధికారులు రంగంలోకి దిగి వ్యాపారులతో చర్చించారు. ట్రాఫిక్‌కు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు. కొత్త ఏడాదిలో తోపుడుబళ్లు వ్యాపారులు, చిరు వ్యాపారులని ఎలాగైనా పెద్దచెరువు రోడ్డుకి తరలించాలని ప్రణాళిక సిద్ధం చేసుకున్నారు. జన్మభూమి-మావూరు కార్యక్రమం జరుగుతుండడం వల్ల మున్సిపల్ అధికారులు అందుబాటులో వుండకపోయినా, పోలీసులు మాత్రం ముందడుగు వేయాలనే నిర్ణయించుకున్నారు.

పండుగకు ముందే..

విజయనగరం పట్టణంలోని రెడ్‌జోన్‌కి మున్సిపల్ కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది.. ఈ నేపథ్యంలో కోట నుంచి మూడు లాంతర్లు, మూడు లాంతర్లు నుంచి గంటస్తంబం, గంటసస్తంభం నుంచి పాత బస్టాండ్ రోడ్డు, గంటస్తంభం నుంచి కన్యకాపరమేశ్వరీ ఆలయాల రోడ్లను రెడ్‌జోన్ పరిధిలోకి తీసుకువచ్చారు. ఈరోడ్లపై తోపుడుబళ్లు, చిరు వ్యాపారులు వ్యాపారం చేసేందుకు అవకాశం లేదు. దీనిని పండుగ తరువాత అమలు చేస్తారా? లేకుంటే పండుగ ముందా? అన్న దానిపై కొంత సందిగ్ధత వున్నా.. తాజాగా శుక్రవారం జరిగిన సంఘటనతో పోలీసులు ఇంకా ఆలస్యం చేయకుండా.. రెడ్‌జోన్ పరిధిలో వున్న తోపుడుబళ్లు, చిరువ్యాపారులను తరలించే ప్రయత్నాలు ముమ్మరం చేశారు.



టమాటీలు పారబోస్తున్న తోపుడుబళ్ల వ్యాపారులు (ఫైల్)

చిరు వ్యాపారులకు రాజకీయ పార్టీలు అండ..

తోపుడుబళ్లు, చిరు వ్యాపారులకు అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన కొంత మంది ప్రజాప్రతినిధులు అండగా నిలుస్తుండడం వల్లే వారిని తరలించే ప్రక్రియలో ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడుతున్నాయన్న అభిప్రాయం వ్యక్తమౌతోంది. మున్సిపాలిటీలో ఏకగ్రీవ తీర్మానం జరిగిన నేపథ్యంలో పోలీసులు ముందడుగు వేస్తున్నారు.

ఐఈఆర్‌టీలను రెగ్యులర్ చేయండి

రామభద్రపురం, డిసెంబరు 31: మండల భవిత కేంద్రాల్లో దివ్యాంగులకు విద్యాబోధన చేస్తున్న ఐఈఆర్‌టీ లను రెగ్యులర్ చేయాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొల్లి ఈశ్వరరావు డిమాండ్ చేశారు. ఆదివారం రామభద్రపురం భవిత కేంద్రంలో నిర్వహించిన సమావేశం లో ఆయన మాట్లాడారు. సర్వశిక్ష అభియాన్‌లో కాంట్రాక్టు పద్ధతిలో 15 ఏళ్లగా దివ్యాంగ విద్యార్థులకు అన్ని విధాలా చేయూతనిస్తున్నామని అన్నారు. దివ్యాంగుల కోసం మం జూరు చేసిన 860 పాఠశాల సహాయ పోస్టులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాలు పంచా యతీ కార్యదర్శులను 379 జీవో ద్వారా కాంట్రాక్టు పద్ధతిలో రెగ్యులర్ చేశారని తెలిపారు.

సమాచారం

గ్యాస్ ఏజెన్సీ ఫోన్ నంబర్లు

సాయి ఏజెన్సీ	08922-234523
ఎన్‌సీఎస్‌ఏజెన్సీ	08922- 224177, 233578
ఎన్‌వీఆర్ ఏజెన్సీ	08922-225810
శ్రీనివాసా ఏజెన్సీ	08922-224301, 285288
ఆర్టీసీ	
విచారణ కేంద్రం	08922 225333
ఫిర్యాదుల విభాగం	7382923726
అడ్వాన్స్ బుకింగ్	08922 234911
ఎమర్జన్సీ సర్వీసెస్	
పోలీస్	100
ఫైర్	101
ఆపద సమయాల్లో	108
బాలల సంరక్షణ కోసం	1098
కేంద్రాసుపత్రి అంబులెన్స్	08922 272124
ఘోషాసుపత్రి అంబులెన్స్	8008553401
అగ్నిమాపక కేంద్రాలు	
విజయనగరం	08922 276101
ఎస్.కోట	08966 265319
కొత్తవలస	08966 263101

సినిమా గైడ్

విజయనగరం

ఆదిత్య	ఎంసీఏ
శ్రీకృష్ణ	జుమాంజో
న్యూపూర్ణ	హలో
హిమగిరి	ఒక్క క్షణం
సప్తగిరి	2 కంట్రీస్
లీలామహల్	ఎంసీఏ
ఎన్‌సీఎస్	ప్రాజెక్టు జడ్

ఎన్‌సీఎస్ ఐనాక్స్

స్క్రీన్-1, స్క్రీన్-2, స్క్రీన్-3

2 కంట్రీస్, ఒక్క క్షణం, హలో, ఎంసీఏ, టైగర్ జిందాహై (హిందీ)

నగరంలో న్యూఇయర్ జోష్

డీజేల వద్ద యువత కేరింత

బైక్‌లపై రయ్‌రయ్‌మని దూసుకుపోయిన యువత

ఎక్కడికక్కడ పోలీసు బందోబస్తు



కేరింతలు కొడుతున్న దృశ్యం

విజయనగరం (ఆంధ్రజ్యోతి), డిసెంబరు 31: కొత్త సంవత్సరానికి నాంది పలుకుతూ ఆదివారం రాత్రి విజయనగరం పట్టణంలో యువతలో జోష్ నింపింది. పట్టణంలోని సీఎంఆర్ షాపింగ్‌మాల్ పక్కన ఉన్న ఖాళీ స్థలంలో ఓ ప్రైవేటు ఈవెంట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డీజేల సాంగ్స్ యువతీ, యువకుల కేరింతలు ఆకట్టుకున్నాయి. కళ్లు మిరుమిట్లు గొలిపే రీతిలో లైటింగ్‌ను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. 10వేల మెగా వాట్సు సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేయడంతో యువత ఆనందానికి హద్దులు లేకుండా పోయింది. అలాగే పట్టణంలోని ఎస్‌వీఎన్ లేక్‌ప్యాలెస్‌లో ఏర్పాటు చేసిన డీజే కార్యక్రమం కుర్రకారులో జోష్ నింపింది. పట్టణంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి యువతీ, యువకులు భారీగా పట్టణానికి తరలివచ్చారు. పట్టణంలో యువత ద్విచక్ర వాహనాలపై తిరుగుతూ బాణసంచా కాలుస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు వ్యక్తం చేశారు. అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు ఎక్కడికక్కడ బందో బస్తు నిర్వహించారు.





నృత్యం చేస్తున్న యువత

వెలమ సంఘం నూతన కమిటీ ఏర్పాటు

విజయనగరం(ఆంధ్రజ్యోతి):డిసెంబరు31: వెలమల అభివృద్ధికి, ఎదుగుదలకు ప్రభుత్వం చొరవ చూపాలని రాష్ట్ర బీసీ వెలమ నాయకులు కొట్టాపు చిన్నంనాయుడు అన్నారు. ఆదివారం విజయనగరం పట్టణంలోని ఒక ప్రైవేటు పాఠశాలలో వెలమ సంక్షేమ సంఘం (బిసి) జిల్లా నూతన కమిటీని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా గొట్టాపు చిన్నంనాయుడు మాట్లాడుతూ వెలమలంతా ఐక్యతగా వ్యవహరించి ప్రభుత్వ పరంగా వెలమలకు రావాల్సిన సంక్షేమ పథకాలు అందేలా సంక్షేమ సంఘం కృషి చేస్తుందన్నారు. వెలమ విద్యార్థుల విద్య, ఉద్యోగ, రంగంలో ఉన్నత స్థాయికి ఎదిగేందుకు తగు చర్యలు తీసుకోనున్నామని తెలిపారు. జిల్లాలోనే బిసి వెలమల అభివృద్ధికి నూతనంగా ఏర్పాటయిన సభ్యులంతా కృషి చేయాలని, భవిష్యత్తులో పట్టణాల్లో, మండలాల్లో కమిటీలకు ఏర్పాటు చేసి వెలమలను అభివృద్ధి బాటలో నడిపేందుకు కృషి చేస్తామని అన్నారు. జిల్లా కార్యదర్శిగా గుళ్లిపల్లి రామ్మోహన్‌రావు ఎన్నికయ్యారు. వ్యవస్థాపక అధ్యక్షులుగా కోరుపోలు సత్యారావు, వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా శ్రీహరినాయుడు, కోశాధికారిగా తెంటు అశోక్‌బాబు, కార్యవర్గ సభ్యులుగా ఎస్.ఎస్.నాయుడు, డాక్టర్ బొత్స ప్రసాద్, శీర సత్యనారాయణ, ఎన్నికయ్యారు.

చీపురుపల్లి

చీపురుపల్లి - మెరకముడిదాం - గుర్ల - గరివిడి

అన్యమత ఉద్యోగులను తొలగించాలి

చీపురుపల్లి: తిరుమల తిరుపతి దేవస్థానంలో పని చేస్తున్న అన్యమతస్థులను తొలగించాలని బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా ఆర్గనైజర్ బోగాపురపు వాయునందన శర్మ ఆదివారం డిమాండ్ చేశారు. హిందూ మతంపై విశ్వాసం లేనివారిని ఉద్యోగులుగా నియమించడం వల్ల దేవాలయాల ప్రతిష్ఠకు భంగం కలుగుతుందని, అంతే కాకుండా వేంకటేశ్వర స్వామిని అవహేళన చేసేలా అన్యమత ప్రచారాలు చేస్తున్నారని ఆవేదన చెందారు. అసలు తిరుమల కొండపైన అన్యమత ప్రచారాలతో ఇతరులు తిరిగే అవకాశం లేదని, వారికి పోటు ఎలా ఇస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు ఉన్న శ్రీవారి ఆలయ సంస్కృతి, సంప్రదాయాలు కాపాడి ఆధ్యాత్మికతను పెంపొందించాలని ఆయన కోరారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ ఈ నెంబర్ 94949 76097కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

▸ ఎంపీపీ రౌతు కాంతమ్మ

చీపురుపల్లి, డిసెంబరు 31: గ్రామాల అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఎంపీపీ రౌతు కాంతమ్మ తెలిపారు. ఆదివారం పట్టణంలోని గులివిందాడ అగ్రహారం బ్రాహ్మణ వీధిలో ఎన్డీఏ నిధులు రూ.4 లక్షలు వెచ్చించి నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఎంపీపీ భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాజకీయాలకు అతీతంగా పరిపాలన చేస్తున్నామని, గ్రామాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. ఉపాధి హామీ పథకం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం నుంచి అధిక నిధులు పంచాయతీలకు కేటాయించినట్టు తెలిపారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నామని, పేదల అభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు విశేష కృషి చేస్తున్నారని చెప్పారు. చేస్తున్న అభివృద్ధిని చూసి, మరలా విజయం కట్టబెట్టాలని కోరారు. మంగళవారం నుంచి నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమంలో సమస్యలపై వినతులు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు రౌతు కామునాయుడు, నాయకులు శిల్లా రమణ, సత్యం తదితరులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ

ముగిసిన ఎన్ఎస్ఎస్ శిబిరం

పుర్రేయవలస (చీపురుపల్లి రూరల్), డిసెంబరు 31: పట్టణానికి చెందిన సత్యరామ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో వారం రోజుల పాటు పుర్రేయవలసలో నిర్వహించిన ఎన్ఎస్ఎస్ సేవా శిబిరం ఆదివారంతో ముగిసింది. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జీఏ జగదీష్, ఎన్ఎస్ఎస్ పీవో టి.ముకుందరావు, హెచ్ఎం ఎంఎస్ ప్రసాద్, వలంటీర్లు పాల్గొన్నారు.

రేపటి నుంచి 'జన్మభూమి'

మెరకముడిదాం, డిసెంబరు 31: మండలంలో మంగళవారం నిర్వహించనున్న జన్మభూమి కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అధికారులు సర్వం సిద్ధం అవుతున్నారు. ఎంపీడీవో, తహసీల్దార్ల ఆధ్వర్యంలో రెండు బృందాలుగా ఏర్పడి, గ్రామసభలు నిర్వహించనున్నారు. దీనికి సంబంధించిన షెడ్యూల్ విడుదల చేశారు. 2న గొల్లలవలస, భైరిపురం 3న రామాయ్యవలస, గాదెల మర్రివలస, యాడిక, పులిగుమ్మి, 4న బిల్లలవలస, గర్భాం, 5న మెరకముడిదాం, గరుగుబిల్లి, 6న భీమవరం, ఎం.రావివలస, 7న ఇప్పలవలస, బుదరాయివలస, ఉత్తరావల్లి, కొర్లాం, 8న సాతంవలస, కొండలావేరు, చెల్లాపురం, రాచగుమడాం, 9న గొట్టిపల్లి, సోమలింగాపురం, 10న చినబంటుపల్లి, ఊటపల్లి, 11న మెరకముడిదాంలో సభలు నిర్వహించనున్నట్టు అధికారులు తెలిపారు.



దుకాణంలో సోదాలు చేస్తున్న అధికారి వేణుగోపాలరావు

పాలిథిన్ కవర్ల స్వాధీనం

చీపురుపల్లి, డిసెంబరు 31: పట్టణంలోని పలు హోల్‌సేల్ దుకాణాల్లో ఆదివారం దాడులు చేసి, పాలిథిన్ కవర్లు, ప్లాస్టిక్ గ్లాసులు స్వాధీనం చేసుకున్నట్టు పంచాయతీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ వేణుగోపాలరావు తెలిపారు. ప్రజా ఆరోగ్యం దృష్ట్యా పాలిథిన్ వాడకాన్ని ప్రభుత్వం నిషేధించిందని, ఈ విషయాన్ని వ్యాపారస్థులు తీవ్రంగా పరిగణించాలని కోరారు. మొదటి దశలో కేసులు రాయడం, నోటీసులు జారీ చేశామని, ఇకపై చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఇంకోసారి వ్యాపారస్థుల వద్ద పాలిథిన్ కవర్లు ఉంటే, దుకాణాల లైసెన్స్ రద్దుకు ఉన్నతాధికారులకు సిఫార్సు చేస్తామని తెలిపారు. పాలిథిన్ కవర్లతో వాతావరణం కాలుష్యం ఏర్పడుతుందని, దీనివల్ల వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని చెప్పారు. ఈ దాడిలో పంచాయతీ సిబ్బంది గంగరాజు, నాసిక రామ్మోహనరావు పాల్గొన్నారు.

పీఆర్టీయూ కేలండర్ ఆవిష్కరణ

చీపురుపల్లి, డిసెంబరు 31: మండల విద్యా వనరుల కేంద్రంలో ఆదివారం ఎంఈవో జమ్ము మహాలక్ష్మునాయుడు పీఆర్టీయూ కేలండర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సంఘం ఆర్గనైజింగ్ రాష్ట్ర కార్యదర్శి గంగుపల్లి సత్యన్నారాయణ మాట్లాడుతూ, నూతన సంవత్సరం ఉద్యోగ, ఉపాధ్యాయులకు కలిసి రావాలని కోరారు. అలాగే సీపీఎస్ విధానంపై పోరాటాలు చేస్తామని, పాత పింఛను విధానం అమలు చేసేంత వరకు పోరాటం ఆగదని చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు వలిరెడ్డి రవీంద్రనాయుడు, మెండి జగన్నాథం, ఎన్వీ రమణ, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

మెరకముడిదాం, డిసెంబరు 31: మండల విద్యా వనరుల కేంద్రంలో పీఆర్టీయూ కేలండర్, డైరీలు ఆదివారం ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అల్లి రాంబాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీఆర్టీయూ అనునిత్యం ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేస్తుందని ఈ కార్యక్రమంలో నాయకులు ఆర్.సింహాద్రి, ఎ.శ్రీహరిరావు, జేబీ శ్రీనివాస్ బి.కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.



మెరకముడిదాంలో కేలండర్లు ఆవిష్కరిస్తున్న పీఆర్టీయూ ప్రతినిధులు

పేదల సంతోషమే చంద్రబాబు ధ్యేయం



లబ్ధిదారులకు కానుకలు అందజేస్తున్న దన్నాన రామచంద్రుడు

పత్తికాయవలస (చీపురుపల్లి రూరల్), డిసెంబరు 31: పేద వర్గాలు ఆనందంగా ఉండాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు ధ్యేయమని ఆర్ఈసీఎస్ దన్నాన రామచంద్రుడు అన్నారు. ఆదివారం పత్తికాయవలసలో లబ్ధిదారులకు సంక్రాంతి చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేదల కష్టసుఖాలను అర్థం చేసుకోగలిగిన వ్యక్తి కేవలం చంద్రబాబే అన్నారు. పేదలు సంక్రాంతి సంబరాలను ఆనందంగా నిర్వహించుకోవాలన్నదే ఆయన ఉద్దేశమన్నారు. బడుగు, బలహీన వర్గాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో పథకాలు అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు దన్నాన సత్యారావు తదితరులు పాల్గొన్నారు.

రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

గరివిడి, డిసెంబరు 31: గణిత శాస్త్రాన్ని అభివృద్ధికి కృషి చేసిన శ్రీనివాస రామానుజన్‌ను విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలని ఎంఈవో పి.రామారావు సూచించారు. తాటిగూడ జిల్లా పరిషత్ పాఠశాలలో హెచ్ఎం ఆధ్వర్యంలో గణిత వారోత్సవాల ముగింపు కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ, రామానుజన్‌ను ఆదర్శంగా తీసుకుని, విద్యార్థులు పట్టుదలతో లక్ష్యాలను సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎ.సత్యశ్రీనివాస్, పి.మధుసూదన్, జె.సూర్యనారాయణ, ఎ.ధనుంజయ్, ఎం.శంకరరావు తదితరులు పాల్గొన్నారు.



చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

చీపురుపల్లిలో సినిమాలు

అనురాగ్	- ఎంసీఏ
అమోగ్	- ఇ ఈ
వంశీ	- ఒక్క క్షణం
విష్ణు	- 2 కంట్రీస్

రేపటినుంచి జన్మభూమి

గజపతినగరం రూరల్ డిసెంబరు 31: మండలంలో ఈనెల 2నుంచి జన్మభూమి కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో బి.ఈశ్వరరావు ఆదివారం తెలిపారు. 2న ఎం. కొత్తవలస. వేమలి,కెంగువ, ముచ్చర్ల, 3న జిన్నాం, రామన్నపేట,లోగిశ, తుమ్మికాపల్లి, 4న సాలిపేట, మర్రివలస, కొనిస, కొత్తబగ్గాం, 5న పాతబగ్గాం, గంగచోళ్ల పెంట, సీతారామపురం, పిడిశీల, 6న బంగారమ్మపేట, బూదేవిపేట, కాళంరాపేట, శ్రీరంగరాజపురం, 8న మరుపల్లి, గుడివాడ, ఎం.గుమడాం, మదుపాడ, 9న పురిటిపెంట, దావాలపేట, లింగాలవలస, గజపతినగరం గ్రామ సభలు నిర్వహించనున్నట్లు తెలిపారు.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 9908491865 నెంబర్ కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

అడుగు పడని అభివృద్ధి

- ఆ మూడు గ్రామాల్లో సాగని పనులు
- పంచాయతీల్లో సర్పంచ్, సభ్యుల మధ్య వివాదాలు
- మూడున్నరేళ్లలో సీసీ, రోడ్డు నిర్మాణానికి నోచన వైనం
- సమస్యల మధ్య జనాలు

గంట్యాడ, డిసెంబరు 31: ప్రతి గ్రామంలో మట్టి రోడ్డులేకుండా చంద్రన్న బాట కింద సీసీ రోడ్డులు, కాలువలను ప్రభుత్వం నిర్మిస్తోంది. కానీ, మండలంలోని సిరిపురం, నరవ, మదనాపురం గ్రామాల్లో రహదారులకు మాత్రం మోక్షం లభించ లేదు. ఈ మూడేళ్లలో ఒక్క అడుగు కూడా సిమెంట్ రోడ్డు నిర్మాణం చేయలేదు. దీని కి పాలకులు, అధికారులు పట్టించుకోకపోవడమే కారణమని ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో గ్రామాల అభివృద్ధి కుంటుపడుతోంది. మరోవైపు ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులు కూడా వెనక్కి వెళ్లిపోతున్నాయి. నరవ గ్రామంలోని స ర్పంచ్‌కు అనుకున్నంత స్థాయిలో వార్డుమెంబర్లు లేకపోవడంతో తీర్మానాలు ఆమోదం కాక అభివృద్ధి పనులు మంజూరు కావడంలేదు. ఈ సమస్యను కలెక్టరు దృష్టికి తీసుకుని వెళ్లడంతో 14 పనులు తీర్మానాలకు ప్రత్యేక ఆమోదం తెలుపుతూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈమేరకు సర్పంచ్ దాదాపు రూ. 5లక్షల వరకు అడ్వాన్స్‌గా తీశారు. ఈ నిధులు డ్రాచేసి నెలలు గడిచినా పనులు మొదలు పెట్టలేదు. దీనిపై పంచాయితీ వార్డుమెంబర్లు ముగ్గురు కలెక్టరు గ్రీవెన్స్‌లో ఫిర్యాదు చేశారు. పనులుచేయక పోవడంతో గ్రా మంలోని ప్రధాన కాలువలు పూడిక పోయి కం పుకొడుతున్నాయి. ఇది ఇలా ఉంటే సిరిపురం గ్రా మంలోని ఆయా సర్పంచ్ కాలువ, రోడ్డు కానీ నిర్మించిన పాపాన పోలేదు. నిధులు పుష్కలంగా ఉన్నా పనులు జరగలేదు. ఇప్పటికే ఒక విడత నిధులు వెనక్కి వెళ్లిపోయాయి. నిధులు ఉన్నా పనులు చేయలేదు. గ్రామంలోని ఎటువంటి అభివృద్ధి చేపట్టక గ్రామస్థులు ఇబ్బంది పడుతున్నారని గ్రామానికి చెందిన కొంతమంది వార్డుమెంబర్లు జిల్లా పంచాయతీ అధికారికి, మండల స్థాయి అధికారులుకు పిర్యాదు చేశారు. వారు గ్రామానికి వచ్చి విచారణ కూడా చేశారు. అయినా పనులు ప్రారంభించలేదు. ఇక మదనాపురంలో కూడా ఇదే పరిస్థితి కొనసాగుతోంది. ఇక్కడ కూడా వార్డు మెంబర్లు సమస్య ఉంది. ఈ మూడు గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి ప నులు జరగకపోడవడంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి పంచాయతీల్లో నెలకొన్న వివాదాలు పరిష్కరించి అభివృద్ధి పనులకు మార్గం చూపాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.


నరవలో ఇళ్ల మధ్య మురుగు కాలువ ప్రవాహం


సిరిపురంలో రహదారి దుస్థితి..

యూటీఎఫ్ కేలండర్ ఆవిష్కరణ

గజపతినగరం రూరల్ డిసెంబరు 31: ఐక్య ఉపాధ్యాయ సంఘం (యూటీఎఫ్) ఆంధ్రప్రదేశ్ నూతన కాలెండర్‌తో పాటు డైరీని ఎంఈవో ఎస్. విమలమ్మ ఆదివారం మండల విద్యాశాఖ కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలపై యూటీఎఫ్ నిరంతర పోరాటాలు చేస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువస్తోందన్నారు. అటువంటి సంఘం ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు జి.వి.నారాయణ, అల్లు.శంకరరావు, వి. బంగార్రాజు, , ఎ.వి.రవికుమార్, ఆర్. మురళీ తదితరులుపాల్గొన్నారు.

31జిపిఎం24:పోటోరైటప్ కేలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో విమలమ్మ


కేలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో విమలమ్మ

సమస్యలు పరిష్కరించని జన్మభూమి

గజపతినగరం రూరల్ డిసెంబరు31: ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేపట్టిన నాలుగు విడతల జన్మభూమి కార్యక్రమంలో అర్హులైన లబ్ధిదారులకు ఎటువంటి సంక్షేమ పథకాలు అమలు చేయక పోవడం శోచనీయమని సీపీఎం డివిజన్ కార్యదర్శి పురం అప్పారావు అన్నారు. ఆదివారం స్థానిక విలేకర్లతో ఆయన మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాలు అవినీతి మయమైపోతున్నాయన్నారు. ఉపాధి పథకంలో కూలీలతో చేయించాల్సిన పనులు యంత్రాలతో చేపట్టడం దారుణమన్నారు. అంగన్‌వాడీ, ఆశ వర్కర్లు రాజకీయ వేధింపులకు గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఆరు మాసాలు గా మధ్యాహ్న భోజన నిర్వహకులకు వేతనాలు మంజూరుకాలేదని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించేదిశగా ఈనెల పార్వతీపురంలో 9,10 వతేదీల్లో జరిగే జిల్లా మహసభల్లో ప్రణాళికలను రూపొందిస్తామన్నారు. ఈమహసభలను విజయవంతం చేయాలని ఆయన కోరారు.


మాట్లాడుతున్న సీపీఎం డివిజన్ కార్యదర్శి అప్పారావు

నేడు ధర్మవరం చర్చిలో వేడుకలు

శృంగవరపుకోట రూరల్, డిసెంబరు 31: ధర్మవరంలోని అప్పర్‌రూం చర్చిలో సోమవారం న్యూయర్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పాస్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్ప ట్లు పంపిణీతో పాటు అన్నదానం నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

పార్వతీపురం టౌన్, డిసెంబరు 31: మద్యం సేవించి వాహనా లను నడపవద్దని, పోలీసు శాఖ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం పార్వతీపురంలోని సిగ్నల్ పాయింట్ వద్ద ప్లకార్డుల ప్రదర్శన చేశారు.

స్వచ్ఛతపై కళారూపాల సీడీ ఆవిష్కరణ

గజపతినగరం రూరల్ డిసెంబరు 31: తెలుగువారి ఆత్మ గౌరవం కాపాడాల్సిన అవసరం మన కర్తవ్యమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత బొంతలకోటి శంకరరావు రూపొందించిన ఆరు బయటవద్దు-మరుగుదొడ్డి ముద్దు వీడియో సీడీని విశాఖలో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమంలో ఆదివారం ఆవిష్కరించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పాటి అశ్రద్ధతో జీవితాలు నరక ప్రాయంగా మారుతున్నాయన్నారు. పాటలు, కళారూపాలు ద్వారా ప్రజలను మరింత చైతన్యవంతానికి ఈసీడీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇటువంటి ప్రయత్నం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న శంకరరావును ప్రభుత్వం తరపున సత్కరించారు. బొంతలకోటి శంకరరావు మాట్లాడుతు ఈసీడిలో స్వచ్ఛభారత్, ఓడీఎఫ్ ప్రాదాన్యత, పర్యావరణం, పరిశుభ్రతలో ప్రజలను భాగస్వాములను చేయాలని రూపొందించినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.


సీడీని ఆవిష్కరిస్తున్న విద్యాశాఖ మంత్రి శ్రీనివాసరావు

జన్మభూమి గ్రామ సభల వివరాలు

దత్తిరాజేరు: డిసెంబరు31: మండలంలో సోమవారం నుంచి జరగనున్న జన్మభూమి గ్రామ సభల షెడ్యూల్‌ను ఎంపీడీవో కృష్ణవేణమ్మ తెలిపారు. 2న ఉదయం విజ యరాంపురం , ఎస్. చింతలవలస, మ ధ్యాహ్నం షికారగంజి , పి. లింగాలవలస, 3న రామభద్రపురం, ఎస్ బూర్జివలస మండలం, మధ్యాహ్నం పా చలవలస, కె కొత్తవలస, 4న ఉదయం తాడేందర వలస, కె కృష్ణాపురం, మధ్యాహ్నం కోమటిపల్లి , చౌదంతివలస, 5న మరడాం , ఇంగిలాపల్లి , మధ్యాహ్నం చినచామలాపల్లి , పెదకాద, ,6 న పెదమానాపురం, వి కృష్ణాపురం, దాసరపేట, వింధ్యావాసి, 8న దత్తి వంగర మధ్యాహ్నం గుచ్ఛిమి, గోభ్యం, 9న చినకాద గడసాం, మధ్యాహ్నం కన్నాం, ఎం లింగాలవలస, 10న దాసుపేట, టి భూర్జివలస, మధ్యాహ్నం పోరలి, భూపాలపురం, 11న చుక్కపేట, సరాయివలస, దత్తిరాజేరు గ్రామాల్లో ఈ సభలుంటాయన్నారు. ఈ సభలను ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని ఆమె కోరారు. రేషన్ కార్డులు, పలు పథకాలు అందజేస్తామని ఆమె వివరించారు.

రహదారులు అభివృద్ధి చేయండి


మాట్లాడుతున్న బీసీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఈశ్వరరావు

గజపతినగరం రూరల్ డిసెంబరు 31: గజపతినగరం మండలంలో పలుగ్రామాలకు వెళ్లే రహదారుల నిర్మాణాలకు ప్రభుత్వం చొరవ చూపాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దేవర ఈశ్వరరావు అన్నారు. ఆదివారం స్థానిక తన స్వగృహంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లే రహదారి, మరుపల్లి పీహెచ్‌సీకి వెళ్లే రోడ్డు , లింగాలవలస, కెంగువ, దావాలపేట, బంగారమ్మపేట తదితర గ్రామాల రహదారులు అధ్వాన స్థితిలో ఉన్నాయన్నారు. దీంతో ఆయా గ్రామాల ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురవుతున్నారు. నియోజకవర్గంలో బీసీ నాయకులు ఉన్నప్పటికీ అభివృద్ధి పూర్తిగా విస్మరించడం శోచనీయమన్నారు. రహదారుల నిర్మాణంలో అదికారులు చర్యలు చేపట్టక పోవడందారుణమన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి డి. దేముడు, పట్టణ శాఖ అధ్యక్షుడు బి. అప్పలనాయుడు తదితరులుపాల్గొన్నారు.

విజయనగరం

టౌన్ - రూరల్ - క్రైం - రింగురోడ్డు - బాబామెట్ట - దాసన్నపేట

నియోజకవర్గం

నిరుపయోగంగా చెత్త బండ్లు



విజయనగరం (ఆంధ్రజ్యోతి), డిసెంబరు 31: విజయనగరం పట్టణంలోని తోటపాలెం రోడ్డులో తడి, పొడి చెత్తను తరలించే తోపుడు బళ్లు నిరుపయోగంగా మారాయి. ఈ బళ్లను మున్సిపాలిటీలో ఉంచకుండా ఎక్కడికక్కడ పారిశుధ్య కార్మికులు ఉంచేస్తున్నారు. చెత్త తరలించే డబ్బాలు ఎండకు ఎండి పగిలిపోతున్నాయి.

తీరనున్న నీటి కష్టం!

- ప్రత్యామ్నాయం దిశగా చర్యలు
- తోటపల్లి, చంపావతి నదుల అనుసంధానం
- రూ.24.80 కోట్లు విడుదల
- పట్టణానికి 10 ఎంఎల్‌డీ నీరు వచ్చే అవకాశం



విజయనగరం టౌన్,డిసెంబరు 31: విజయనగరం పట్టణ ప్రజలకు ఎట్టకేలకు తాగునీటి కష్టం తీరనుంది. మున్సిపల్ అధికారులు ప్రత్యామ్నాయ దిశగా చర్యలు చేపడుతున్నారు. పెరుగుతున్న జనాభాకు అవసరమైన నీటిని సరఫరా చేయలేని పరిస్థితిలో మున్సిపాలిటీ ఉంది. తారకరామతీర్థసాగర్ ప్రాజెక్టు పూర్తయితే ఒక టీఎంసీ నీరు వస్తుందని ఆశించారు. ఆ ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగతుండడంతో అధికారులు ప్రత్యామ్నాయంపై దృష్టి సారించారు. తక్కువ నిధులతో విజయనగరం పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు ఎలా తీరుతాయన్న దానిపై కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు ఆలోచన చేశారు. నాగావళి నది నుంచి తోటపల్లి నీరు చీపురుపల్లి వరకూ వస్తున్న నేపథ్యంలో నాగావళి నదికి చంపావతిని అనుసంధానించాలని నిర్ణయించారు. డీపీఆర్‌ను అధికారులు సిద్ధం చేశారు. ప్రస్తుతం వున్న రేట్ల ప్రకారం 24 కోట్ల 80 లక్షల వ్యయం అవుతుందని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించారు. ఈనెల 27న రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నాగావళి నదికి చంపావతిని అనుసంధానించడం ద్వారా నెల్లిమర్ల నియోజకవర్గంలోని మూడు మండలాలకు సాగునీరు, విజయనగరం పట్టణానికి తాగునీరు రానుంది.

ప్రస్తుత పరిస్థితి ఇది

విజయనగరం పట్టణానికి ప్రతి రోజు 27 మిల్లీ లీటర్ ఫర్ డే (ఎంఎల్‌డీ) అవసరం. కాగా ప్రస్తుతం 14 ఎంఎల్‌డీ నీరు వస్తోంది. వేసవి కాలంలో అయితే 10 నుంచి 12 ఎంఎల్‌డీయే సరఫరా అవుతున్నది. ఏప్రిల్, మే నెలల్లో పట్టణంలో నీటి సమస్య తీవ్రంగా ఉంటుంది. వేసవిలోనైతే రెండు రోజులకోసారి నీటి సరఫరా చేస్తుంటారు. శివారు ప్రాంతాల ప్రజలకు ట్యాంకర్ల ద్వారానే నీటి సరఫరా చేస్తున్నారు. తాజాగా తోటపల్లి నుంచి చంపావతికి అనుసంధానించడం ద్వారా ప్రతిరోజు 10 ఎంఎల్‌డీ నీరు విజయనగరం పట్టణానికి వచ్చే అవకాశం ఉంది. అలాగే నెల్లిమర్ల, రామతీర్థం, ముషిడిపల్లి వాటర్‌వర్క్స్‌తో పాటు, నాగావళి నుంచి తోటపల్లి ద్వారా విజయనగరం పట్టణానికి 10 ఎంఎల్‌డీ నీరు వస్తేనే కష్టాలు తొలగనున్నాయి. ఇప్పుడున్న కుళాయిలకు అదనంగా రానున్న రెండేళ్ల కాలంలో 15వేల కుళాయి కనెక్షన్లు ఇవ్వనున్నారు.

కేంద్రమంత్రి అశోక్‌కు కృతజ్ఞతలు

నాగావళి నుంచి చంపావతి నదుల అనుసంధానం ద్వారా నెల్లిమర్ల, విజయనగరం నియోజకవర్గాలకు అత్యధిక ప్రయోజనం కలిగే విధంగా కృషి చేసిన కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజుకు విజయనగరం, నెల్లిమర్ల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనుసంధాన ప్రాజెక్టు అయ్యే రూ.24.80కోట్లు ప్రభుత్వం విడుదల చేయడంతో గురువారం మున్సిపల్ కార్యాలయంలో టీడీపీ నేతలు ప్రసాదుల రామకృష్ణ, మహంతి చిన్నంనాయుడు, ఐవీపీ రాజులు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ రానున్న ఇరవై ఏళ్ల వరకూ విజయనగరం పట్టణానికి తాగునీటి కష్టాలు ఉండవని చెప్పారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఏపీటీఎఫ్ నాయకులు

ఏపీటీఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

విజయనగరం టౌన్, డిసెంబరు 31: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) రూపొందించిన 2018 డైరీ, క్యాలెండర్‌ను రాష్ట్ర మంత్రి సుజయ్ కృష్ణా రంగారావు, కలెక్టరు వివేక్‌యాదవ్‌లు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎ సదాశివరావు, డి.ఈశ్వరరావు, జెసీ రాజులు ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో విద్య పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను వారి దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎన్‌వీ పైడిరాజు, రాజశేఖర్, ఎర్రినాయుడు, దామోదర నాయుడు పాల్గొన్నారు.

ప్రేమ సమాజానికి రూ.2లక్షలు వితరణ



రూ.2లక్షలు చెక్కు అందిస్తున్న ధార్మికవేత్త ప్రసాదరావు

దాసన్నపేట, డిసెంబరు 31: వయోవృద్ధులను ఆదుకోవడానికి అందరూ ముందుకురావాలని విశాఖకు చెందిన ధార్మికవేత్త ముగడ ప్రసాదరావు అన్నారు. పూల్‌భాగ్‌లోని ఉన్న ప్రేమ సమాజంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రేమసమాజంలో వృద్ధుల కోసం ప్రత్యేకంగా నిర్మిస్తున్న భవనానికి రూ.2లక్షలు ఆర్థికసాయం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోశ్రేష్టుల సంక్షేమానికి ప్రేమసమాజానం నిర్వాహకులు ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు. అనాథలను అక్కున చేర్చుకుంటూ సేవలు అందిస్తుండడం అభినందనీయమని తెలిపారు. ప్రేమ సమాజం అధ్యక్షుడు డాక్టర్ బి.ఎస్.ఆర్. మూర్తి మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రేమసమాజాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి పెద్దింటి అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

రింగురోడ్డు: డిసెంబరు 31: నాఊరు విజయనగరం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రామకృష్ణనగర్‌లో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. వాకర్స్ క్లబ్ పూర్వపు గవర్నర్ ఫోర్‌ఎస్ రాజు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవలు అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు చంద్రమౌళి, మండపాక రవి, కల్పన, చారి, భవాని, మూర్తి, సాయిప్రసాద్‌లు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సంగీత విభావరి

దాసన్నపేట, డిసెంబరు31: విజయనగరం మండల పరిధిలోని ది వైజాగ్ ఇంటర్నేషనల్ స్కూల్లో స్నేహా ఫౌండేషన్ (విజయవాడ) ఆధ్వర్యంలో ఆంధకళాకారుల సంగీత విభావరి ఆదివారం నిర్వహించారు. తెలుగు, హిందీ భాషల్లో పాడిన పాటలకు విద్యార్థులు కేరింతలు కొట్టారు. స్నేహా ఫౌండేషన్ ప్రతినిధులు అంధకళాకారులతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పాఠశాల అధినేత టి.వీరాస్వామి, ప్రిన్సిపాల్ రాజకుమార్‌లు అన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి సేకరించిన రూ.90వేలును స్నేహా ఫౌండేషన్ నిర్వాహకుడు ఎస్.రమణకు అందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న పాఠశాల నిర్వాహకులు, విద్యార్థులు

రైల్వే పారిశుధ్య కార్మికుల హక్కులు కాపాడండి

- సీఐటీయూ డివిజన్ కార్యదర్శి శంకరరావు
- రైల్వేస్టేషన్ వద్ద ధర్నా

దాసన్నపేట, డిసెంబరు31: రైల్వే పారిశుధ్య కార్మికులు చట్టపరంగా సక్రమించిన హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులు అమలు చేయాలని కోరుతూ విజయనగరం రైల్వేస్టేషన్ మేనేజర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు రైల్వే స్టేషన్ ఎదుట పారిశుధ్య కార్మికులతో కలిసి ధర్నా చేశారు. ఈసందర్భంగా రెడ్డి శంకరరావు మాట్లాడుతూ విజయనగరం రైల్వేపారిశుధ్య కార్మికులకు కనీస వేతనం, పీఎఫ్, ఇఎస్ఐ, బోనస్‌లను కాంట్రాక్టర్ అందించడం లేదన్నారు. కనీస వేతనం ఇవ్వకుండా పనిభారం పెంచడం తగదని, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేతనం విషయమై కార్మికులు నిలదీస్తే వేధింపులకు గురిచేస్తున్నాడన్నారు. సూపర్‌వైజర్ కులం పేరుతో దూషిస్తున్నారని, అతడిని విధుల నుంచి తొలగించాలని కోరారు. పారిశుధ్య కార్మికులకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బి.రమణ, రైల్వేపారిశుధ్య కార్మిక సంఘ నాయకులు బాబ్జీ, గౌరీ, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



స్టేషన్ మాస్టారుకు వినతిపత్రమిస్తున్న దృశ్యం

మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చండి

- సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నప్పన్న

విజయనగరం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బర్రి చిన్నప్పన్న కోరారు. విజయనగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో మంత్రి సుజయ్ కృష్ణ రంగారావుకు ఆదివారం వినతి పత్రం అందించారు. మత్స్యకారులు అన్నింటా వెనుకబడి వున్నారని, ప్రభుత్వం నుంచి రాయితీలు అందడం లేదని తెలిపారు. ఎస్టీ జాబితాలో చేర్చేలా చూడాలని ఆయన కోరారు. దీనిని మంత్రి స్పందిస్తూ మత్స్యకారుల డిమాండ్‌ను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామన్నారు. మత్స్యకారుల ఇబ్బందులు తనకు తెలుసని చెప్పారు. వినతిపత్రం అందించిన వారిలో మత్స్యకార సంఘ నాయకులు కంచి వెంకట్రావు, మరుముళ్ల నాయుడు తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి వినతిపత్రమిచ్చి మాట్లాడుతున్న నేతలు

మహిళాభ్యుదయమే బీజేపీ ధ్యేయం

దాసన్నపేట, డిసెంబరు31: మహిళా అభ్యుదయమే బీజేపీ ధ్యేయమని పార్టీ రాష్ట్ర మహిళామోర్చా కార్యదర్శి రేణుసింగ్ అన్నారు. ఆదివారం ఆమె విజయనగరంలోని తన నివాసంలో విలేఖరులో మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ మహిళా సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళల భద్రతకు పలు కీలకమైన చట్టాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ఇటీవల ముస్లిం మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ట్రిపుల్ తలాక్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించారన్నారు. అలాగే మహిళల కోసం బేటీ బచావో, పడావో, సుకన్య సమృద్ధి యోజన తదితర పథకాలను మోదీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. పేద మహిళల ఆరోగ్య రక్షణ కోసం మాతృత్వ వందన యోజన, ఇంద్ర ధనస్సు యోజనను ప్రవేశపెట్టారన్నారు.

సాంస్కృతిక రంగాల్లోనూ రాణించండి

దాసన్నపేట,డిసెంబరు31: విద్యార్థుల్లో నైపుణ్యం వెలికితీసేందుకే సాంస్కృతిక కార్యక్రమాలు దోహదపడతాయని ఎన్‌ఎంఐఎఫ్‌టిఐ ఇన్‌స్టిట్యూట్ ఎండీ సూర్యప్రకాశ్ అన్నారు. నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకుని ఇనిస్టిట్యూట్‌లో ఆదివారం కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టరు సూర్యప్రకాశ్ మాట్లాడుతూ కళాశాలలో చదివే విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రావీణ్యత ఉండేలా శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో బోగి రమణ, అల్తి, సత్యనారా యణ, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
విజయనగరం • సోమవారం
1 జనవరి 2018
www.andhrajyothy.com

ఎస్.కోట

పుణ్యగిరి రోడ్డులో ట్రాఫిక్ క్రమబద్ధీకరించండి

శృంగవరపుకోట, డిసెంబరు 31: పుణ్యగిరి రోడ్డులో నిత్యం ట్రాఫిక్ ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో ఈ రోడ్డులో ప్రయాణించాలంటేనే భయమేస్తుంది. రోడ్డు ఇరుకుగా వుండడంతో వాహనాలు తప్పుకోనేందుకు ఇబ్బందిగా మారింది. ఈ పరిస్థితిని అధికారులు చక్కదిద్దాలని స్థానికులు కోరుతున్నారు.



పుణ్యగిరి రోడ్డులో నిలిచిన వాహనాలు

నూతన సంవత్సర వేళ.. జేబు గుల్ల

- ఖరీదైన నూతన సంవత్సర స్వాగతం
- ఆకాశాన్నంటిన ముగ్గు రంగుల ధరలు
- కేజీ ఆపిల్ రూ.100 నుంచి రూ150
- 8 రూ.70పైబడి పలికిన నారింజ
- కొండెక్కి కూర్చున్న బొకేలు

(శృంగవరపుకోట)

నూతన సంవత్సర వేళ ముగ్గు రంగుల నుంచి బొకేల వరకు ధరలు ఆకాశాన్నంటాయి. ముగ్గుల పొడరును రూ.50 నుంచి రూ.100 వరకు విక్రయించారు. కొత్త సంవత్సర స్వాగతానికి ఈ రంగులు అత్యవసరం కావడంతో మహిళలు కొనుగోలు చేయక తప్పలేదు. కేక్‌లకు డిమాండ్ పెరిగింది. నిత్యం రూ.50కు విక్రయించే కేక్ రూ.100 పలికింది. బేకరీలు సొమ్ము చేసుకున్నాయి. డిసెంబరు 31 రాత్రి ఒంటి గంట రావడమే తరువాయి యువత కేక్ కట్ చేసి కొత్త సంవత్సర సంబరాలను చేసుకుంటుంది. ఇంత ప్రత్యేకత దీనికి ఉండడంతో బేకరీ యజమానులు చెప్పినంత రేటుకే కొనుగోలు చేశారు.



ఎస్.కోటలో పండ్ల విక్రయాలు

ఇక కేజీ ఆపిల్ రూ.100 నుంచి రూ.150 వరకు, కేజీ నా రింజ రూ.70 నుంచి రూ.100 వరకు పలికాయి. బొకే ధరలు గుండె గుభేల్‌మనిపించాయి. ఒక్కో బొకే సైజ్‌ను బట్టి రూ.40 నుంచి రూ.100 వరకు విక్రయించారు. దీంతో వ్యాపారులు సొమ్ము చేసుకున్నారు.

అంతంతమాత్రంగానే అమ్మకాలు



కొత్త సంవత్సరం వేళ శుభాకాంక్షలు చెప్పేందుకు బొకేతో పాటు పండ్లు, స్వీట్లు పట్టుకెళ్లడం ఆనవాయితీ. ఆదివారం రాత్రి 10గంటల వరకు కూడా ఆపిల్, నారింజ పండ్లు అమ్మకాలు అంతంతమాత్రంగానే జరిగాయి. ప్రతి రోజూ అమ్మిన ధరలకే విక్రయించాం.

- కృష్ణ, పండ్ల వ్యాపారి, శృంగవరపుకోట

రంగవల్లికల్లో మహిళలు బిజీ..బిజీ

మహిళలు సాయంత్రం 6గంటల నుంచి ఇళ్ల ముందు కొత్త సంవత్సరానికి స్వాగతం చెప్పేందుకు రంగులు అద్ది ముగ్గులు వేశారు. పలువురు యువకులు ప్రధాన రహదారుల్లో 2017కు గుడ్‌బై.. 2018కు వెల్‌కం అంటూ పెద్ద పెద్ద అక్షరాలతో లిఖించారు. మద్యం దుకాణాలు, మాంసాహార హోటల్స్ కొనుగోలుదారులతో కిటకిటలాడాయి.



సమాజంలో రోజూ ఎన్నో సమస్యలు కనిపిస్తున్నా వాటిని ఎలా పరిష్కరించాలో తెలియడం లేదా? మీ ప్రాంత సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా? అయితే ఆ సమస్యను ఫొటో తీసి, అది ఏ ప్రాంతానిదో వివరిస్తూ 8328026470 నెంబర్‌కు వాట్సాప్ ద్వారా పంపించండి. సమస్య తీవ్రతను బట్టి మీ పేరు, ఊరు వివరాలతో 'ఆంధ్రజ్యోతి'లో ప్రచురిస్తాం.

పాడైన కొళాయి పైపులను బాగుచేయండి



ధర్మవరంలో పాడైన తాగునీటి పైపు

ఎస్.కోట మండలం ధర్మవరం గ్రామంలో తాగునీటి సరఫరాకు ఏర్పాటు చేసిన కొళాయి పైపు ఐదేళ్లుగా పాడై ఉంది. అప్పటి నుంచి బాగు చేయలేదు. ఇప్పటికైన బాగు చేయాలి

**-లోతేటి అశోక్
ధర్మవరం గ్రామం
ఎస్.కోట మండలం**

కోఆపరేటివ్ స్టోర్స్‌కు షాపింగ్‌మాల్ ఇవ్వండి

శృంగవరపుకోట, డిసెంబరు 31: ప్రభుత్వం రేషన్ దుకాణాలను షాపింగ్ మాల్స్‌గా ఆధునికీకరిస్తున్నందున శృంగవరపుకోట కోఆపరేటివ్ స్టోర్స్‌కు ఈ అవకాశం కల్పించాలని పాలకవర్గం తీర్మానం చేసింది. ఆదివారం ఎస్.కోట కోఆపరేటివ్ స్టోర్స్ భవనంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ మేరకు కోపరేటివ్ స్టోర్స్ పాలకవర్గ డైరెక్టర్ అడారి అప్పారావు ప్రతిపాదించారు. ఈ తీర్మానాన్ని కలెక్టర్ వివేక్‌యాదవ్, జాయింట్ కలెక్టర్ శ్రీకేష్ లఠ్కర్‌కు పంపుతామని స్టోర్స్ అధ్యక్షుడు మోపాడ మరి యదాసు తెలిపారు.

2 నుంచి గ్రామాల్లో జన్మభూమి

కొత్తవలస రూరల్, డిసెంబరు 31: కొత్తవలస మం డలంలోని పలు గ్రామాల్లో జనవరి 2 నుంచి 10 వరకూ జన్మభూమి- మాఊరు కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు ఎంపీడీవో నారాయణరావు తెలిపారు. ఎంపీడీవో, తహసీల్దార్ రెండు బృందాలుగా గ్రామాల్లో సభలు నిర్వహించనున్నట్టు చెప్పారు. 7న కొత్తవలస జిల్లాపరిషత్ హైస్కూల్ నుంచి 5 కే రన్, 11న మండల పరిషత్ కార్యాలయంలో ఉదయం అధికారులతో సమీక్ష, 11గంటల నుంచి మెగా లోన్‌మేళా కార్యక్రమాలుంటాయన్నారు. మండల స్థాయి అధికారులు ప్రగతి నివేదికలతో గ్రామ సభలకు తప్పక హాజరుకావాలని ఆయన సూచించారు.

వేపాడ : వేపాడ మండలంలో 2నుంచి 11 వరకు జన్మభూమి నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో పట్నాయక్ తెలిపారు. జన్మభూమి నిర్వహణకు ఎంపీడీవో, తహసీల్దార్ ఆధ్వర్యంఓ రెండు బృందాలు ఏర్పాటు చేశామన్నారు. కార్య క్రమాల్లో ఎమ్మెల్యే లలితకుమారి, ఎంపీపీ తదితర ప్రజా ప్రతినిధులు పాల్గొంటారన్నారు. సభల్లో మండల స్థాయి, గ్రామ స్థాయి అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నేడు ధర్మవరం చర్చిలో వేడుకలు

శృంగవరపుకోట రూరల్, డిసెంబరు 31: ధర్మవరంలోని అప్పర్‌రూం చర్చిలో సోమవారం న్యూయర్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు పాస్టర్ విజయ్‌కుమార్ తెలిపారు. మహిళలకు చీరలు, వృద్ధులకు దుప్పట్లు పంపిణీతో పాటు అన్నదానం నిర్వహిస్తున్నట్టు చెప్పారు.

మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

పార్వతీపురం టౌన్, డిసెంబరు 31: మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, పోలీసు శాఖ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆదివారం పార్వతీపురంలోని సిగ్నల్ పాయింట్ వద్ద ప్లకార్డుల ప్రదర్శన చేశారు.

ఆకట్టుకున్న హాస్యావధానం

కొత్తవలస రూరల్, డిసెంబరు 31: మంగళపాలెంలోని శ్రీగురుదేవా చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో హాస్య బ్రహ్మ శంకర్‌నారాయణ ఆదివారం నిర్వహించిన హాస్యావధాన కార్యక్రమం పలువుర్ని ఆకట్టుకుంది. ట్రస్టు చైర్మన్ రాపర్తి జగదీష్‌బాబు ఆధ్వర్యంలో శంకరనారాయణ, భారతి దంపతులకు షష్టిపూర్తి వేడుకలు దివ్యాంగుల మధ్య ఘనంగా జరిపారు. అనంతరం ముఖ్య అతిథులు బీఎస్ భాస్కర్, సీహెచ్ రామకోటయ్య, భువన, ఎ.శ్రీనివాసరావు, సుబ్రహ్మణ్యం 20మంది దివ్యాంగులకు కృత్రిమ పరికరాలను అందజేశారు. 100మంది నిరుపేదలకు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు ట్రస్టు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.



హాస్యబ్రహ్మ శంకరనారాయణ దంపతులను సత్కరిస్తున్న దృశ్యం

కొత్తవలసలో కిటకిటలాడిన కేక్ దుకాణాలు

కొత్తవలస, డిసెంబరు 31: నూతన సంవత్సరం సందర్భంగా కొత్తవలస జంక్షన్ ఆదివారం సాయంత్రం కోలాహలంగా మారింది. నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించుకునే వారికి కొత్తవలసలో భారీగా కేక్‌లను ఏర్పాటు చేశారు. గ్రామాల్లో కూడా నూతన సంవత్సర వేడుకలను రాత్రి 12 గంటల తరువాత నిర్వహించుకుంటు న్నందున యువతను దృష్టిలో ఉంచుకుని కొత్తవలసలో భారీగా కేక్ దుకాణాలను ఏర్పాటు చేశారు. ప్రతి ఇంటి ముందు రంగు రంగుల ముగ్గులను వేసుకునేందుకు అవసరమైన రంగులను విక్రయించారు. ఇక రామలింగపురం గ్రామంలో రెండు పార్టీల ప్రధాన నాయకులు ఉండడంతో మరింత కోలాహలంగా మారింది. కొత్తవలస జడ్పీటీసీ సభ్యురాలు కోళ్ల రమణమ్మ, టీడీపీ మండల అధ్యక్షుడు కోళ్లవెంకటరమణ, శృంగవరపుకోట నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి నెక్కల నాయుడుబాబు ఈ గ్రామంలో ఉండడంతో రెండు వర్గాల మద్దతుదారుల కటౌట్‌లు వెలిశాయి



కొత్తవలసలో ఏర్పాటు చేసిన కేక్ దుకాణాలు

రైతుబజారు ధరలు

కూరగాయలు	కిలో (రూ)
టమోటా (దేశవాళీ)	12-00
వంకాయలు(తెల్లవి)	26-00
వంకాయలు(నల్లవి)	26-00
రవి వంకాయలు	30-00
బెండకాయలు	35-00
బీరకాయలు	37-00
కాకరకాయలు	25-00
దొండకాయలు	26-00
క్యాబేజీ	20-00
పొడుగుచిక్కుడు	26-00
బరబటీ	30-00
ఫ్రెంచ్‌బీన్స్	34-00
క్యారెట్	38/44-00
బీట్‌రూట్	32-00
ఉల్లిపాయలు	39-00
బంగాళదుంపలు	8-00
పచ్చిమిర్చి	28/36-00
అల్లం	35-00
వెల్లుల్లి	38-00
క్యాప్సికమ్	40-00
కీర దోశ	23-00
క్యాబేజీ పువ్వు	20-00
బీన్స్ పిక్కలు	56-00
ఆగాకర	65-00
పందిరి చిక్కుడు	28-00

సినిమాలు

శృంగవరపుకోట

శ్రీశ్రీనివాస------------------2 కంట్రీస్
శ్రీవెంకటేశ్వర------------------ఎంసీఏ

కొత్తవలస

శ్రీజయ--------------------ఒక్క క్షణం
శ్రీరాజా---------------------ఎంసీఏ
శ్రీలక్ష్మీనరసింహ----------------హలో

జామి

లక్ష్మీనరసింహ------------------జవాన్

నిరుపయోగంగా చెత్త బండ్లు

విజయనగరం (ఆంధ్రజ్యోతి), డిసెంబరు 31: విజయనగరం పట్టణంలోని తోటపాలెం రోడ్డులో తడి, పొడి చెత్తను తరలించే తోపుడు బళ్లు నిరుపయోగంగా మారాయి. ఈ బళ్లను మున్సిపాలిటీలో ఉంచకుండా ఎక్కడికక్కడ పారిశుధ్య కార్మికులు ఉంచేస్తున్నారు. చెత్త తరలించే డబ్బాలు ఎండకు ఎండి పగిలిపోతున్నాయి.



తీరనున్న నీటి కష్టం!

- ప్రత్యామ్నాయం దిశగా చర్యలు
- తోటపల్లి, చంపావతి నదుల అనుసంధానం
- రూ.24.80 కోట్లు విడుదల
- పట్టణానికి 10 ఎంఎల్‌డీ నీరు వచ్చే అవకాశం



విజయనగరం టౌన్,డిసెంబరు 31: విజయనగరం పట్టణ ప్రజలకు ఎట్టకేలకు తాగునీటి కష్టం తీరనుంది. మున్సిపల్ అధికారులు ప్రత్యామ్నాయ దిశగా చర్యలు చేపడుతున్నారు. పెరుగుతున్న జనాభాకు అవసరమైన నీటిని సరఫరా చేయలేని పరిస్థితిలో మున్సిపాలిటీ ఉంది. తారకరామతీర్థసాగర్ ప్రాజెక్టు పూర్తయితే ఒక టీఎంసీ నీరు వస్తుందని ఆశించారు. ఆ ప్రాజెక్టు పనులు నత్తనడకన సాగతుండడంతో అధికారులు ప్రత్యామ్నాయంపై దృష్టి సారించారు. తక్కువ నిధులతో విజయనగరం పట్టణ ప్రజలకు తాగునీటి కష్టాలు ఎలా తీరుతాయన్న దానిపై కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజు ఆలోచన చేశారు. నాగావళి నది నుంచి తోటపల్లి నీరు చీపురుపల్లి వరకూ వస్తున్న నేపథ్యంలో నాగావళి నదికి చంపావతిని అనుసంధానించాలని నిర్ణయించారు. డీపీఆర్‌ను అధికారులు సిద్ధం చేశారు. ప్రస్తుతం వున్న రేట్ల ప్రకారం 24 కోట్ల 80 లక్షల వ్యయం అవుతుందని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదించారు. ఈనెల 27న రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నాగావళి నదికి చంపావతిని అనుసంధానించడం ద్వారా నెల్లిమర్ల నియోజకవర్గంలోని మూడు మండలాలకు సాగునీరు, విజయనగరం పట్టణానికి తాగునీరు రానుంది.

ప్రస్తుత పరిస్థితి ఇది

విజయనగరం పట్టణానికి ప్రతి రోజు 27 మిల్లీ లీటర్ ఫర్ డే (ఎంఎల్‌డీ) అవసరం. కాగా ప్రస్తుతం 14 ఎంఎల్‌డీ నీరు వస్తోంది. వేసవి కాలంలో అయితే 10 నుంచి 12 ఎంఎల్‌డీయే సరఫరా అవుతున్నది. ఏప్రిల్, మే నెలల్లో పట్టణంలో నీటి సమస్య తీవ్రంగా ఉంటుంది. వేసవిలోనైతే రెండు రోజులకోసారి నీటి సరఫరా చేస్తుంటారు. శివారు ప్రాంతాల ప్రజలకు ట్యాంకర్ల ద్వారానే నీటి సరఫరా చేస్తున్నారు. తాజాగా తోటపల్లి నుంచి చంపావతికి అనుసంధానించడం ద్వారా ప్రతిరోజు 10 ఎంఎల్‌డీ నీరు విజయనగరం పట్టణానికి వచ్చే అవకాశం ఉంది. అలాగే నెల్లిమర్ల, రామతీర్థం, ముషిడిపల్లి వాటర్‌వర్క్స్‌తో పాటు, నాగావళి నుంచి తోటపల్లి ద్వారా విజయనగరం పట్టణానికి 10 ఎంఎల్‌డీ నీరు వస్తేనే కష్టాలు తొలగనున్నాయి. ఇప్పుడున్న కుళాయిలకు అదనంగా రానున్న రెండేళ్ల కాలంలో 15వేల కుళాయి కనెక్షన్లు ఇవ్వనున్నారు.

కేంద్రమంత్రి అశోక్‌కు కృతజ్ఞతలు

నాగావళి నుంచి చంపావతి నదుల అనుసంధానం ద్వారా నెల్లిమర్ల, విజయనగరం నియోజకవర్గాలకు అత్యధిక ప్రయోజనం కలిగే విధంగా కృషి చేసిన కేంద్రమంత్రి అశోక్ గజపతిరాజుకు విజయనగరం, నెల్లిమర్ల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. అనుసంధాన ప్రాజెక్టు అయ్యే రూ.24.80కోట్లు ప్రభుత్వం విడుదల చేయడంతో గురువారం మున్సిపల్ కార్యాలయంలో టీడీపీ నేతలు ప్రసాదుల రామకృష్ణ, మహంతి చిన్నంనాయుడు, ఐవీపీ రాజులు స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ రామకృష్ణ మాట్లాడుతూ రానున్న ఇరవై ఏళ్ల వరకూ విజయనగరం పట్టణానికి తాగునీటి కష్టాలు ఉండవని చెప్పారు.



మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ రామకృష్ణ



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్, ఏపీటీఎఫ్ నాయకులు

ఏపీటీఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

విజయనగరం టౌన్, డిసెంబరు 31: ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (ఏపీటీఎఫ్) రూపొందించిన 2018 డైరీ, క్యాలెండర్‌ను రాష్ట్ర మంత్రి సుజయ్ కృష్ణా రంగారావు, కలెక్టరు వివేక్‌యాదవ్‌లు ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు ఎ సదాశివరావు, డి.ఈశ్వరరావు, జెసీ రాజులు ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో విద్య పరిరక్షణకు చేపడుతున్న కార్యక్రమాలను వారి దృష్టికి తెచ్చారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఎన్‌వీ పైడిరాజు, రాజశేఖర్, ఎర్రినాయుడు, దామోదర నాయుడు పాల్గొన్నారు.

ప్రేమ సమాజానికి రూ.2లక్షలు వితరణ



రూ.2లక్షలు చెక్కు అందిస్తున్న ధార్మికవేత్త ప్రసాదరావు

దాసన్నపేట, డిసెంబరు 31: వయోవృద్ధులను ఆదుకోవడానికి అందరూ ముందుకురావాలని విశాఖకు చెందిన ధార్మికవేత్త ముగడ ప్రసాదరావు అన్నారు. పూల్‌భాగ్‌లోని ఉన్న ప్రేమ సమాజంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రేమసమాజంలో వృద్ధుల కోసం ప్రత్యేకంగా నిర్మిస్తున్న భవనానికి రూ.2లక్షలు ఆర్థికసాయం అందించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వయోశ్రేష్టుల సంక్షేమానికి ప్రేమసమాజానం నిర్వాహకులు ఎంతగానో కృషి చేస్తున్నారని చెప్పారు. అనాథలను అక్కున చేర్చుకుంటూ సేవలు అందిస్తుండడం అభినందనీయమని తెలిపారు. ప్రేమ సమాజం అధ్యక్షుడు డాక్టర్ బి.ఎస్.ఆర్. మూర్తి మాట్లాడుతూ దాతల సహకారంతో ప్రేమసమాజాన్ని అంచెలంచెలుగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో కార్యదర్శి పెద్దింటి అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

పేదలకు దుస్తుల పంపిణీ

రింగురోడ్డు: డిసెంబరు 31: నాఊరు విజయనగరం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం రామకృష్ణనగర్‌లో పేదలకు దుస్తులు పంపిణీ చేశారు. వాకర్స్ క్లబ్ పూర్వపు గవర్నర్ ఫోర్‌ఎస్ రాజు మాట్లాడుతూ స్వచ్ఛంద సేవలు అందిస్తున్న సేవలు అభినందనీయమని తెలిపారు. కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు చంద్రమౌళి, మండపాక రవి, కల్పన, చారి, భవాని, మూర్తి, సాయిప్రసాద్‌లు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సంగీత విభావరి

దాసన్నపేట, డిసెంబరు31: విజయనగరం మండల పరిధిలోని ది వైజాగ్ ఇంటర్నేషనల్ స్కూల్లో స్నేహా ఫౌండేషన్ (విజయవాడ) ఆధ్వర్యంలో అంధకళాకారుల సంగీత విభావరి ఆదివారం నిర్వహించారు. తెలుగు, హిందీ భాషల్లో పాడిన పాటలకు విద్యార్థులు కేరింతలు కొట్టారు. స్నేహా ఫౌండేషన్ ప్రతినిధులు అంధకళాకారులతో ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పాఠశాల అధినేత టి.వీరాస్వామి, ప్రిన్సిపాల్ రాజకుమార్‌లు అన్నారు. అనంతరం విద్యార్థులు, ఉపాధ్యాయుల నుంచి సేకరించిన రూ.90వేలును స్నేహా ఫౌండేషన్ నిర్వాహకుడు ఎస్.రమణకు అందించారు. కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



నగదు అందజేస్తున్న పాఠశాల నిర్వాహకులు, విద్యార్థులు

రైల్వే పారిశుధ్య కార్మికుల హక్కులు కాపాడండి

- సీఐటీయూ డివిజన్ కార్యదర్శి శంకరరావు
- రైల్వేస్టేషన్ వద్ద ధర్నా

దాసన్నపేట, డిసెంబరు31: రైల్వే పారిశుధ్య కార్మికులు చట్టపరంగా సక్రమించిన హక్కులను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సీఐటీయూ డివిజన్ కార్యదర్శి రెడ్డి శంకరరావు డిమాండ్ చేశారు. కార్మికుల హక్కులు అమలు చేయాలని కోరుతూ విజయనగరం రైల్వేస్టేషన్ మేనేజర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. అంతకు ముందు రైల్వే స్టేషన్ ఎదుట పారిశుధ్య కార్మికులతో కలిసి ధర్నా చేశారు. ఈసందర్భంగా రెడ్డి శంకరరావు మాట్లాడుతూ విజయనగరం రైల్వేపారిశుధ్య కార్మికులకు కనీస వేతనం, పీఎఫ్, ఇఎస్‌ఐ, బోనస్‌లను కాంట్రాక్టర్ అందించడం లేదన్నారు. కనీస వేతనం ఇవ్వకుండా పనిభారం పెంచడం తగదని, కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. వేతనం విషయమై కార్మికులు నిలదీస్తే వేధింపులకు గురిచేస్తున్నాడన్నారు. సూపర్‌వైజర్ కులం పేరుతో దూషిస్తున్నారని, అతడిని విధుల నుంచి తొలగించాలని కోరారు. పారిశుధ్య కార్మికులకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బి.రమణ, రైల్వేపారిశుధ్య కార్మిక సంఘ నాయకులు బాబ్జీ, గౌరీ, ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



స్టేషన్ మాస్టారుకు వినతిపత్రమిస్తున్న దృశ్యం

మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చండి

- సంఘం జిల్లా అధ్యక్షుడు చిన్నప్పన్న

విజయనగరం, డిసెంబరు 31(ఆంధ్రజ్యోతి): మత్స్యకారులను ఎస్టీ జాబితాలో చేర్చాలని మత్స్యకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు బర్రి చిన్నప్పన్న కోరారు. విజయనగరంలోని జడ్పీ సమావేశ మందిరంలో మంత్రి సుజయ్ కృష్ణ రంగారావుకు ఆదివారం వినతి పత్రం అందించారు. మత్స్యకారులు అన్నింటా వెనుకబడి వున్నారని, ప్రభుత్వం నుంచి రాయితీలు అందడం లేదని తెలిపారు. ఎస్టీ జాబితాలో చేర్చేలా చూడాలని ఆయన కోరారు. దీనిని మంత్రి స్పందిస్తూ మత్స్యకారుల డిమాండ్‌ను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళతామన్నారు. మత్స్యకారుల ఇబ్బందులు తనకు తెలుసని చెప్పారు. వినతిపత్రం అందించిన వారిలో మత్స్యకార సంఘ నాయకులు కంచి వెంకట్రావు, మరుముళ్ల నాయుడు తదితరులు పాల్గొన్నారు.



మంత్రికి వినతిపత్రమిచ్చి మాట్లాడుతున్న నేతలు

మహిళాభ్యుదయమే బీజేపీ ధ్యేయం

దాసన్నపేట, డిసెంబరు31: మహిళా అభ్యుదయమే బీజేపీ ధ్యేయమని పార్టీ రాష్ట్ర మహిళామోర్చా కార్యదర్శి రేణుసింగ్ అన్నారు. ఆదివారం ఆమె విజయనగరంలోని తన నివాసంలో విలేఖరులతో మాట్లాడారు. ప్రధాని నరేంద్రమోదీ మహిళా సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు. మహిళల భద్రతకు పలు కీలకమైన చట్టాలను అమలు చేస్తున్నారని చెప్పారు. ఇటీవల ముస్లిం మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ట్రిపుల్ తలాక్ బిల్లును పార్లమెంట్‌లో ఆమోదించారన్నారు. అలాగే మహిళల కోసం బేటీ బచావో, పడావో, సుకన్య సమృద్ధి యోజన తదితర పథకాలను మోదీ ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని తెలిపారు. పేద మహిళల ఆరోగ్య రక్షణ కోసం మాతృత్వ వందన యోజన, ఇంద్ర ధనస్సు యోజనను ప్రవేశపెట్టారన్నారు.

సాంస్కృతిక రంగాల్లోనూ రాణించండి

దాసన్నపేట,డిసెంబరు31: విద్యార్థుల్లో నైపుణ్యం వెలికితీసేందుకే సాంస్కృతిక కార్యక్రమాలు దోహదపడతాయని ఎన్‌ఎంఐఎఫ్‌టిఐ ఇన్‌స్టిట్యూట్ ఎండీ సూర్యప్రకాశ్ అన్నారు. నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకుని ఇనిస్టిట్యూట్‌లో ఆదివారం కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టరు సూర్యప్రకాశ్ మాట్లాడుతూ కళాశాలలో చదివే విద్యార్థులు విద్యతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలలో ప్రావీణ్యత ఉండేలా శిక్షణ ఇస్తామన్నారు. కార్యక్రమంలో బోగి రమణ, అల్తి, సత్యనారా యణ, విద్యార్థులు పాల్గొన్నారు.

పిచ్చికుక్క దాడిలో 10 మందికి గాయాలు

నెల్లిమర్ల, డిసెంబరు 31 : నెల్లిమర్ల నగరపంచాయతీ పరిధిలోని జరజాపుపేట గ్రామంలో ఆదివారం పిచ్చికుక్క స్వైరవిహారం చేసింది. గ్రామానికి చెందిన మద్దెల కృష్ణ, కె.రాము, ఎం.అప్పలనాయుడు, పి.సింహాద్రితో పాటు మరో ఆరుగురిపై దాడి చేయడంతో వీరు గాయాలపాలయ్యారు. స్థానిక పీహెచ్‌సీలో చికిత్స పొందుతున్నారు.


పిచ్చికుక్క దాడిలో గాయపడిన వ్యక్తి

ప్రభుత్వ స్థలాలు అన్యాక్రాంతం

- కబ్జాకోరల్లో రాజాపులోవ కొండ
- బరితెగిస్తున్న ఆక్రమణదారులు
- అధిక ధరలకు అమ్మకాలు
- పట్టించుకోని రెవెన్యూ యంత్రాంగం

భోగాపురం, డిసెంబరు 31: మండలంలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటు కావస్తుండడంతో భూముల ధరలు మిన్నంటయి. సెంటు భూమి కొనాలంటే రూ.లక్ష పైమాటే. అయినా కొనేందుకు వ్యక్తులు ఉన్నా.... విక్రయించేందుకు స్థలాలు లేవు. దీంతో మండలంలో ఖాళీగా ఉన్న ప్రభుత్వ భూములను ఆక్రమించుకొనే పనిలో కొందరు వ్యక్తులు ఉన్నారు. రెవెన్యూ అధికారులు పూర్తిస్థాయిలో చర్యలు తీసుకునేందుకు వెనుకంజు వేస్తున్నారు. ప్రధానంగా మండలం రాజాపులోవ సమీపంలో కొండ ప్రాంతం పూర్తిగా ఆక్రమణకు గురవుతోంది. ఈ కొండ ప్రాంతంలో కొంత భూమిని ప్రభుత్వం ఆర్టీవో కార్యాలయంకు అప్పగించగా.. మిగిలిన భూమిని స్థానికులు కొందరు ఆక్రమించుకుని, పూరి గుడెసలు వేసి విక్రయాలు చేపడుతున్నట్టు తెలుస్తోంది. ఈ ప్రాంతం ఆక్రమణకు గురవుతున్న విషయాన్ని తెలుసుకున్న అప్పటి తహసీల్దార్ లక్ష్మారెడ్డి ఆ స్థలంలో బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరికలు జారీ చేశారు కూడా. అయితే రెవెన్యూ సిబ్బంది ఏర్పాటు చేసిన బోర్డులను ఆక్రమణదారులు తొలగించి... అక్కడ శాలలు వేశారు. ఇంత జరుగుతున్నా రెవెన్యూ యంత్రాంగం ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో కబ్జాదారులు బరితెగిస్తున్నారు. దొరికన మేరకు దోచుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కబ్జాదారుల నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలని పలువురు కోరుతున్నారు.


బోర్డులు తొలగించి పాకలు నిర్మించిన దృశ్యం (ఫైల్‌ఫొటో)

కబ్జాదారులపై చర్యలు

మండలంలోని ప్రభుత్వ భూములను కబ్జా చేసేందుకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు. ఇప్పటి వరకు ఆక్రమణకు గురైన స్థలాలు ఎక్కడున్నా స్వాధీన పర్చుకుని, వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం. జనవరి, 2014కి ముందు ప్రభుత్వ స్థలంలో నివాసముంటున్నట్టు రేషన్‌కార్డు, విద్యుత్ బిల్లు వంటి ఆధారం ఉంటే.. వాటిని రెగ్యులర్ చేసుకునేందుకు అర్హులు దరఖాస్తులు చేసుకోవాలి. లేకపోతే వాటిని తొలగించడం జరుగుతుంది.

- శ్రీకాంత్, తహసీల్దార్, భోగాపురం

రేపటి నుంచి జన్మభూమి-మాఊరు

భోగాపురం, డిసెంబరు 31 : మండలంలో ఈనెల 2 నుంచి 11వ తేదీ వరకు జన్మభూమి-మాఊరు కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో పద్మజ, తహసీల్దార్ శ్రీకాంత్ ఆదివారం తెలిపారు. ఈనెల 2న తూడెం, కవులవాడ, చెరుకుపల్లి, చేపలకంచేరు, 3న రాజాపులోవ, లింగాలవలస, గూడెపువలస, ఎరాయవలస, 4నచాకివలస, నందిగాం, పోలిపల్లి, దల్లిపేట, 5న రెడ్డికంచేరు, బైరెడ్డిపాలెం, 6న రావాడ, గుడివాడలలో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. అలాగే 7న ఉదయం 6.30నుంచి 7.30 వరకు 5కె.రన్ కార్యక్రమం నిర్వహిస్తామన్నామని వారు తెలిపారు. 8న కొండ్రాజుపాలెం, రామచంద్రపేట, 9న భోగాపురం, సవరవల్లి, 10న ముక్కాం, ముంజేరు గ్రామాల్లో జన్మభూమి కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామస్థాయి అధికారులు పూర్తి సమాచారంతో హాజరుకావాలని వారు కోరారు. 11న మండల సమావేశం ఉంటుందని వారు ఈ ప్రకటనలో తెలిపారు.

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

నెల్లిమర్ల, డిసెంబరు 31 : పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని కమిషనర్ జయరాం అన్నారు. నగర పంచాయతీ పరిధిలోని పలు వార్డుల్లో ఆయన ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరుగుదొడ్ల నిర్మాణాలకు ప్రతి కుటుంబం ముందుకు రావాలన్నారు. మరుగుదొడ్లునిర్మించి స్త్రీ ఆత్మగౌవరం కాపాడాకుందామని పిలుపునిచ్చారు. మరుగుదొడ్ల నిర్మాణాలపై విద్యార్థులు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే వార్డుల్లో ఎప్పటికప్పుడు పారిశుధ్య పనులు చేపడుతున్నామని, ప్రజలు ఆరోగ్యంగా ఉండేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. ఈయన వెంట మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

అంకిత భావంతో పనిచేయండి

- జడ్పీటీసీ సన్యాసినాయుడు

నెల్లిమర్ల: డిసెంబరు 31: ఉపాధ్యాయులు అంకిత భావంతో పనిచేసి మంచి ఫలితాలు తీసుకురావాలని జడ్పీటీసీ గదుల సన్యాసినాయుడు అన్నారు. ఆదివారం కొండవెలగాడ ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయురాలు రోజారమణి చనుమల్లపేట బదిలీ కావడంతో శనివారం ఆమెను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోధనలో వినూత్న పద్ధతులు పాటించాన్నారు. విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకునేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పైడమ్మ, హెచ్ఎం ఆనందమూర్తి, ఉన్నత పాఠశాల హెచ్ఎం పీవీ కోరియారాణి, ఉపాధ్యాయులు ఎ.కమలాదేవి, శ్రీదేవి, శివప్రసాద్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.


రోజారమణిని సన్మానిస్తున్న దృశ్యం

బ్రాహ్మణ కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేయండి

నెల్లిమర్ల, డిసెంబరు 31: బ్రాహ్మణ కార్పొరేషన్ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని బ్రాహ్మణ కార్పొరేషన్ జిల్లా ఆర్గనైజర్ భోగాపురపు వాయునందన శర్మ అన్నారు. మండలం జరజాపుపేటలో ఆ సంఘం సభ్యులకు జిల్లా ఆర్గనైజర్ వాయినందనశర్మ క్రెడిట్ సొసైటీ ద్వారా బాండ్లు పంపిణీ ఆదివారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ ద్వారా అందుతున్న పథకాలను బ్రాహ్మణులు సద్వినియోగం పర్చుకోవాలన్నారు. అలాగే క్రెడిట్ సొసైటీలో సభ్యులుగా చేరి కార్పొరేషన అభివృద్ధికి సహకరించాలని ఆయన కోరారు. అలాగే చాణక్య పథకం కింద 2016-17 సంవత్సరానికి గాను 19 మందికి రాయితీపై రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. భారతీ పథకం కింద 1000మందికి విద్యార్థులకు ఉపాకార వేతనాలు ఇచ్చామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మాజీ సమన్వయకర్త కాళ్ళకూరి వేణుగోపాల్, సంఘ సభ్యుడు ప్రసాద్, కామేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.


బాండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

స్వచ్ఛతపై కళారూపాల సీడీ ఆవిష్కరణ

గజపతినగరం రూరల్ డిసెంబరు 31: తెలుగు వారి ఆత్మ గౌరవం కాపాడాల్సిన అవసరం మన కర్తవ్యమని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ గ్రహీత బొంతల కోటి శంకరరావు రూపొందించిన ఆరుబయటవద్దు-మరుగుదొడ్డి ముద్దు వీడియో సీడీని విశాఖలో జరిగిన ఒక ప్రైవేట్ కార్యక్రమంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్న పాటి అశ్రద్ధతో జీవితాలు నరక ప్రాయంగా మారుతున్నాయన్నారు. పాటలు, కళారూపాలు ద్వారా ప్రజలను మరింత చైతన్యవంతానికి ఈసీడీ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఇటువంటి ప్రయత్నం ద్వారా ప్రజల్లో అవగాహన కల్పిస్తున్న శంకరరావును ప్రభుత్వం తరపున సత్కరించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ గాదె శ్రీనివాసులు నాయుడు తదితరులు పాల్గొన్నారు.


సీడీని ఆవిష్కరిస్తున్న మంత్రి గంటా శ్రీనివాసరావు

అధికారుల ఫోన్‌నెంబర్లు

పూసపాటిరేగ మండలం

ఎంపీడీవో - 9491035836
తహశీల్దార్ - 9491012035
హౌసింగ్ ఏఈ - 7093930300
ఎస్ఐ - 9440795928
ఎక్సైజ్ ఎస్ఐ - 9618212819
వెలుగు ఏపీఎం - 8978881158
వ్యవసాయ శాఖ ఏవో - 8886612609
ట్రాన్స్‌కో ఏఈ - 9440812470
ఉపాధి ఏపీవో - 7095541038
ఉద్యానవనశాఖ ఏవో - 8374449987
ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ - 9701364265
పీఆర్ ఏఈ - 9440771758
ఇరిగేషన్ ఏఈ - 9542673971
ఎంఈవో - 8500908473
చంపావతి ప్రాజెక్టు ఏఈ - 7702734085

సినిమాలు

నెల్లిమర్ల

సాయిసుభద్ర :	ఎంసీఏ
శ్రీనివాస :	2 కంట్రీస్

పూసపాటిరేగ

శ్రీసాయికృష్ణ :	2 కంట్రీస్

భోగాపురం

గోపాలకృష్ణ :	2 కంట్రీస్